తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 292 పేజీలు: 12 వెల: 6.50







మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని శక్తిస్థల్ వద్ద నివాళులర్పిస్తున్న రాహుల్

# ఉద్యోగుల బదలాయింపుపై కమిటీ

ఉద్యోగులు తెలంగాణలో చేరారని అన్నారు. మరోవైపు పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అంశాలపై ఇప్పటికే చర్చలు జరిపామని తదుపరి అధికారులు కమిటీ, మంత్రుల కమిటీలు చర్చలు చేస్తాయని స్పష్టం చేశారు. అంతకుముందు దీనిపై ప్రశ్నించిన ఎమ్మెల్యే కూన రవికుమార్, రాష్ట్ర విభజన తర్వాత మూడు సార్లు తెలంగాణకు ఉద్యోగులను బదిలీ చేశారని, ఇప్పటి వరకూ తెలంగాణ స్థానికత కలిగిన ఉద్యోగులను మాత్రమే ఆ రాష్ట్రం తీసుకుంటోందని అన్నారు. కేవలం రిజర్వేషన్ల కోసమే దరఖాస్తులు చేసుకుంటున్నారని ఆయన అన్నారు.ఇక ఏపీ అబ్కారీ సవరణ బిల్లు 2024ను ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శాసనసభలో ప్రవేశపెట్టారు. స్వదేశంలో తయారైన విదేశీ మద్యం, విదేశీ మద్యం వ్యాపార క్రమబద్ధీకరణ సవరణ బిల్లు 2024ను మంత్రి కొల్లు సభలో ప్రవేశపెట్టారు. ఏపీ మద్య నిషేధ సవరణ బిల్లు 2024ను కూడా మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టారు. వీటిని సభ ఆమోదించింది. ఏపీ సహకార సంఘాల సవరణ బిల్లు 2024ను మంత్రి అచ్చెన్నాయుడు శాసనసభలో ప్రవేశపెట్టారు. రైతు భరోసా కేంద్రాల వల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు లింకు తెగిపోయిందని పీఏసీఎస్ కు మార్కెట్ కమిటీల అనుసంధానం చేసేందుకు వీలుగా ఈ సవరణ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ లోటును పూడ్చేలా కార్యాచరణ చేపట్టామని మంత్రి అచ్చెన్నాయుడు శాసనసభకు తెలిపారు. డీసీసీబీలు ఇతర సహకార సంఘాల ఎన్నికలకు సంబంధించి ముగ్గురు పిల్లల నిబంధనను తొలగిస్తూ కూడా సవరణ చేశామని మంత్రి స్పష్టం చేశారు. ఈ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

# రాష్ట్రంలో అదృశ్యమైన 18 మంది మహిళల గుర్తింపు

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమైనా ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి ధ్వజమెత్తారు. వారి అదృశ్యంపై ఒక్క ప్రకటనా జగన్ సర్కార్ చేయలేదని ఆయన మండిపడ్డారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు మొదలైందన్నారు.రు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం తెలియజేశారు.ఈ సందర్భంగా 18 మంది మహిళలకు సంబంధించిన మిస్సింగ్ కేసులను ఛేదించిన విజయవాడ సిటీ పోలీసులకు డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పటిష్టమైన లా అండ్ ఆర్డర్ అమలు చేస్తామని ముందే చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో కేసులు ఛేదించిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు, హోంమంత్రిత్వ శాఖకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఏపీ పోలీసులను చూసి తాను గర్వపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి అన్నారు.

మహిళల భద్రత, వారి హక్కులు పరిరక్షించేందుకు ఏపీ పోలీసులకు సీఎం చంద్రబాబు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే మహిళలపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖకు పూర్తి మద్దతు ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ పౌరులు సైతం చురుకుగా, అప్రమత్తంగా ఉంటూ మన గ్రామాలు, పట్టణాలు, నగరాలను సురక్షితంగా మార్చుకోవాలని, వాటిని మరింత భద్రంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అత్యంత బరువైన ఇస్రో ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలోకి

>> గ్రౌండ్ హబ్ స్టేషన్స్‌తో కనెక్ట్ అయ్యాయి. బ్రాడ్ బ్యాండ్, ఇన్ ఫ్లైట్, మారిటైం టెలికామ్ కనెక్టివిటీ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చనుంది.

**ఇతర ప్రయోగ వేదికల ద్వారా** అంతరిక్ష ప్రయోగ విజయాలలో దూసుకెళుతున్న భారత్ ప్రస్తుతం అతిపెద్ద ఉపగ్రహాలను రూపొందిస్తూ ఇతర ప్రైవేటు ప్రయోగ కేంద్రాలపై ఆధారపడి ఎలాన్ మస్క్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఆరంభంలో అంతరిక్ష పరిశోధన మనదేశంలో బుడిబుడి అడుగులు పడుతున్న సమయంలోనే ఇతర దేశాల అంతరిక్ష కేంద్రాల నుంచి మన ఉపగ్రహాలను ప్రయోగించిన సందర్భాలు ఉన్నాయి. అయితే అనంతరం పూర్తి స్వయం సంవృద్ధిని సాధించి విదేశీ ఉపగ్రహాలను కూడా మన శ్రీహరికోట నుంచి ఇస్రో రూపొందించిన రాకెట్ల ద్వారా ప్రయోగిస్తూ వాణిజ్య లాభాలను ఆర్జించి ఉంది. ఎలాన్ మస్క్ వారి స్పేస్ ఎక్స్ సహకారాన్ని తీసుకోవడంతో భవిష్యత్‌లో ఆ సంస్థకే చెందిన స్టార్ లింక్ బ్రాండ్ బ్యాండ్ సేవలను వినియోగించడంలో భాగంగా ముందడుగు వేసినట్లు కొందరు అంటున్నారు. ఇప్పటికే స్టార్ లింక్‌తో సైతం సంప్రదింపులు జరిగాయని, కేంద్రప్రభుత్వం టెలికామ్ నిబంధనలకు అమలు చేయడానికి ఆ సంస్థ అంగీకరించినట్లు తెలుస్తోంది. మొత్తంమీద మన ఇస్రో చరిత్రలో యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించిన అతిపెద్ద ఉపగ్రహాన్ని ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సంచలన ప్రయోగాలు చేస్తున్న ప్రైవేటు సంస్థ స్పేస్ ఎక్స్ ద్వారా ప్రయోగించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# 2027లోగా పోలవరం ఖాయం

>> పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టును ఏడాదిలోపు పూర్తిచేసి, రాయలసీమకు నీళ్లిచ్చామని గుర్తు చేశారు.

**టీడీపీ కొనసాగి ఉంటే పోలవరం పూర్తయ్యేది:** పోలవరం ప్రాజెక్టుజాప్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు చేపట్టామని, గత ప్రభుత్వంలోని ఇరిగేషన్ మంత్రికి డయాఫ్రమ్ వాల్ అంటే ఏంటో తెలియదని ఎద్దేవా చేశారు. 201419 మధ్యలో 72 శాతం పోలవరం పనులు పూర్తి చేశామని, 28 సార్లు పోలవరం ప్రాజెక్టును ప్రత్యక్షంగా సందర్శించానని గుర్తు చేశారు. 80 సార్లకుపైగా పోలవరంపై వర్చువల్‌గా సమీక్ష చేశానని, టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం పూర్తయ్యేదని అభిప్రాయపడ్డారు. దుర్మార్గ ఆలోచనలు రాష్ట్రానికి శాపంగా మారాయన్నారు. మాపై కక్షతో గతం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఆపేస్తున్నట్లు ప్రకటించిందని అన్నారు. 2014-19 మధ్య తాము పడిన కష్టం, వైఎస్సార్సీపీ వల్ల నాశనమైందని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఒకే రోజులో 32 వేల క్యూబిక్ మీటర్లకు పైగా కాంక్రీట్ పనులు చేశామని అన్నారు. గతంలో 414 రోజుల్లోనే పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తిచేశామని గుర్తు చేశారు. గత ఇరిగేషన్ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2019 నాటికి రూ.16,493 కోట్లదాకా ఖర్చు పెడితే, గత ప్రభుత్వం కేవలం రూ.4,900 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. పోలవరం పూర్తయితే 190 టీఎంసీలు నింపుకోవచ్చు. అన్ని విధ్వంసాలు చేసింది కాక మళ్లీ గోదావరి నుండి శ్రీశైలానికి నీళ్లు తీసుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చూసినా టీడీపీ హయాంలో పూర్తి చేసినవే. పోలవరం ఎత్తు 45.72 మీటర్లుగానే ఉంటుంది. కానీ గత పాలకులు ఫేజ్ 1 అంటూ 41.15 మీటర్లకు నిర్ణయించారు. 45.72 మీటర్ల ఎత్తుతోనే ప్రాజెక్టు నిర్మాణం ఉంటుంది. దీనికి కేంద్రం కూడా కట్టుబడి ఉంది. ఎత్తు తగ్గిస్తారని డ్రామాలు ఆడుతున్నారు. పోలవరం ద్వారా 350 టీఎంసీల నీళ్లు ఉపయోగించుకోవచ్చు. కుడి కాల్వ ద్వారా 3.20 లక్షల ఎకరాలు, ఎడమ ద్వారా 4 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. మరో 24 లక్షల ఎకరాలను స్థిరీకరించవచ్చు. 80 టీఎంసీలను కృష్ణా ఆయకట్టుకు, 23.44 టీఎంసీల నీటిని విశాఖకు తరలించవచ్చు. 960 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. 540 గ్రామాల్లోని 29 లక్షల మందికి తాగునీరు అందించవచ్చు. ప్రాజెక్టు పూర్తికి కేంద్రం రూ.12,157 కోట్లు మంజూరు చేసింది. పనులు ప్రారంభించేందుకు ఇప్పటికే రూ.2,345 కోట్లు విడుదల చేయడంతో పాటు రూ.460 కోట్లు రీయింబర్స్ చేసింది. వరికపూడిశెల, వేదాద్రి, గుంటూరు ఛానల్ విస్తరణ, పట్టిసీమ, తాడిపూడి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిస్తాం. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు పోలవరం ఎడమ కాల్వ, పుష్కర, పురుషోత్తపట్నం ఎత్తిపోతలగోదావరి ఏలేరు అనుసంధానం ద్వారా ఆ జిల్లాలకు నీరందిస్తాం. గోదావరి నీళ్లు ప్రకాశం బ్యారేజీకి తెచ్చి సాగర్ రైట్ మెయిన్ కెనాల్ కు మళ్లిస్తాం. సాగర్ మెయిన్ కెనాల్ కు గోదావరి నీళ్లు 150 టీఎంసీలు తీసుకెళ్తే...శ్రీశైలంలో మిగులు నీళ్లు నిల్వ చేస్తే సీమకు ఆ నీటిని అందించవచ్చు. బొల్లాపల్లిలో రిజర్వాయర్ కడితే 150 టీఎంసీలు నిల్వ చేయవచ్చు. బొల్లాపల్లి బ్యాక్ వాటర్ ను నుండి నాగార్జున సాగర్ కు తీసుకెళ్లవచ్చు. పోలవరం నుండి కృష్ణానదికి, అక్కడి నుండి బొల్లాపల్లి, బొల్లాపల్లి నుండి సోమశిల ప్రాజెక్టుకు ప్రతిపాదనలపై చర్చిస్తున్నాం. ఈ ప్రాజెక్టును అనుకున్న విధంగా పూర్తి చేసి రాయలసీమకు నీటి కష్టాలు తీరుస్తాం. దీనికి సుమారు రూ.70 వేల కోట్లు ఖర్చు అవుతుంది. వెలుగొండను పూర్తి చేయకుండానే రిబ్బన్ కట్ చేశారు. తుంగభద్ర డ్యాంమ్ లో గేటు కొట్టుకుపోతే కర్నాటక ప్రభుత్వం వదిలేసింది. మనం కన్నయ్య నాయుడుని పంపి గేటు అమర్చేలా చేసి నీటి వృధాను అరికట్టాం. వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది నేనే. నదుల అనుసంధానం ద్వారా ప్రతి మారుమూల గ్రామానికి నీరందిస్తే తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉండవు అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.



మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పార్లమెంటులోని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్పీకర్ ఓంబిర్లా, ఖర్గే తదితరులు

# పెట్టుబడుల కోసం తీవ్ర పోటీ

>> ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్ రూ.3,798 కోట్లు (200 ఉద్యోగాలు), అజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్ రూ.1046కోట్లు (2,381 ఉద్యోగాలు), డల్లాస్ టెక్నాలజీ సెంటర్ ఎల్ఎల్ పి రూ.50కోట్లు (2వేల ఉద్యోగాలు), ఆస్త్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.8,240 కోట్లు (4వేల ఉద్యోగాలు), గ్రీన్ కో సోలార్ ఐఆర్ఇపి ప్రైవేట్ లిమిటెడ్ రూ.2వేల కోట్లు (1725 ఉద్యోగాలు), ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1662 కోట్లు (350 ఉద్యోగాలు) పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటికి ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా అధికారులు పలు అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సహకాలను కూడా చెల్లించలేదని అధికారులు వివరించారు. గత తెలుగు దేశం హయాంలో పరిశ్రమలకు ప్రోత్సాహకాల కింద రూ.3883 కోట్లు చెల్లిస్తే....వైసీపీ ప్రభుత్వం రూ.1961 కోట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాన్, 20లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్ నారా లోకేష్, మంత్రులు అచ్చెన్నాయుడు, టిజి భరత్, కందుల దుర్గేష్, వాసంశెట్టి శుభాష్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్ర సాద్, పయ్యావులకేశవ్, బిసిజనార్థన్ రెడ్డి, పి.నారాయణతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో 'లా' విద్యార్థిని గ్యాంగ్ రేప్

>>దీంతో ఆమె అవమాన భారంతో కృంగిపోయింది. తన ప్రియుడిని నిలదీసి అడిగినా అతను కూడా ఆమెను బెదిరించడం ప్రారంభించాడు.ఆ తర్వాత కూడా అతని స్నేహితులు ఆమెను బెదిరించి తమ వద్దకు రమ్మని చెప్పేవారు. ఆమెతో కలిసినప్పుడు తీసిన వీడియోలను బయట పెడతామని ఆమెను బెదిరించేవారు. వారి వేధింపులకు తాళలేక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. అది గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి అసలు విషయం అడగడంతో ఆమె జరిగిందంతా చెప్పింది. వెంటనే కుటుంబ సభ్యులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన జరిగింది టూ టౌన్ లిమిట్స్ లో కావడంతో ఆ పోలీస్ స్టేషన్ కి రెఫర్ చేశారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు టూ టౌన్ సిఐకి, ఏసీపీకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఈ కేసును తీవ్రంగా పరిగణించి విచారణచేపట్టారు. నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. నిందితుల్లో ముగ్గురు లాస్టూడెంట్స్ కాగా,మరోనిందితుడు వరుణ్‌మోటర్స్ లోక్యాషియర్‌గా పని చేస్తున్నాడు.

# కాగ్ అధిపతిగా తెలుగు అధికారి

>>2021 సెప్టెంబరు నుంచి జాతీయ ఉన్నత విద్యా కార్యదర్శిగా పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిని నూతన విద్యా విధానం అమలులో క్రియాశీల పాత్ర పోషించారు. ఐఏఎస్ అధికారిగా వచ్చేనెలలో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉండగా, సంజయ్ సేవలను గుర్తించిన కేంద్రం ఈ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ పదవి చేపట్టబోతున్న తొలి తెలుగు వ్యక్తిగా సంజయ్‌మూర్తి రికార్డులకెక్కారు. ఈ స్థానంలో నియమితులైన వారు గరిష్ఠంగా ఆరేళ్లు కానీ, 65 ఏళ్ల వయసు వరకు కానీ కొనసాగడానికి వీలుంది. సంజయ్‌మూర్తి తండ్రి కేఎస్ఆర్ మూర్తి 1996లో కాంగ్రెస్ తరపున అమలాపురం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. అంతకుముందు ఆయన కూడా ఐఏఎస్ అధికారిగా కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయిలో సేవలందించారు.

# టైమ్‌స్లాట్ టోకెన్లతోనే గోవిందుని శీఘ్రదర్శనం

>> కూడా కుదించే యోచనలో కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మరీ రానున్న నెలరోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాల సమయం కూడా మార్పుచేసే అవకాశం లేకపోలేదు.

**-టైమ్‌స్లాట్ టోకెన్లు పెంపుతోనే నిరీక్షణకు చెక్:** దేశం నలుమూలల నుండి తరలివస్తున్న సామాన్యభక్తుల్లో సుమారు 20వేలమంది వరకు భక్తులు ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా రోజువారీగా తిరుమలకు చేరుకుని వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తుండటం జరుగుతోంది. 40వేలమంది భక్తులు చేరితే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి వేచివుంటున్నారు.ఇలాంటి వారికి కూడా టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని తిరుమలలోని సిఆర్ఓ ప్రాంగణంలో కౌంటర్లు పునఃప్రారంభించి కొండపైనా కొంతవరకు పరిమితంగా టైమ్‌స్లాట్ టోకెన్లు ఇవ్వాలనేది ఉన్న సమాచారం. ఇలా చేయడం వల్ల కొంతవరకు క్యూలైన్లలోకి భక్తులు చేరుకోలేరు. కాలినడకన వచ్చే వారికి దివ్యదర్శనం టోకెన్లు కూడా మరో 5వేల వరకు పెంచాలనే ఆలోచనతో ఉన్నారు. ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ, ఆలయ డిప్యూటీ ఇఒ,పేష్కార్, విజిలెన్స్ ఏవిఎస్ఓ, వైకుంఠమ్ ఎఇఒలతో కమి టీ అధ్యయనం చేయించేలా చూస్తున్నారు. ఇవన్నీ మరో నెలరోజుల్లో కార్యరూపం దాల్చేఅవకాశాలు ఉన్నాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 586151
2nd Prize Rs.7000/- 65003
3rd Prize Rs.3500/-
07087 16683 40022 42276 44252
52956 77895 82272 87402 94566
4th Prize Rs.200/-
0589 1866 3033 5325 5659
7650 7828 8586 8892 8968
5th Prize Rs.100/-
0676 2439 2540 3177 4262
4314 4631 7619 9014 9628
6th Prize Rs.50/-
0181 2116 3736 5315 6940 8919
0308 2160 3997 5678 7014 8969
0703 2188 4056 5724 7017 8981
0310 2255 4085 5814 7075 9058
0336 2326 4387 5858 7106 9129
0574 2868 4393 6137 7117 9304
0733 2893 4442 6275 7169 9364
0734 2981 4443 6378 7214 9411
0956 3017 4460 6388 7272 9437
1046 3153 4505 6433 7279 9451
1096 3230 4679 6543 7416 9465
1327 3286 4723 6585 7711 9516
1367 3377 5029 6747 8202 9777
1384 3386 5040 6809 8322 9819
1590 3458 5133 6815 8384 9893
1644 3661 5173 6863 8547
1808 3666 5193 6869 8584

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 511751
2nd Prize Rs.7000/- 93216
3rd Prize Rs.3500/-
11590 54054 57647 64174 69940
71791 78181 84231 92070 99655
4th Prize Rs.200/-
0691 3778 4313 4469 4833
6053 6589 7097 7346 9469
5th Prize Rs.100/-
0309 1268 4356 4670 8702
9182 9226 9278 9430 9440
6th Prize Rs.50/-
0025 1877 2909 5074 6501 8332
0684 2010 3024 5232 6550 8345
0786 2125 3079 5344 6577 8356
0808 2153 3249 5476 6711 8419
0862 2169 3260 5477 6816 8537
1002 2293 3601 5614 6986 8731
1088 2335 3788 5627 7036 8977
1098 2348 4190 5754 7056 9116
1162 2361 4261 5927 7246 9334
1324 2371 4301 5962 7381 9638
1459 2378 4462 6062 7649 9699
1468 2489 4468 6120 7818 9718
1543 2643 4471 6153 7853 9735
1671 2678 4614 6236 7864 9749
1673 2709 4628 6281 7989 9899
1686 2787 4757 6329 8015
1687 2903 4935 6365 8309

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 223762
2nd Prize Rs.7000/- 90536
3rd Prize Rs.3500/-
00021 22527 37339 41274 41489
66270 83993 92460 96316 99763
4th Prize Rs.200/-
0465 5101 5815 6327
6962 8580 8901 9823 9846
5th Prize Rs.100/-
0772 2340 2789 3327 4282
6285 6535 7964 8487 8768
6th Prize Rs.50/-
0005 0820 4820 6195 8123 8966
0115 3264 4835 6210 8209 9070
0333 3359 4862 6391 8235 9082
0467 3580 4931 6517 8241 9115
0554 4026 4985 6635 8304 9143
0765 4102 5009 6781 8373 9312
0959 4193 5027 6919 8395 9356
1349 4317 5289 7185 8488 9483
1400 4495 5467 7316 8508 9506
1423 4524 5582 7497 8516 9574
1665 4566 5648 7532 8594 9605
2075 4574 5832 7560 8660 9677
2184 4596 5936 7570 8685 9813
2277 4621 6009 7778 8710 9874
2374 4764 6045 7799 8748 9910
2489 4769 6052 7883 8816
2864 4814 6124 7986 8819

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 374983
2nd Prize Rs.7000/- 03118
3rd Prize Rs.3500/-
16051 17223 37872 51873 53395
58434 70616 71158 92057 98457
4th Prize Rs.200/-
0591 0771 0956 1757 3053
3710 4043 4291 8697 9789
5th Prize Rs.100/-
0661 1109 1728 3028 3966
5973 6480 8665 8914 9887
6th Prize Rs.50/-
0044 1737 3960 5021 6486 8004
0071 1908 3981 5226 6659 8197
0292 1999 4003 5301 6694 8327
0810 2087 4039 5466 6794 8408
0919 2112 4065 5525 6888 8613
0964 2243 4259 5570 6906 8769
1044 2375 4312 5834 7048 8967
1175 2410 4338 5850 7157 9031
1188 2430 4351 5877 7228 9364
1238 2495 4402 5936 7321 9543
1378 2939 4570 6036 7443 9851
1387 2955 4668 6041 7550 9883
1484 3056 4753 6206 7576 9979
1510 3080 4830 6316 7665 9989
1509 3131 4856 6329 7828 9994
1647 3368 4877 6566 7848
1681 3766 4997 6387 7922

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 734351
2nd Prize Rs.7000/- 30529
3rd Prize Rs.3500/-
00953 13388 15245 30952 32106
37678 53528 82777 84982 91052
4th Prize Rs.200/-
0502 0682 1204 1550 2068
3033 5585 7806 7952 8677
5th Prize Rs.100/-
0555 1830 1856 2622 3828
4779 5966 7547 9089 9827
6th Prize Rs.50/-
0118 2055 3993 5441 7008 8301
0230 2059 4030 5505 7093 8342
0269 2090 4159 5629 7155 8452
0333 2280 4202 5671 7222 8539
0664 2373 4235 5937 7272 8553
0854 2665 4369 6048 7283 9039
1017 2710 4395 6074 7292 9073
1047 2850 4543 6163 7301 9276
1066 3046 4750 6170 7505 9427
1135 3086 4920 6181 7554 9603
1185 3143 5049 6224 7641 9649
1286 3184 5136 6283 7721 9659
1572 3284 5199 6718 7941 9909
1584 3427 5292 6873 7992 9947
1639 3721 5319 6895 8107
1822 3776 5373 6962 8153

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 155205
2nd Prize Rs.7000/- 96067
3rd Prize Rs.3500/-
21063 37568 40466 41966 63727
66741 67890 81724 89278 97132
4th Prize Rs.200/-
0023 2048 3297 4900 7061
8258 8734 9100 9378 9423
5th Prize Rs.100/-
1041 3265 4236 5570 6399
7112 7803 8053 9272 9557
6th Prize Rs.50/-
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 479105
2nd Prize Rs.7000/- 06030
3rd Prize Rs.3500/-
19440 29586 33468 52721 63569
63891 71885 92567 94239 98291
4th Prize Rs.200/-
0316 0691 1076 2818 2846
3399 5942 6822 6967 9687
5th Prize Rs.100/-
0561 4476 5051 5232 5482
6693 7235 8534 9033 9843
6th Prize Rs.50/-
0047 1522 3356 4616 6646 8398
0165 1526 3404 4630 6729 8476
0328 1753 3422 4675 6754 8642
0392 2095 3467 4760 6801 8870
0451 2130 3469 4802 6845 8929
0494 2179 3499 5350 7027 9034
0505 2362 3665 5450 7093 9116
0756 2450 3687 5508 7128 9216
0769 2642 3765 5740 7164 9232
0787 2655 3983 5760 7254 9396
0858 2777 3989 5789 7576 9487
1000 2820 4108 5892 7737 9630
1016 2873 4463 5918 7857 9785
1113 2948 4499 5955 7871 9792
1115 2958 4581 6085 8049 9942
1287 3214 4582 6375 8169
1461 3309 4592 6448 8270

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 367808
2nd Prize Rs.7000/- 60079
3rd Prize Rs.3500/-
03341 39627 50331 58798 58860
60655 65410 88089 89060 99763
4th Prize Rs.200/-
0727 2147 4251 4271 6610
7561 7574 8155 9080 9892
5th Prize Rs.100/-
0954 3387 3590 3647 3944
4363 5575 6972 7030 7388
6th Prize Rs.50/-
[illegible]

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 169410
2nd Prize Rs.7000/- 82644
3rd Prize Rs.3500/-
14744 25424 36377 36804 47443
58760 69706 71525 82423 93254
4th Prize Rs.200/-
[illegible]
5th Prize Rs.100/-
1858 2594 3220 3231 3533
4426 7122 8286 8627 8852
6th Prize Rs.50/-
[illegible]

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 562992
2nd Prize Rs.7000/- 42534
3rd Prize Rs.3500/-
06409 18440 23135 47363 67254
67559 69891 87913 91314 98634
4th Prize Rs.200/-
0489 2504 2710 3112 3841
6904 7581 8458 9312 9419
5th Prize Rs.100/-
0473 2963 3592 3756 4397
4422 4586 6549 8604 9814
6th Prize Rs.50/-
0010 1468 2982 5134 6797 8554
0369 1490 3055 5139 6979 8689
0485 1559 3592 5223 7141 8704
0520 1600 3593 5363 7166 8709
0607 1984 3667 5391 7297 8803
0676 2045 3985 5510 7467 9097
0756 2054 4014 5590 7548 9251
0841 2242 4020 5606 7654 9266
0881 2317 4164 5622 7725 9350
0903 2440 4400 5948 7758 9603
0905 2454 4455 6096 7794 9769
1084 2595 4503 6189 8027 9799
1310 2638 4673 6384 8160 9965
1344 2657 4737 6438 8276 9974
1425 2689 5005 6557 8279 9997
1433 2769 5089 6631 8342
1461 2799 5129 6701 8367

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 362232
2nd Prize Rs.7000/- 56345
3rd Prize Rs.3500/-
18087 18797 32741 40333 47634
58523 63148 83186 87375 98680
4th Prize Rs.200/-
0990 2052 4038 6373 6459
8038 8284 8405 9588 9686
5th Prize Rs.100/-
1137 3034 5450 5787 5807
7273 8040 9160 9360 9713
6th Prize Rs.50/-
[illegible] 7941
[illegible] 8016
[illegible] 8018
[illegible] 8080
[illegible] 8129
[illegible] 8154
[illegible] 8234
[illegible] 8352
[illegible] 8386
[illegible] 8897
[illegible] 8906
[illegible] 9057
[illegible] 9198
[illegible] 9410
[illegible] 9601
[illegible]
[illegible]

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 357283
2nd Prize Rs.7000/- 79613
3rd Prize Rs.3500/-
13164 13817 24582 24701 35895
46814 57638 68247 81659 92560
4th Prize Rs.200/-
[illegible]
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible] 8566
[illegible] 8571
[illegible] 8689
[illegible] 8924
[illegible] 8987
[illegible] 9057
[illegible] 9217
[illegible] 9605
[illegible] 9644
[illegible] 9666
[illegible] 9702
[illegible] 9712
[illegible] 9757
[illegible] 9784
[illegible] 9918
[illegible]
[illegible]

# చెత్త నుంచి సంపద

>> ఇప్పుడు సర్వీసులో లేరు. ఎవరిని బాధ్యులను చేయాలి, నిధులు ఎలా రికవరీ చేయాలి? కేవలం కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం పంచాయతీలకు రాష్ట్ర వాటాఇవ్వలేదు. కేంద్రం కూడా నమ్మకం పోయి నిధులు ఆపేసింది. 70+30 నిధులు ఇస్తే పని అయ్యేది.. అది జరగలేదు. రకరకాల పేర్లు చెప్పి నిధులు మొత్తం మళ్లించారు. ముందు ఖర్చు పెట్టండి, తరువాత బిల్లు ఇస్తాంఅని నమ్మబలికారు. డబ్బులు వచ్చినా.. రోడ్లు వేసిన కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వం ఇవ్వలేదు. అన్ని వ్యవస్థ ల్లో, పథకాల్లో ఇటువంటి ఛాలెంజ్‌లు ఉన్నాయి. వీటిని పెట్టుకుని వెంటనే అన్నీ చేయాలంటే మాకు సాధ్యం కాదు కదా అని పవన్ పేర్కొన్నారు.

# రష్యాపై ఉక్రెయిన్ సుదూరశ్రేణి క్షిపణితో దాడి

**క్యీవ్, నవంబరు 19:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర వెయ్యిరోజులు పూర్తి అయిన రోజున ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రం కానున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి సంబంధించిన ఫైల్‌పై సంతకంచేసిన వెంటనే ఉక్రెయిన్ ఎటిఎసిఎంఎస్ ఖండాంతర క్షిపణిని రష్యాపైకి ప్రయోగించింది. దీనికి ధీటుగా బదులిచ్చేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కూడా అణ్వాయుధ వినియోగంకు సంబంధించిన ఫైలుపై సంతకంచేసారు.

# విశాఖలో అత్యాచార ఘటనపై హోంమంత్రి ఆరా

**విజయవాడ నవంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో లా స్టూడెంట్ అత్యాచార ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడిన మంత్రి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ మంత్రికి తెలిపారు. విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అనిత తెలిపారు. అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించిన హోంమంత్రి. ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం.బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం ఉండగా ఉంటుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-11-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పంచమి సా.4.50
పునర్వసు మ.2.49
వర్జ్యం : రా.11.04-12.43
దు.11.38-12.23
శుభసమయం: ఉ.6.30-7.20
(2) మ.2.30-3.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** శ్రమపడ్డా ఫలితం కనిపించదు. మిత్రులతో అకారణంగా విరోధాలు ఏర్పడతాయి.

**వృషభం :** దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీద పడతాయి. రాజకీయ రంగాల లోనివారికి కొంత అనుకూలం.

**మిథునం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**సింహం:** ముఖ్యమైన విషయాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**కన్య :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.

**తుల :** ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ఎంత కష్టించినా ఫలితం అంతంత మాత్రమే. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకొంటారు.

**మకరం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**మీనం:** వట్టింది బంగారంగా వుంటుంది. రాజకీయరంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గ్రామీణ రహదారుల నిర్మాణానికి కొత్త విధానం

>>పశ్చిమగోదావరి జిల్లాల్లో ఈ విధానాన్ని అమలుచేస్తామని, ప్రజలు స్వాగతిస్తే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. రోడ్లు గోతులమయం కావడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా భారీ వాహనాలకు టోల్ విధించేలా నాణ్యమైన రోడ్ల నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాత మాత్రమే కొత్త విధానాన్ని అమలు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రంవరకు ఎలాంటి టోల్ రుసుము ఉండదన్నారు.ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలలో మంచివాటిని ఎంపికచేసి రహదారుల నిర్మాణం చేపడతామని, జాతీయ రహదారుల మాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు నిర్మించే ఉద్దేశంలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. కొత్త రహదారులపై టోల్ వసూలు చేస్తారని, అయితే అన్ని వాహనాలకు టోల్ ఉండదన్నారు. కేవలం కార్లు, లారీలు వంటి భారీ వాహనాలకు టోల్ వసూలు చేస్తారని, ఆటో, బైక్, ట్రాక్టర్లకు ఎలాంటి టోల్ ఉండదని చెప్పారు. గ్రామం నుంచి మండల కేంద్రం వరకు ఎలాంటి టోల్ విధించబోరని కేవలం మండల కేంద్రం దాటిన తర్వాత మాత్రమే టోల్ వసూలు చేస్తారని చంద్రబాబు తెలిపారు. ఇది కేవలం ప్రతిపాదన మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజల ఆమోదంతోనే కొత్త విధానాన్ని అమలుచేస్తామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నాణ్యమైన రోడ్లు నిర్మిస్తే గ్రామీణ ప్రాంతాల స్థితిగతులు మారతాయని చంద్రబాబు తెలిపారు. అభివృద్ధిలో ఇదొక భాగమని చెప్పారు. ప్రజలను ఒప్పించిన తర్వాత మాత్రమే కొత్త విధానంలో రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.ఔట్‌సోర్సింగ్ విధానంలో రహదారుల నిర్మాణం చేపట్టే అంశంపై ప్రజాప్రతినిధులు ప్రజలను ఒప్పించాలని చంద్రబాబు నాయుడు సూచించారు.

ఈ విధానానికి ఎంతమంది ఎమ్మెల్యేలు అనుకూలంగా ఉన్నారో చెప్పాలని సీఎం కోరగా.. ఎక్కువమంది చంద్రబాబు నిర్ణయాన్ని స్వాగతిస్తూ చేతులు ఎత్తారు. బలవంతంగా కొత్త విధానాన్ని అమలుచేయబోమన్నారు. తొలిదశలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కొత్త విధానం అమలు చేస్తామని, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని చంద్రబాబు తెలిపారు.

ఆదివారం (గత వారంరోజుల పై విశ్లేషణ)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, ,Tadepalligudem, Srikakulam

20-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 292 పేజీలు: 12 వెల: 6.50


'మహా' సంగ్రామానికి పార్టీలు రెడీ

ఇరాన్ అణుపరికరాల సరఫరా కేంద్రంపై దాడి

5లో

అత్యంత బరువైన ఇస్రో ఉపగ్రహం

## అంతరిక్ష కక్ష్యలోకి

ఎలాన్ మస్క్‌తో ఇస్రో తొలి ఒప్పందం సక్సెస్



మంగళవారం తెల్లవారుజామున అంతరిక్షంలోకి దూసుకెళుతున్న స్పేస్ ఎక్స్ వారి ఫాల్కన్-9 రాకెట్

ఫ్లోరిడా నుంచి స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ప్రయోగం విజయవంతం

ఇక భారత్‌కు ఎనలేని కమ్యూనికేషన్ సేవలు

**శ్రీహరికోట (తడ), నవంబరు 19 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు అతిపెద్ద ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చారు. అయితే ఈ ఉపగ్రహం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి కాకుండా ఫ్లోరిడాలోని ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రైవేటు రాకెట్ ఫాల్కన్-9 ద్వారా నింగిలోకి దూసుకెళ్లింది. జిశాట్-20 గాను, జిశాట్-ఎన్2గాను పిలుస్తున్న ఈ ఉపగ్రహం బరువు ఏకంగా 4,700 కిలోలుగా ఉంది. మన బాహుబలి రాకెట్ కూడా ఇంత బరువైన ఉపగ్రహాన్ని మోసుకెళ్లేందుకు సాధ్యం కాని కారణంగా భారత శాస్త్రవేత్తలు స్పేస్ ఎక్స్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపించారు. జిశాట్-20 ఉపగ్రహం 14 సంవత్సరాల పాటు దేశానికి సేవలు అందించనుంది. వాణిజ్యపరంగా ఇస్రో, స్పేస్ ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం. ఇది విజయవంతం కావడంతో భవిష్యత్‌లో ఈ కలయిక మరిన్ని భారీ ప్రాజెక్టుల ప్రయోగాలకు దారి ఏర్పడుతున్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఈ రాకెట్ ప్రయోగించగా, అది 34 నిమిషాలు ప్రయాణించి అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేరుకుంది. అమెరికాలోని ఫ్లోరిడా కేప్ కెనావెరల్ వేదికగా ఈ ప్రయోగం జరిగింది. అనంతరం హసన్‌లోని ఇస్రో మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటి ఈ ఉపగ్రహాన్ని నియంత్రణలోకి తీసుకుంది. ప్రయోగం విజయవంతం కాగానే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ కక్ష్యలోకి దూసుకెళ్లిన విషయాన్ని ప్రకటించారు. దేశంలోని మారుమూల ప్రాంతాలు, అండమాన్ నికోబార్, లక్షదీప్ వంటి ద్వీపాల్లో కూడా ఇంటర్నెట్ సేవలు అందించడం, అడ్వాన్స్‌డ్ బ్యాండ్ ఫ్రీక్వెన్సీ లక్ష్యంగా ఇస్రో ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. జిశాట్-20 ద్వారా విమానాల్లో వైఫై సేవలు మరింత విస్తృతం కానున్నాయి. ఇస్రో, ఇస్రోకు చెందిన వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ రూపొందించిన ఈ భారీ ఉపగ్రహం దేశ కమ్యూనికేషన్ రంగంలో సరికొత్త విప్లవానికి తెరతీసినట్లయింది. 48 జిబిపిఎస్, కేఏ బ్యాండ్, హెచ్‌టిఎక్స్ కమ్యూనికేషన్స్‌ను పేలోడ్‌గా ఈ ఉపగ్రహంలో అమర్చారు. 32 యూజర్ బీమ్‌లతో కూడిన జిశాట్-20 ఉపగ్రహంలో ఈ యూజర్ బీమ్స్ అన్నీ భారత్‌లో ఉండే >>2


# 2027లోగా పోలవరం ఖాయం

అసెంబ్లీలో వెల్లడించిన సీఎం చంద్రబాబు

జనవరి నుంచి కొత్త డయాఫ్రంవాల్ పనులు

ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లు..

పోలవరం నుండి కృష్ణానది, అక్కడి నుంచి బొల్లాపల్లి, తర్వాత సోమశిలకు ప్రతిపాదనపై చర్చిస్తున్నాం



**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ని ఆర్థిక ఇబ్బందు లు ఉన్నా 2027లోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తామనే ప్రచారంలో వాస్తవం లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. నిధుల విడుదల విషయంలో కేంద్రం కూడా సుముఖంగా ఉందని, నిపుణులు, సాంకేతిక సిబ్బంది సూచనలు, సలహాలతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. 2026 మార్చిలోపు కొత్త డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుందని తెలిపారు. జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. శాసనసభలో జలవనరులపై జరిగిన చర్చలో పాల్గొన్న చంద్రబాబు, 2014 నుంచి 2019 మధ్య పోలవరం ప్రాజెక్టుకోసం చేసిన కృషిని వివరించారు. అదే సమయంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ సర్కార్ చేసిన విధ్వంసాన్ని ఆధారాలతో సహా వివరించారు. జనవరి నుంచి కొత్తడయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపడతాం. పోలవరం ప్రాజెక్టు ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుందని స్పష్టం చేశారు. 201419 మధ్యలో పోలవరంపై రూ.16,493 కోట్లు చేశామన్న సీఎం చంద్రబాబు, గత ప్రభుత్వం పోలవరంపై కేవలం రూ.4,099 కోట్లే ఖర్చు చేసిందని తెలిపారు. పోలవరానికి రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదించిందన్నారు. ఉత్తరాంధ్ర సుజలస్రవంతి కోసం స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిత్యం శ్రమించారని కొనియాడారు. సుజలస్రవంతి ప్రాజెక్టులో గత ప్రభుత్వం తట్ట మట్టి కూడా తీయలేదని సీఎం విమర్శించారు. త్వరలో సుజలస్రవంతి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పోలవరం కట్టాలనే ఆలోచన ఇప్పటిది కాదన్నారు. నీటిసంరక్షణకు అందరూ చర్యలు తీసుకుందామన్న సీఎం, సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా కల్చర్‌వల్ల నీరు కలుషితం అవుతున్నాయని, తాగు, సాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలవరం కట్టాలనే ఆలోచన ఇప్పటిది కాదని, 1981లో ప్రాజెక్టుకు అంజయ్య పునాది వేశారని గుర్తుచేశారు. రాయలసీమలో ఎక్కడ చూసిన టీడీపీ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే దర్శనమిస్తున్నాయని వ్యాఖ్యానించారు. 28 సార్లు పోలవరం ప్రాజెక్టును సందర్శించా: రాష్ట్రానికి పోలవరం జీవనాడి, వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం పూర్తయితే కరవుకు చెక్ పెట్టవచ్చుని, ఏపీకి అమరావతి, పోలవరాన్ని రెండు కళ్లుగా భావించానని స్పష్టం చేశారు. పోలవరం ద్వారానదుల అనుసంధానానికి సంకల్పించామన్న సీఎం, ప్రాజెక్టును జాతీయప్రాజెక్టుగా ప్రకటించారని అన్నారు. >>2

## పెట్టుబడుల కోసం తీవ్ర పోటీ

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య తీవ్రమైన పోటీ ఉందని, ఆ పోటీని తట్టుకుని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేలా అధికారులు పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల 5 సంవత్సరాలు పెట్టుబడులు రాలేదని, ఒప్పందాలు చేసుకున్న వాళ్లు కూడా గత ప్రభుత్వ తీరుతో వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో పారిశ్రామిక వేత్తలు పారిపోయారని సిఎం గుర్తుచేశారు. ప్రభుత్వాలు తెచ్చే పాలసీలు సమాజంపై అత్యంత ప్రభావం చూపుతాయని పరిశ్రమల వర్గాల అవసరాలు, కంపెనీల మంచి చెడులూ కూడా ప్రభుత్వాలు చూసి పాలసీలు రూపొందించాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చే వారికి గౌరవం ఇవ్వాలన్నారు. వారికి అన్ని రకాలుగా అధికారులు సహకరించాలని సిఎం సూచించారు. పెట్టుబడులు పెట్టేవారిని ప్రోత్సహించేలా ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరూ పనిచేయాలని దాని వల్ల మన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిఎం అన్నారు. ఏ పాలసీ తయారు చేసినా ప్రజా ప్రయోజనాలతో పాటు పారిశ్రామిక వేత్తల గురించి ఆలోచించాలని అప్పుడే పోటీని తట్టుకుని పెట్టుబడులు సాధించవచ్చని సిఎం అన్నారు. ఒక పెట్టుబడిపై చర్చ మొదలైతే దాన్ని సాకారం చేసే వరకు ట్రాక్ చేసి దాన్ని ఫలవంతం చేయాలని సూచించారు. సచివాలయంలో మంగళవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్ జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన తొలి మీటింగ్‌లో పలు పెట్టుబడులు, ఒప్పందాలపై చర్చించారు. రాష్ట్రంలో గడిచిన 5 నెలల్లో వివిధ పెట్టుబడుల ప్రతిపాదనలు, ఒప్పందాలు, వాటి ప్రోగ్రెస్‌పై సమీక్ష జరిపారు. మొత్తం 10 సంస్థలకు సంబంధించి రూ.85,083 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 33,966 ఉద్యోగాలు రానున్నాయి. ఎస్ఐపిబి సమావేశంలో 10 భారీ పరిశ్రమల పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో ఆర్సెలర్స్ మిత్తల్ నిప్పాన్ స్టీల్స్ జెవి నక్కపల్లి సమీపంలోని బంగారయ్యపేట వద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ (క్యాప్టివ్ పోర్టుతో కలిపి) తొలిదశ నిర్మాణానికి రూ.61,780కోట్లు పెట్టుబడులతో 21వేల మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఎల్‌జిఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రూ.5,001కోట్లు (1495 ఉద్యోగాలు), కళ్యాణి స్ట్రాటజీ సిస్టమ్స్ లిమిటెడ్ రూ.1430కోట్లు (565 ఉద్యోగాలు), టాఫే ఫరేషియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.76కోట్లు (250 ఉద్యోగాలు), >>2



మంగళవారం జరిగిన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, డి.సీఎం పవన్ ఇతర మంత్రులు

చంద్రబాబు అధ్యక్షతన 'స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు' సమావేశం

33,966 ఉద్యోగాలు కల్పించే రూ.85వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

భారీ పరిశ్రమలకు భూముల కోసం ల్యాండ్ పూలింగ్ విధానం

విశాఖలో 'లా' విద్యార్థిని

## గ్యాంగ్ రేప్

**విశాఖపట్నం, నవంబరు 19 ప్రభాతవార్త:** ప్రియుడే నయవంచకుడిగా మారాడు. ప్రియురాలిపై తన ఫ్రెండ్స్ తో అత్యాచారం చేయించాడు. గ్యాంగ్ రేప్ తో ఆమె అవమానభారంతో కృంగిపోయింది. ఆమెతో ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన వీడియోలను చూపించి ఆమెను బెదిరించి మళ్ళీ తమ కోర్కెను తీర్చమని చెప్పడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి విషయం అడుగగా ఆమె జరిగిందంతా చెప్పడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి తమ కుమార్తెకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు. ఇక వివరాల్లోకి వెళ్తే విశాఖ జోన్ 2 ప్రాంతానికి చెందిన లా విద్యార్థిని తనతో పాటు చదువుతున్న మరో వ్యక్తి ప్రేమించుకుంటున్నారు. పెళ్లి కూడా చేసుకోవాలని నిర్ణయించారు. ఈ క్రమంలో వారిద్దరూ శారీరకంగా ఒక్కటయ్యారు. తర్వాత దాబా గార్డెన్స్ వద్దకు ఆమెను రప్పించి తన ఫ్రెండ్ రూమ్ కి తీసుకెళ్లి బలవంతంగా ఆమెతో శారీరకంగా కలిసాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ప్రియుడి స్నేహితులు ముగ్గురు ఆమెను బలవంతంచేసిగ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. >>2



## కాగ్ అధిపతిగా తెలుగు అధికారి

కొండ్రు సంజయ్ మూర్తి నియామకం

**విజయవాడ నవంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిష్ఠాత్మక భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌గా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొండ్రు సంజయ్ మూర్తి నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన్ను 15వ కాగ్‌గా నియమించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సోమవారం పేర్కొంది. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న గిరీశ్ చంద్ర ముర్ము పదవీకాలం ముగుస్తున్నందున ఆ స్థానంలో సంజయ్‌మూర్తికి అవకాశం కల్పించారు. ఆయన అమలాపురం మాజీ ఎంపీ కేఎస్‌ఆర్ మూర్తి కుమారుడు. 1964 డిసెంబరు 24న జన్మించారు. మెకానికల్ విభాగంలో ఇంజినీరింగ్ చదివారు. 1989 లో ఐఏఎస్ అధికారిగా హిమాచల్‌ప్రదేశ్ కేడర్‌కు ఎంపికై, ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో పని చేస్తున్నారు. >>2



## ఉద్యోగుల బదలాయింపుపై కమిటీ

మంత్రి పయ్యావుల

**విజయవాడ,నవంబరు 19,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ నుంచి తెలంగాణకు, అక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చేందుకు దరఖాస్తులు చేసుకున్న ఉద్యోగుల విషయమై రెండు రాష్ట్రాల మంత్రులు, అధికారుల కమిటీ సమీక్షిస్తుందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకంతో పాటు ఉద్యోగుల విభజనపై కూడా సీఎస్ ల కమిటీ పరిశీలన చేస్తోందని శాసనసభకు తెలిపారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మంత్రి, శాశ్వత ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రానికి వెళ్లేందుకు 1942 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నట్టు వెల్లడించారు. అలాగే 1447 మంది తెలంగాణ నుంచి ఏపీకి రావాలని అక్కడ దరఖాస్తు చేసుకున్నట్టు వివరించారు. అంతర్రాష్ట్ర బదిలీల కోసం తెలంగాణకు ఇప్పటికే లేఖ రాశామని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. అక్కడి నుంచి సమాధానం రావాల్సి ఉందని వివరించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులను 182 మందిని రిలీవ్ చేస్తూ ఆదేశాలు కూడా ప్రభుత్వం జారీ చేసిందని, ఇప్పటికే 61 మంది >>2

## చెత్త నుంచి సంపద

101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో 2,600 కోట్ల ఆదాయం వచ్చింది: డి.సిఎం పవన్



**విజయవాడ నవంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ శాసనమండలిలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తొలిసారిగా మాట్లాడారు. రాష్ట్రంలోని పంచాయితీల్లో డంపింగ్ యార్డుల ఏర్పాటుపై మండలిలో చర్చ జరిగింది. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానంగా మాట్లాడుతూ... పంచాయితీల్లో డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్‌లో నిర్వహణ అందరి బాధ్యత అని తెలిపారు. స్కూల్స్ ఏర్పాటు చేయడానికే సెంటు భూమి లేని పంచాయితీలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే 10,15 పంచాయితీలు కలిపి ఒక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని అన్నారు. త్వరలోనే డంపింగ్ యార్డ్‌ల ఏర్పాటు, నిర్వహణపై ఒక విధానం తీసుకొస్తామని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వంలో పంచాయతీ భవనాలు, ఇతర కార్యాలయలకు రంగులు వేయడానికి అయిన ఖర్చుపై పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. పంచాయతీల్లో సచివాలయ భవనాలకు రంగులు వేయడానికి రూ.101 కోట్లు ఖర్చు అయిందని చెప్పారు. ఇందులో రంగులు వేయడానికి రూ.49 కోట్లు అయ్యాయని అన్నారు. వాటిని తొలగించి తిరిగి రంగులు వేయడానికి రూ.52 కోట్లకు పైగా ఖర్చు అయిందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. పంచాయతీల ద్వారా మోటివేషన్ తీసుకువస్తాం. 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో రూ.2600 కోట్లు ఆదాయం సమకూరింది. రెండున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయి. స్వచ్ఛాంధ్ర ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్తాం. ప్రజలంతా దీనిపై అవగాహన పెంచుకోవాలి. చెత్త ద్వారా వచ్చే సంపదను ఆయా కార్మికులకు కేటాయిస్తాం. బ్లీచింగ్ పౌడర్‌కే పంచాయతీల్లో డబ్బులు లేని పరిస్థితి. పంచాయతీకి నిధులు సమకూర్చే సవాల్‌ను స్వీకరించి ముందుకు సాగుతాం. గ్రామాల్లో రోడ్డు వెంట కొబ్బరి చెట్లు పెంచడం ద్వారా కొంత ఆదాయం సమకూర్చుకుంటాం. పంచాయతీలను అనేక కారణాలతో నిర్వీర్యం చేశారు. సమూలంగా ప్రక్షాళన జరగాలి. స్వయం సమృద్ధిగా పంచాయతీలు ఎదగాలి. అల్లావుద్దీన్ అద్భుత దీపంలా అన్ని పరిష్కారాలు ఒకేసారి అయిపోవు. ఈ ప్రాజెక్టును ముందు అమలు చేసి ఫలితాల చూసి అన్నిచోట్ల అమలు చేస్తాం. దీనికి కమ్మిట్మెంట్‌ఉండే లీడర్‌షిప్ ఉంటేనే ఇది సాధ్యం. పిఠాపురం లో 54 పం చాయతీల్లో మేము చేసేది చేయగా.. ఎన్‌ఆర్‌ఐలు ముందుకు వస్తే వారి సాయం తీసుకుంటాం అని పవన్ పేర్కొన్నారు. **ఆయన ఇప్పుడు సర్వీసులో లేరు:** సర్వీస్ అంటే ఎవరూ రారు.. చెత్తతో సంపద వస్తుంది అంటేనే ముందుకు వస్తారు. అన్ని అనర్థాలకు ఒకే ఐపీయస్ కారణం. ఏ సమీక్ష చేసినా ఆయనే మూల కారణం అంటున్నారు. ఆయన >>2

## గ్రామీణ రహదారుల నిర్మాణానికి కొత్త విధానం

సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాల్లో జాతీయ రహదారుల మాదిరి రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టుపై జరిగిన చర్చ సందర్భంగా రహదారుల నిర్మాణంపై సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల పరిస్థితి దారుణంగా ఉందన్న ఆయన గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారిస్తున్నామని చెబుతూ రహదారుల నిర్మాణానికి కొత్త విధానాన్ని తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. తొలి దశలో ఉమ్మడి తూర్పు, >>2



టైమ్‌స్లాట్ టోకెన్లతోనే

## గోవిందుని శీఘ్రదర్శనం

నిర్దేశించిన సమయానికి క్యూలైన్లలోకి అనుమతించేలా ప్రణాళికలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తుడు తిరుమలకొండకు చేరుకుంటే మూడుగంటల్లోపే దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కలిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇందుకు అవసరమైన కసరత్తులను తాజా ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దిశగా వేస్తున్న అడుగుల్లో సామాన్యభక్తుడు క్యూలైన్లలోనేగాక వైకుంతమ్ క్యూ కాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో కూడా గంటలతరబడి నిరీక్షించే అవసరం రానున్న రోజుల్లో తప్పనుంది. ఇప్పటికే రోజువారీగా 25వేల వరకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీఅవుతున్న సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు సంఖ్యను మరో 5వేల వరకు అదనంగా జారీచేస్తే ఈ నిరీక్షణకు స్వస్తిచెప్పే వీలుకలుగుతుంది. ఈ టోకెన్లు అందుకున్న భక్తులు తిరుపతి పరిసరాల్లోని స్థానిక ఆలయాల సందర్శన చేసుకునే వెసలుబాటు ఉంటుంది. ఇక కాలినడకన అలిపిరి మెట్లమార్గం, శ్రీవారిమెట్టు మార్గాల్లో నడచివచ్చే భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు రోజుకు 15వేల వరకు జారీ చేస్తున్నారు. ఈ భక్తులకు కూడా వీలైనంత వరకు రెండు గంటల్లోనే ఇష్టదైవం దర్శనం చేయించేలా టిటిడి ధర్మకర్తలమండలి ,అనుభవజ్ఞులైన అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇప్పటికే సాధారణ రోజుల్లో ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు తిరుమలేశుని దర్శనానికి లక్షమంది వరకు భక్తులు కొండకు చేరుకుంటున్నారు. సాధారణరోజుల్లో రోజుకు 80వేలమంది వరకు భక్తులకు ఆ దేవుని దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. ఆలయంలోపల గంటకు 4వేలమంది భక్తులకు మహాలఘులో (జయవిజయులవరకు)అనుమతిస్తున్నారు. వారాంతం ,రద్దీ పెరిగిన రోజుల్లో ప్రత్యేక పర్వదినాల్లో 1.30నుండి 1.50లక్షలమందివరకు కూడా భక్తులు తిరుమలకు వస్తున్నారు. ఆ సమయంలో భక్తులకు వెలుపల క్యూలైన్లలో అన్నప్రసాదాలు, తాగునీరు. పాలు, టీ కనీస సౌకర్యాలు కల్పిస్తున్నా వసతిగానీ, నిరీక్షణ సమయం తగ్గించలేకపోతున్నారు. దీనిపై ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. సామాన్యభక్తులు 24గంటల నుండి 30గంటలకుపైగా క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తుండటం మంచిదికాదని, వారికి వీలైనంత త్వరగా దర్శనం చేయించాలనే ఆలోచన చేశారు. ఇందుకు అనుగుణంగా సోమవారం జరిగిన తొలి పాలకమండలి సమావేశంలోనే విఐపి బ్రేక్ దర్శనాల కోటా తగ్గించడంతోబాటు దర్శన టిక్కెట్లు జారీ >>2

వార్త

గొప్ప గొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.

-సిసిరో

# కాగితాల్లోనే గిరిజనాభివృద్ధి?

ఆదివాసుల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నామని నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస సదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వైద్యసదుపాయాల మాట అటుంచి కడుపు నిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి,ఎందరో గిరిపుత్రులు రకరకాల వాధ్యుల బారినపడుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దరిద్రం, ప్రకృతితోపాటు మానవుడి దోపిడీలతో ఆదివాస ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. వారి కోసం ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న వేలాది కోట్ల రూపాయల్లో నాలుగోవంతు కూడా వారి దరికిచేరడం లేదనే విమర్శను కొట్టివేయలేం. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా వారికోసం ప్రత్యేకంగా అనేక పథకాలు ప్రవేశపెట్టినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికే వేలాది ఆదివాస గ్రామాల్లో రహదారి సౌకర్యంలేదు. వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చినా ఓట్ల కోసం పాకులాడుతున్నారే తప్పనేతల్లో చిత్తశుద్ధి కన్పించడం లేదు.వైద్యం, విద్య విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల రకరకాల వ్యాధులు విజృంభించడం, పెద్దఎత్తున గిరిపుత్రులు అసువులు బాయడం యేటా సర్వసాధారణమైపోతున్నది. అన్నింటి కంటే మించి భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది ఆదివాసి బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్, విటమిన్ 'ఎ' లోపంతో క్రమేణా కంటిచూపు తగ్గి అంధులుగా మారుతున్నారనే వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తి జీవితంతోపాటు కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యం, విద్య విషయాల్లోనిర్లక్ష్యం చేయడం ఏమాత్రం క్షమార్హం కాదు. గత నాలుగైదు దశాబ్దాలుగా గిరిజనుల అభ్యున్నతికి తామెంతో కృషి చేస్తున్నట్లు ఎప్పటికప్పుడు పాలకులు చెబుతూనే ఉన్నారు. గిరిజన తెగకు చెందినద్రౌపది ముర్ము భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై చర్చకు తెరలేసింది. భారత్‌లో దాదాపు ఏడువందలకుపైగా గిరిజన తెగలు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో పదకొండు కోట్ల మందికిపైగా గిరిజనులు ఉన్నట్లు స్పష్టమైంది. మొత్తం దేశ జనాభాలో గిరిజనులు 8.6శాతం ఉన్నా ఆ ప్రాంతాల్లో శిశుమరణాల రేటు ఎక్కువగా ఉన్నట్లు నమోదవుతూనే ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో ప్రతి వెయ్యి మంది శిశు జననాలకు 2005–06లో అరవై రెండు మరణాలుచోటు చేసుకోగా 2019–20నాటికి మరణాలు తొంభైఐదునుంచి యాభైకి తగ్గాయి. కానీ జాతీయస్థాయిలో అది అధికమనే చెప్పొచ్చు.ఆదివాసుల ఆరోగ్యపరిస్థితిని అధ్యయనం చేయడానికి దాదాపు పదేళ్లక్రితం ప్రఖ్యాత ఆరోగ్య గ్రామీణ రంగ నిపుణుడు డాక్టర్ అభయ్‌బంగ్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఆ కమిటీ అనేక ప్రాంతాల్లో పర్యటించి అధ్యయనం చేసి 2018లో ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అందులో గిరిజనులు ఏయే వ్యాధులతో అతలాకుతలం అవుతున్నారో సుస్పష్టంగా పేర్కొన్నది. ప్రతి నలుగురు గిరిజనులలో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, అలాగే పదిహేను నుంచి యాభైనాలుగేళ్ల ఆదివాసుల్లో పొగాకు వినియోగం ఎక్కువగా ఉన్నట్లు, దాంతో అధిక శాతం మంది క్షయబారిన పడుతున్నట్లు కూడా నివేదిక వెల్లడించింది. మరోవైపు ఐదేళ్లలోపు ఆదివాసి చిన్నారులు నలభైశాతంసరైన పౌష్టికాహారం కొరవడి వయసుకు తగినఎత్తు, బరువు లేక గిడసబారిపోతున్నట్లు నివేదిక బయటపెట్టింది. ఇప్పుడేకాదు అంతకుముందు గిరిజనుల ఆర్థిక,సామాజిక, విద్య, ఆరోగ్య పరిస్థితులపై ప్రొఫెసర్ వర్గినీస్ ఖాక నేతృత్వంలో ఏర్పాటైనా ఉన్నత స్థాయి కమిటీ కూడా దాదాపు దశాబ్దం క్రితమే తన నివేదికను కేంద్రప్రభుత్వానికి అందించింది. గిరిజనులు అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులను ఆ నివేదిక ఆనాడే కళ్లకు కట్టింది. వైద్యసేవలు అందకపోవడం వల్ల వారి జీవన స్థితిగతులు ఘోరంగా ఉన్నాయని వివరించింది. అడవిలో పోడు వ్యవసాయంపై ఆధారపడే గిరిజనులు తాము సేకరించే,పండించే పండ్లు, పప్పుదినుసులు, తేనె, దుంపలు, చిరుధాన్యాలు మంచి పోషక విలువలున్నా అవగాహన లేమితో వాటిని ఆహారంగా తీసుకోకుండా వారాంతంతో జరిగే సంతల్లో అమ్ముకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. మనదేశంలో ప్రజా వైద్యసేవలకు సంబంధించి ప్రణాళికలన్నీ దాదాపు ఒకటే విధంగా అమలు చేస్తుండడంతో గిరిజనులు వైద్యపరంగా అన్యాయం జరుగుతుందని ఖాక కమిటీ నివేదికలో వెల్లడించింది. మౌలిక వసతులు అందుబాటులోకి వస్తే గిరిజనుల ఆరోగ్య స్థితిగతుల్లో మార్పు తీసుకురావచ్చనే విషయం పాలకులకు స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో ప్రణాళికాబద్ధంగా అడుగులు పడకపోవడం దురదృష్టకరం.పాలకులు కేటాయిస్తున్న నిధుల్లో ఆప్రాంత అభివృద్ధికినాలుగోవంతు వెచ్చించినా ఈ పరిస్థితులు దాపురించే అవకాశం లేదు. ఇప్పటికైనా ఎత్తులు,పైఎత్తులు, వ్యూహాలు, ప్రతివ్యూహాలు మాని త్రికరణశుద్ధిగా రాజకీయాలకుఅతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా వైద్యం,విద్య వంటి కనీస సదుపాయాలు అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్నివ్వగలవాడు మహాకవి.



బైరన్

# మసకబారుతున్న పాలబుగ్గల పసిబాల్యం

***ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24నుండి 29వరకూ బడిబయట ఉన్న పిల్లల నందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువుపట్ల అవగాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.***

**ఆర్.కె.కృష్ణ**

ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహించబడుతున్నది. 1954, డిసెంబరు 14న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1956 నుంచి ప్రపంచ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం వేడుకగా నిర్వహించాలని అన్ని దేశాలకు సూచించింది. 1959, నవంబరు 20న ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ బాలల హక్కుల ప్రకటనను ఆమోదించింది.1989, నవంబరు 20న బాలల హక్కులపై సంప్రదాయ ఆచరణను ఆమోదించింది. చాలా దేశాలు ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ సూచించిన నవంబరు 20న ప్రపంచ బాలల దినోత్సవంగా పాటిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధిలేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికివెళ్లలేక మరి కొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా, వారికివిముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలుచేయాలని భారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే



పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించుకోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాలలోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించరాదు. పేదరికాన్ని సాకుగాచేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలిపోతున్నది.ప్రపంచ బాలకార్మికుల్లో మూడవ వంతుమంది మనదేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి.5నుండి 15 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మానివేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడిబయట ఉన్న పిల్లల నందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమికవిద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువుపట్ల అవగాహన కలిగించాలి. బాల కార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

# ఆహార తయారీలో నాణ్యతా ప్రమాణాల కొరత

**డి. అశోక్**

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా సర్వే ప్రకారం ఫుడ్ క్వాలిటీ ఇండెక్స్‌లో హైదరాబాద్ అట్టడుగు స్థానంలో నిలవడం నివ్వెరపరుస్తోంది. ఇటీవల కాలంలో ఫుడ్ విషయంలో భాగ్యనగరం ప్రతిష్ట మసకబారుతూ వస్తున్నది. కల్తీ ఆహారానికి సంబంధించి భారత్‌లోని ప్రముఖ 19 నగరాల్లో క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఈ సర్వే చేపట్టింది. ఆహార నాణ్యత ప్రమాణాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ సర్వే చేపట్టగా హైదరాబాద్ ఆఖరి స్థానంలో నిలిచింది. కల్తీ ఆహారంలో టాప్ ప్లేస్‌లో నిలువగా నగరంలోని హోటల్స్, రెస్టారెంట్స్ సైతం కనీసం నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే విషయం సర్వేలో వెల్లడికావడం ఆందోళన వ్యక్తమవుతున్నది. దాదాపు 62శాతం హోటల్స్‌లో గడువు తీరిన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నట్లు తెలుస్తున్నది. వాస్తవానికి ఆహారం విషయంలో హైదరాబాద్‌కు ఎంతో ఘనచరిత్ర ఉన్నది. హైదరాబాద్ బిర్యానీ, హలీంతో పాటు మొఘలాయి వంటకాలకు హైదరాబాద్ అంతర్జాతీయంగా ఖ్యాతిని ఆర్జించింది. అయితే, ఇటీవల కాలంలో అధికారులు నిర్వహించిన దాడుల్లో దిగ్భ్రాంతిని కలిగించే విషయాలు వెలుగులోకి వచ్చాయి. తనిఖీల్లో కుళ్లిపోయిన పదార్థాలను వినియోగించడం, నాసిరకమైన పదార్థాలను వినియోగిస్తున్నట్లు తేలింది. అయితే, నగరంలోని పలు హోటల్స్ ఆహారం తిన్న పలువురికి ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. గడిచిన రెండు నెలల్లో నగరంలో 84శాతం ఫుడ్ పాయిజనింగ్ కేసులు రికార్డయ్యాయి. దాంతో హోటల్స్, రెస్టారెంట్స్‌లో నాణ్యతా ప్రమాణాలు ఎలాఉంటున్నాయో అవగతమవుతున్నది.ఇదిలా ఉండగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో సర్వేతో జీహెచ్ఎంసీ అప్రమత్తమైంది. హోటల్స్, రెస్టారెంట్లలో మార్పులు వచ్చే వరకు దాడులు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీలోని బృందాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో నగరంలోని పెద్ద పెద్ద



హోటల్స్, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలోని డొల్లతనం బయటపడున్న పరిస్థితి నగరవాసులను ఆందోళన కలిగిస్తోంది.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ నిలిచే బిర్యానీలో కూడా నాణ్యత రోజు రోజుకు తగ్గిపోతుంది. నాసిరకమైన పదార్థాలతోపాటు రసాయనాలతో కూడిన రంగులు కలపడం వల్ల చాలా చోట్ల బిర్యానీ కల్తీ అవుతున్నట్లు గుర్తించారు. గత నెలలో భువనగిరిలోని ఒక ప్రముఖ హోటల్‌లో బిర్యానీలో చనిపోయిన జెర్రి ఉండడం వైరల్ అయింది. తందూరి చికెన్, చికెన్ 65 లాంటి మాంసాహార వంటకాలకు దూరంగా ఉంటేనే మంచిదని ఆహార భద్రతా విభాగం సూచిస్తోంది. వంట చేసే పరిసరాల్లో ఎలాంటి శుభ్రత పాటించడం లేదని, దుర్గంధంతో కూడిన వంట గది పరిసరాలు, అపరిశుభ్రంగా వడ్డించే గిన్నెలు, వాటిపై కుప్పలు కుప్పలుగా బొద్దింకలు పారడం టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో బయటపడింది. అంతేకాకుండా ఆహార పదార్థాల నిల్వల్లోనూ కనీస నిబంధనలు పాటించడం లేదని నిర్ధారించారు. రోడ్డు పక్కన మిర్చీబండి, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ లాంటి వాటిల్లో కాచిన నూనెలోనే మళ్లీ మిర్చివేయడం జరుగుతుంది. నూనె రంగు కూడా నల్లగా మారుతుంది. ఇలాంటి నూనెతో చేసిన వంటకాలు ఆరోగ్యానికి ఎంత హానికారమో అందరికి తెలుసు.అయినా అలాంటి వాటినే తినడానికి ఇష్టపడుతున్నారు. ఫైవ్‌స్టార్ హోటల్, స్ట్రీట్‌ఫుడ్ స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో అక్కడక్కడా ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతోందని ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహిస్తున్న తనిఖీల్లో వెల్లడవుతున్న వాస్తవాలు. టీ పొడి, పాలు, పండ్లు, పప్పులు, సాస్‌లు, చక్కెరతో చేసే మిఠాయిలు, నూనె, కారంపొడి, బేకరీ ఉత్పత్తులు, నిల్వ తీపి పదార్థాలు, హోటళ్లలో తయారు చేసిన ఆహారాల వరకు కొన్ని స్టాల్స్‌లో నాణ్యత ప్రమాణాలు లోపించాయని తనిఖీలు స్పష్టం చేస్తున్నాయి. కొరవడిన ప్రమాణాలు సగటు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కల్తీ, నకిలీ ఆహార పదార్థాలను, మసాలా దినుసులను ఉపయోగించి వంటకాలు తయారుచేసే హోటళ్లు, రెస్టారెంట్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇలాంటి హోటళ్లు, రెస్టారెంట్లను సీజ్ చేస్తామని, అవసరం అనుకుంటే ఒకటి, రెండు హోటళ్లను సీజ్ చేసి చూపించే కఠినచర్యలు తీసుకోవాలి.అంతేకాకుండా నిరంతరం కల్తీపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. ●

# వృద్ధుల సంక్షేమానికి మరిన్ని చర్యలు అవసరం

**మోటె చిరంజీవి**

ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, న్యూక్లియర్ కుటుంబాల వైపు మళ్లడం వల్ల చాలా మంది వృద్ధులకు కుటుంబ సంరక్షణ లేకుండా పోయింది. కొన్ని కుటుంబాలకు బయటివారి సహాయం తీసుకోవడం తప్ప వేరే మార్గం ఉండదు. చాలామంది పిల్లలు తమ తల్లిదండ్రులైన వృద్ధులను నిర్లక్ష్యం చేయడం, విడిచిపెట్టడం వంటివి చేస్తారు. నానాటికీ పెరుగుతున్న వృద్ధుల జనాభాతో, వృద్ధాశ్రమాల ప్రాముఖ్యత ఈనాటి కంటే చాలా సందర్భోచితంగా ఉంది. వృద్ధాశ్రమాన్ని పదవీ విరమణ గృహం అని కూడా పిలుస్తారు. వృద్ధాశ్రమం ఉద్దేశ్యం వృద్ధులకు మద్దతు ఇవ్వడానికి, ఎవరూ లేని వారికి సురక్షితమైన స్వర్గధామం. కొంతమంది వృద్ధులు స్వచ్ఛందంగా వృద్ధా శ్రమంలోకి వెళుతుండగా, మరికొంత మంది ఆర్థిక, సామాజిక లేదా ఆరోగ్య సంబంధిత పరిస్థితుల కారణంగా, ఇతరులను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక వృద్ధాశ్రమాలకు వెళుతున్నారు. వృద్ధా శ్రమాలు ప్రైవేట్ యాజమాన్యం లేదా ప్రభుత్వం లేదా లాభాపేక్ష లేని సంస్థల చేత నిర్వహించబడతాయి. వృద్ధులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన నివాస స్థలాన్ని అందించడం, వారి శారీరక, మానసిక శ్రేయస్సును నిర్ధారించడం, స్నానం, వస్త్రధారణ మందుల నిర్వహణ వంటి రోజువారీ కార్యకలాపాలకు సహాయం చేయడం ద్వారా స్వయంప్రతిపత్తి భావాన్ని ప్రోత్సహించడం, దీర్ఘకాలిక అనారోగ్యాలు లేదా వైకల్యాలున్న వారికి వైద్య సంరక్షణ అందించడానికి, సామాజిక ఒంటరితనాన్ని నివారించడానికి, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి వినోద కార్యకలాపాలు, అందించడం వృద్ధులు కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు, ఆత్మవిశ్వాసం,స్వీయ విశ్వాసం భావాన్ని కలిగించడం, వృద్ధుల పట్లగౌరవాన్ని పెంపొందించే వాతావరణాన్ని సృష్టించడం చేస్తాయి. వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడానికి మొదటి ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవన శైలి. పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలుగాఉండేవి, అక్కడ పెద్దలను గౌరవించేవారు. చాలామంది యువకులు ఉద్యోగాల కోసం, తమ తల్లిదండ్రులను వదిలి విదేశాలకు వలస వెళ్తున్నారు. దీని ఫలితంగా వృద్ధులకు సాంగత్యం, సంరక్షణ లభించే వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయి. మారుతున్న జీవనశైలి, పెరిగిన జీవన కాలపు అంచనా, పెరుగుతున్న జీవనవ్యయం, సమాజంలో మారుతున్న మహిళల పాత్ర వంటి వివిధ కారణాల వల్ల ఇవి బాగా ప్రాచుర్యం పొందాయి. వృద్ధాశ్రమాలు సరైన పరిష్కారం కానప్పటికీ, వృద్ధులు సుఖంగా జీవించడానికి వారికి అవసరమైన సంరక్షణను పొందేందుకు అవి సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ ఏజింగ్ ప్రకారం అరవై దాటిన వారిని వృద్ధులుగా గుర్తిస్తున్నప్పటికీ, నేడు దేశంలోని 140 కోట్ల జనాభాలో వృద్ధుల జనాభా 10 శాతానికి పైగా ఉన్నారు. 2036 నాటికి 15 శాతానికి అనగా సుమారు 22.7 కోట్లు పెరుగుతుందని అంచనా. 2050 నాటికి 20.8 శాతానికి అనగా సుమారు 34.7 కోట్లు రెండింతలు పెరుగుతుందని అంచనా.మనదేశం ఉమ్మడి కుటుంబ సంప్రదాయాలు విచ్ఛిన్నమై, సంస్థాగత



సంరక్షణ మౌలిక సదుపాయాలు కూడా లేని సమయంలో వృద్ధాప్య జనాభా పెరుగుదలను ఎదుర్కోవాల్సి వచ్చింది.ఈ నేపథ్యంలో వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హెల్ప్‌ఏజ్ ఇండియా నివేదిక ప్రకారం 2026 నాటికి దేశంలో వృద్ధుల సంఖ్య17 కోట్లకు పైగానే పెరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో వారి పట్ల ప్రభుత్వాలుసరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతీయ సమాజం మెరుగైన భవిష్యత్తు దిశగా ప్రయాణించాలంటే వృద్ధులను వదిలించుకోవాలన్న ఆలోచనల్ని వీడాలి. పెద్ద వయస్కుల అపార అనుభవాన్ని సమాజహితానికి ఉపయోగించుకోవాలన్న విజ్ఞతతో వ్యవహరించాలి. వృద్ధాప్యంలో వినికిడిలోపం, కంటిశుక్లం, వక్రీభవన లోపాలు, వెన్ను, మెడనొప్పి, ఆస్టియో ఆర్థరైటిస్, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, డిప్రెషన్, దంతసమస్యలు, జీర్ణకోశం, మోకాళ్ళ, కీళ్ళ నొప్పులు, బిపి, షుగర్, డిమెన్షియావంటివి వృద్ధులలో కనిపించే అతి సాధారణ రుగ్మతలు. కానీ ఆరోగ్యకరమైన జీవనశైలితో ఈ సమస్యలను, పరిస్థితులను నివారించవచ్చు. ధైర్యం, గట్టి సంకల్పం వున్నవారు యోగ, నడక,వ్యాయామం చేస్తూ ఉత్సాహంగానే వుంటారు. అటువంటి వాతావరణాన్ని కుటుంబ సభ్యులే కల్పించాలి. అర్థవంతమైన సామాజిక సంబంధాలే వృద్ధుల ఆరోగ్యం, శ్రేయస్సుపై తీవ్రప్రభావం చూపుతాయి.అందుకే వృద్ధులఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడంతో పాటు,కుటుంబ సభ్యులు వారి పట్ల ప్రేమగా వ్యవహరించాలి. వృద్ధాశ్రమాలు మన సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయి.వృద్ధాశ్రమంలో అందరూ వారి వయస్సువారు ఉండటం వల్ల వారు మాట్లాడుకోవడానికి, వారి ఆలోచనలు పంచుకోవడానికి, ఒంటరి తనం పోవడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయి. కొంత మంది పెద్దలు వారి పిల్లలను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక వృద్ధాశ్రమాలకు వెళితే, మరి కొంతమంది ఇంట్లో పోరు భరించక ఆశ్రమాలకు వెళుతున్నారు.ఈ వృద్ధాశ్రమాలలో అత్యవసర వ్యవస్థలు వంటి ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. వైద్యులు జనాభాలోని కొన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండరు. అన్ని వృద్ధాశ్రమాలు ఒకే విధమైన సంరక్షణను అందించవు. అందించిన సేవలు చాలా మారవచ్చు. కొన్ని వృద్ధాశ్రమాలు డబ్బులు తీసుకుని వారికి సేవలు చేస్తే ,మరి కొన్ని వృద్ధాశ్రమాలు ఎటువంటి డబ్బులు తీసుకోకుండా వారి సేవలను అందిస్తున్నాయి. సమాజంలోని ప్రతి ఒక్కరం కొన్ని పనులను చేపట్టడం ద్వారా వృద్ధులకు సహాయం చేయవచ్చు. ఇంటి పనుల వంటి రోజువారీ పనులలో వారికి సహాయం చేయండి. రెగ్యులర్ చెక్ అప్‌లను చేయించడమే కాకుండా సకాలంలో మందులు అందించాలి.వారి ఆరోగ్య అవసరాలను అర్థంచేసుకోవాలి. వారు చెబుతున్న కథలు,అనుభవాలు పంచుకోనివ్వండి. కుటుంబ సమావేశాలు, ఈవెంట్‌లు లేదా చిన్న పర్యటనలలో వారిని చేర్చండి. ఎప్పుడూ వారి పట్ల గౌరవం, సహనం చూపండి. అవసరమైతే, వారి ఆర్థిక నిర్వహణలో వారికి సహాయం చేయండి లేదా వారికి ఆర్థికంగా మద్దతు ఇవ్వండి. సాధారణ వయస్సు సంబంధిత సమస్యలు వారికి మెరుగైన సహాయం చేయడానికి పరిష్కారాల గురించి తెలుసుకోండి. వృద్ధులను మనం బాగా చూసుకుంటే అప్పుడే వృద్ధాశ్రమాలు తగ్గి వారు ఇంట్లోనే హాయిగా జీవిస్తారు. కష్టపడి పెంచి పోషించినటువంటి తల్లిదండ్రులను ఇష్టంగా పోషిద్దాం. మన ఇంట్లో వున్న వృద్ధులను వారికి నచ్చినట్టు ఇష్టంగా, స్వేచ్ఛగా , బతకనిద్దాం. వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని భవిష్యత్తు తరాలకు ఆదర్శం అవుదాం. ●

# ప్రజావాక్కు



### కల్తీమయం

నేడు ఏదిచూసినా కల్తీమయమే.శీతలపానీయాలు, పచ్చళ్లు,పాలు,నీళ్లు, నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు,ఆహారపదార్థాలు, అన్నిటిలోను కల్తీయే. ముఖ్యంగా మనంతినే వివిధ పదార్థాలలో కల్తీ బాగా జరుగుతుంది. అధిక లాభాలకు ఆశపడి ప్రజల ఆరోగ్యానికిహాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు.కొన్నిచోట్ల తక్కువధరకే టిఫిన్లు, ఆహారం లభిస్తుండడంతో వాటిని తిని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొన్ని పేరున్న హోటళ్లు, రెస్టారెంట్‌లు సైతంఆహారం కల్తీ చేస్తుండడం శోచనీయం. కాబట్టి ప్రజలు కల్తీ బారినపడకుండా జాగురూకతతో ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ఉనికి కోసమే పోరాటాలు

తండ్రి కోరాడని శ్రీరాముడు రాజ్యాన్ని వదులుకుని అడవికి వెళ్లాడు.సత్యంకోసం హరిశ్చంద్రుడు సర్వం కోల్పోయి బికారిగామారాడు. కర్ణుడు కవచకుండలాలను దానం చేసిప్రాణాలు పోగొట్టుకున్నాడు. దేశ స్వాతంత్ర్యం కోసం మహానుభావులు ఎందరోఆస్తిపాస్తులను,ఆప్తులను చివరికి తాను ప్రాణాలను కూడాపోగొట్టుకున్నారు. తమ త్యాగ గుణంతో ఎందరిహృదయాలనో గెలుచుకున్నారు. శాశ్వత కీర్తిని గడించారు. వీరిలానే ప్రతి ఒక్కరు స్వార్థం వీడి పది మంది మేలు కోసం సమాజహితం కోసం పాటుపడాలి. దేశం మనకేం ఇచ్చింది అని కాకుండా దేశానికి మన మేమి ఇస్తున్నాం అనిఆలోచించాలి.అవసరమైతే త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పెరుగుతున్న కల్తీని అరికట్టలేమా?

రాష్ట్రంలో కల్తీ ఆహారం వల్ల ఇటీవల కొందరు మృతి చెందడం దురదృష్టకరం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యే ఉడకబెట్టని గుడ్లతో చేసే మయోనిజ్ తయారీ, నిల్వ, అమ్మకాలపై ఏడాది పాటు నిషేధం విధించింది. ప్రజారోగ్యాన్ని దృష్టిలోఉంచుకుని ప్రభుత్వాలు కల్తీ ఆహారంపై మరింత కఠినంగా వ్యవహరించాలి. పౌష్టికాహారం ప్రాముఖ్యత గూర్చివిస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. స్ట్రీట్‌ఫుడ్‌పై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి.

-ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్ధిపేట జిల్లా

### పథకాల దుర్వినియోగం సరికాదు

ఒక పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అంటే చాల గొప్ప విషయం మనం ఇంతకు ముందే ప్రధానమంత్రి జన్ ధన్ యోజన విజయాలు చూసిఉన్నాం. ఏదేశం అయిన ఆర్థికాభివృద్ధి సాధించడానికి పరిపూర్ణ ఆరోగ్యం సమకూర్చుకోవడం ముఖ్యం. అయితే 2014 ముందు 39 శాతం ఉన్న స్వచ్ఛత 2014 తరవాత ప్రజా భాగస్వామ్యం పౌరుల బాధ్యతాయుత వైఖరి మూలంగానే ఇవ్వాళ 93 శాతం మంది మహిళలు డిగ్నిటీ ఆఫ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. నేడు భారత దేశంలో ఈ పది సంవత్సరాలలో 11.5 కోట్ల సౌచాల యాలు నిర్మాణం చేసిఇవ్వాళ ఓడీఫ్ నుండిఓడీఫ్ ప్లేస్‌వరకు ప్రయాణం సాగుతోంది.ఈప్రయాణంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో మూడో లక్ష్యంఅయిన అందరికి ఆరోగ్యం,ఐదవ లక్ష్యం అయిన జెండర్ సమానత్వంను సాధించే వైపుగా ప్రయాణం చేస్తున్నది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 6వ లక్ష్యంలో శుభ్రత కూడా చేకూరుతుంది.ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో చేపట్టడంతోసంపద చేకూరుతుందని ప్రపంచబ్యాంకు నివేదిక తేటతెల్లం చేస్తుంది.

-భారత అవినాష్, జనగామ

### రైలు ప్రమాదాలను నివారించాలి

భారత దేశంలో మానవ వాణిజ్యానికి సంబంధించిన రవాణా రైలు ద్వారానే జరుగుతుంది. ఈ మధ్య కాలంలో రైలు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో ఎక్కువగా ప్రాణ ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిరంతరపర్యవేక్షిస్తూ అక్కడక్కడా మరమ్మతులు చేస్తూ ముందుకు పోవాలని కోరుతూ గతంలో జరిగిన ప్రమాదాల్లాంటివి పునరావృతం కాకుండా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికా వార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు.ఈజాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంత మంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడునిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగుచూస్తున్నాయి.ప్రభుత్వం ఇటువంటి వారిని సస్పెన్షన్లతో సరిపెట్టక ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేయాలి.

-జి.ఎన్.రాజేష్, ఏలూరుజిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'మహా' సంగ్రామానికి పార్టీలు రెడీ



**మహారాష్ట్రలో మొత్తం 4136 మంది అభ్యర్థులు పోటీ, బరిలో 2086 మంది స్వతంత్రులే**

**జార్ఖండ్‌లో రెండోవిడత పోలింగ్‌కు 528 మంది పోటీ, రెండు రాష్ట్రాల్లోను బరిలో దిగ్గజాలు, మహామహులు**

**ముంబయి, నవంబరు 19:** దేశ ఆర్థికరాజధాని ముంబయిగా ఉన్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్ని కలంటే దేశవ్యాప్తంగా అందరికీ ఆసక్తి కలిగించే అంశమే. దీనికితోడు మహారాష్ట్రలో నెలకొన్న ఐదేళ్ల రాజకీయ పరిణామాలతో ఏపార్టీ ప్రభుత్వం అధి కారంలోకి వస్తుందో అన్న ఉత్కంఠ సహజంగానే అన్నివర్గాల్లోను పెరిగింది. బుధవారం ఒకేరోజు అన్ని నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహించ నున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించిన తర్వాత పోలింగ్‌కోసం ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేసారు.మహాయుతి, మహావికాస్ అఘాడి ఈ రెండుకూటములు ఒకరిపై ఒకరు పోటాపోటీ ప్రచారం చేసుకున్నారు. ఎన్నికల బరిలో మొత్తం 4136 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో 2086మంది స్వతంత్ర అభ్యర్థులే ఉన్నారు. బిజెపి 149 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుంటే, షిండే శివసేన 81స్థానాలు, అజిత్ పవార్ ఎన్సీపీ 59 నియోజకవర్గాల్లో పోటీ చేస్తోంది. ఇక మహావికాస్ అఘాడిపరంగా అయితే శివసేన థాకరే వర్గం 95 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ101 స్థానాల్లోను, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీ 86మంది అభ్యర్థులను రంగంలోకి దించింది. ఇక చిన్నపార్టీలు అయిన బహుజన్ సమాజ్ పార్టీ, మజ్లిస్ పార్టీలు కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. బిఎస్‌పి మొత్తం 237 మంది అభ్యర్థులను పోటీకి దింపితే మజ్లిస్‌పార్టీ 17 స్థానాల్లో పోటీచేస్తోంది. మొత్తం 288మంది సభ్యులున్న అసెంబ్లీ ఎన్నికలు ఈసారి అన్ని పార్టీలకు అగ్నిపరీక్షగా మారాయి. మొత్తం 96 మిలియన్ల మంది అర్హులైన ఓటర్లు తమతమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 4.97 కోట్లమంది పురుషులు, 4.66 కోట్లమంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే 1.85 కోట్ల మంది యువ ఓటర్లు ఉన్నారు. 20.93 లక్షల మంది మొదటిసారి ఓటు హక్కు వినియోగం చుకుంటున్న వారుకూడా ఉన్నారు. అలాగే జార్ఖండ్‌లో కూడా రెండో విడతలో మొత్తం 38 నియోజకవర్గాలకు బుధవారమే పోలింగ్‌జరుగుతోంది. జార్ఖండ్ ముక్తిమోర్చా ఆధ్వర్యంలోని ఇండియా బ్లాక్, బిజెపి అధ్య ర్యంలోని ఎన్డీయే కూటములు ఇంటింటికి వెళ్లి ప్రచారంకూడా చేసాయి. రెండో విడత పోలింగ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో పాటు మాజీ సీఎం బాబులాల్ మరాండీ, రవీంద్రనాథ్ మహతోలు పోటీలో ఉన్నారు. దుమ్కినుంచి బేబిదేవి దీపికా పాండే కాంగ్రెస్ తరపున మహాగామ, జామతారానుంచి సీతా సోరెన్, గాండే నియోజకవర్గంనుంచి హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్‌లు పోటీలో ఉన్నారు. అలాగే దుంకానుంచే మరో కీలక నేత బసంత్‌సోరెన్ పోటీలో ఉన్నారు. మొత్తం 528 మంది అభ్య ర్థులు పోటీ చేస్తున్నారు. 55 మంది మహిళలు, ఒక థర్డ్‌జెండర్ కూడా పోటీ చేస్తున్నట్లు ఎన్నికల అధికారులు ప్రక టించారు. మొత్తం 1.23 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునున్నారు. వీరిలో 60.79 లక్షలమంది మహి ళలు ఉన్నారు. మొత్తం 14వే లకుపైగా పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటుచేసారు. మొత్తం 81నియోజకవర్గాలకు మహారాష్ట్ర ఓట్లలెక్కింపు తోపాటే 23వ తేదీ ఫలితాలను ప్రకటిస్తారు. ఇకకేంద్ర సమా చారశాఖ బ్యూరో ఓటర్ అవ గాహన వ్యాన్‌ను ఏర్పాటు చేసింది. మొత్తం 15జిల్లాల్లో ఈ వాహనం పర్యటిం చింది. ఎన్నికల విధానాలు, నిబంధనలు, పోలింగ్ కేంద్రాల ప్రాంతాలు, ఎన్నికల నియమావళి వంటి వాటిని ప్రచారంచేస్తూ ఈ వాహనం తిరి గింది. కేంద్ర ఎన్నికల సంఘం మొదటి దశలో బృహన్ ముంబయి మున్సిపల్ కమి షనర్‌ను జిల్లా ఎన్నికల అధికారిగా రెండుజిల్లాల కు నియమించింది. ఇక నేషనల్ రెస్టారెంట్ అసో సియేషన్ ఆఫ్ ఇండియా అయితే పోలింగ్‌రోజున ఓటర్లకు 20శాతం డిస్కౌంట్ ప్రకటించింది. ఎంపికచేసిన ఆహార తినుబండారాల స్టాల్లో ఈడిస్కౌంట్ లభిస్తుంది. రెండురాష్ట్రాలను ప్రతి ష్ఠాత్మకంగా తీసుకున్న బిజెపి పరంగా స్టార్ క్యాంపెయినర్లు ప్రధానినరేంద్రమోడీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డాలు విస్తృత ప్రచారంచేస్తే కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్‌గాంధీతోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ సోదరి ప్రియాంక గాంధీలు జార్ఖండ్, మహా రాష్ట్రల్లో విస్తృత ప్రచారం చేసారు. 20వతేదీతో రెండు రాష్ట్రాల్లోను పోలింగ్ పూర్తవుతుంది. 23వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుం దని ఎన్నికల సంఘం వెల్లడించిన సంగతి తెలిసిందే.

## కాలుష్య నివారణకు కృత్రిమ వర్షమే పరిష్కారం



### ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్

**న్యూఢిల్లీ, నవంబరు 19:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతోంది. దట్టమైన పొగమంచు కారణంగా గాలి నాణ్యత క్షీణిస్తుంది. ఈ క్రమంలోనే వాయు కాలుష్య స్థాయులను ఎదుర్కొనేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్ కోరారు. ఈ మేరకు ఆయన కేంద్రానికి ఓ లేఖ రాసినట్లు వెల్లడించారు. ఉత్తర భారతదేశానికి పొగమంచు కప్పేస్తుంది. దీని నుంచి విముక్తికి కృత్రిమవర్షమే ఏకైక పరిష్కారం. ఇది మెడికల్ ఎమర్జెన్సీ ప్రధాని మోడీ జోక్యం చేసుకోవడం నైతిక బాధ్యత. కాలుష్య నియంత్రణకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. కృత్రిమ వర్షంపై కేంద్రానికి గత మూడు నెలలుగా లేఖలు రాస్తున్నాను. కానీ వారు పట్టించుకోవడం లేదు. కృత్రిమ వర్షంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి అత్యవసర సమావేశం ఏర్పాటుచేయాలి. చర్యలు తీసుకోలేకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాలి అని రాయ్ పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీ నగరాన్ని మంగవారం కూడా పొగమంచు కమ్మేసింది. దీంతో సగటు గాలి నాణ్యతా సూచీ 494కు పడిపోయింది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వరుసగా రెండోరోజు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకపలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఆలస్యంగా నడుస్తుండగా మరికొన్ని రద్దయ్యాయి. ప్రయాణికులు తమ ప్రయాణాలకు అదనపు సమయం కేటాయించుకోవాలని ఎయిర్‌లైన్స్ అడ్వైయిజరీలను జారీ చేస్తున్నాయి.

## అణ్వాయుధాల వినియోగం సరళతరం ఫైల్‌పై పుతిన్ సంతకం



**మాస్కో, నవంబరు 19:** ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ మొదలుపెట్టి వెయ్యి రోజులు పూ ర్తయిన వేళ కీలక పరిణమాం చోటుచేసుకుంది. అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళతరం చేసే కీలక ఫైల్‌పై రష్యా అధ్యక్షుడు పుతిన్ సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే.. దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు. తాము అందించే దీర్ఘశ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపైకి ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అను మతించిన వేళ పుతిన్ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. రష్యాపై దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికి పశ్చిమ దేశాలు ఆమోదం తెలి పితే.. నాటో, అమెరికా, ఐరోపా దేశాలు నేరుగా యుద్ధంలో పాల్గొన్నట్లే భావిస్తామని రష్యా అధ్యక్షుడు పుతిన్ కొన్ని రోజుల క్రితం పేర్కొన్నారు. నాటో సైనిక, సాయుధ సంపత్తిని లక్ష్యంగా చేసుకొని తాము కూడా దాడులు చేస్తా మని హెచ్చరించారు. ఇందుకోసం విభిన్నమైన వ్యూహాలను సిద్ధం చేసుకున్నామన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే తన అణు విధానానికి సవ రణలు చేసిన రష్యా తాజాగా దానిని మరింత సరళతరం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఒకవేళ పశ్చిమదేశాలు నేరుగా దాడి చేస్తే అణ్వాయుధాలు వాడటానికి వీలుగా నిబంధనలు సవ రించినట్లు సమాచారం.

# ఇరాన్ అణు పరికరాల సరఫరా కేంద్రంపై దాడి

### ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో నెతన్యాహు వెల్లడి




**టెల్‌అవీవ్, నవంబరు 19:** ఇరాన్ అణు కార్యక్ర మంలో భాగంగా కీలక పరికరాలు తయారుచేసే స్థావరాలపై తాము అక్టోబరులోనే దాడి చేసినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు అంగీ కరించారు. ఈ విషయాన్ని ఆయన దేశ పార్ల మెంట్‌లో వెల్లడించారు. తాము వాటిని ధ్వంసం చేసినా.. ఇజ్రాయెల్ అణు కార్యక్రమం ఆగలేదని ఆయన పేర్కొన్నారు. ఇక ఏప్రిల్‌లో తాము చేసిన దాడిలో టెహ్రాన్ చుట్టూ మోహరించిన మూడు ఎస్-300 బ్యాటరీలను ధ్వంసం చేశామని నెతన్యాహు తెలిపారు. మరో మూడు బ్యాటరీలు ఆ దేశం వద్ద మిగిలి ఉండగా.. అక్టోబరులో చేసిన దాడిలో వాటిని కూడా ధ్వంసం చేశామన్నారు. అదే సమయంలో క్షిపణుల్లో వాడే ఘన ఇంధన తయారీ కేంద్రాన్ని కూడా పేల్చేశామన్నారు. వీటికి ఇరాన్ ప్రతిదాడులు చేస్తుందని అంచనా వేసి అవసరమైన ప్రతిస్పందనను ఇజ్రాయెల్ సిద్ధం చేసింది. 'ఇరాన్ అణు కార్యక్రమాన్ని పట్టించుకోకపోతే.. మిగిలిన సమస్యలు మొత్తం పునరా వృతం అవుతాయి. ఇరాన్ ముసుగు సంస్థలు మరోసారి బలోపేతమై.. ఇజ్రాయెల్‌పై దాడులకు దిగుతాయి' అని నెతన్యాహు పేర్కొ న్నారు. అందుకే ఇరాన్ అణుసామర్థ్యాన్ని సంతరించుకోకుండా చూడటం చాలా ముఖ్యమని చెప్పారు.

**డొనాల్డ్ ట్రంప్ వచ్చాక చూస్తాం: నెతన్యాహు**

వాషింగ్టన్‌లో అధికారంలోకి వచ్చే కొత్త ప్రభుత్వంతో కలిసి.. ఇరాన్ అణుస్థావరాలు, ఇతర ముప్పుపై దాడి చేసే సామర్థ్యాలను పరీక్షిస్తామని నెతన్యాహు వెల్లడించారు. ఏ రకంగా దాడులు చేస్తాం, మా విధానం ఏమిటీ అనేది ఇప్పుడే బహిర్గతం చేయమని.. కొత్త అధ్యక్షుడు ఆఫీసులోకి వచ్చేందుకు ఇంకా సమయం ఉందన్నారు. బైడెన్ పాలన చివరి రోజుల్లో అమెరికా నుంచి వచ్చే సూచనలన్నీ పాటిస్తామని కచ్చితంగా చెప్పలేమని వెల్లడించారు. బైడెన్ కార్యవర్గం చాలాసార్లు షరతులు విధిం చిందని నెతన్యాహు గుర్తుకు తెచ్చుకున్నారు. 'గాజాలోకి వెళ్లొద్దన్నారు. ఖాన్ యూనిస్‌పై అడుగు పెట్టొద్దన్నారు. ఇలానే రఫాపై దాడు లను తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకవేళ అమెరికా మాటను కాదని వెళితే ఒంటరిగా పోరాడాల్సి ఉంటుందని బైడెన్ చెప్పారు. కీలక ఆయుధాల సరఫరాను ఆపుతామని కూడా హెచ్చరించారు. అన్నంత పని చేశారు' అని నెతన్యాహు అసం తృప్తిని వ్యక్తం చేశారు. తామే సొంతంగా పోరా డతామని అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్‌కు వెల్లడించినట్లు కూడా చెప్పారు.

## బాల్టిక్ సముద్రంలో దెబ్బతిన్న ఇంటర్నెట్ ఆప్టిక్ కేబుళ్లు



**విల్నియస్, నవంబరు 19:** బాల్టిక్ సముద్ర గర్భంలో రెండు కీలక ఇంటర్నెట్ కేబుళ్లు దెబ్బ తిన్నాయి. ఈ విషయాన్ని స్థానిక టెలికమ్యూ నికేషన్స్ కంపెనీలు గుర్తించాయి. రష్యా దళాలు ఈ పనికి పాల్పడి ఉంటాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.లిథువేనియా-స్వీడన్ మధ్య సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ ఆదివారం దెబ్బ తిన్నది. ఈ విషయాన్ని టెలియా లిథువేనియా సంస్థ వెల్లడించింది. ఈ తీగ తెలిపోవడంతో ఇంటర్నెట్ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించింది. 'ఈ అంతరాయం పరికరాలు పాడైపోవడంతో ఏర్పడింది కాదు. కేబుల్ దెబ్బ తినడం వల్ల తలెత్తింది' అని కంపెనీ ప్రతినిధి పేర్కొన్నారు. ఇక ఫిన్లాండ్-జర్మనీ మధ్య ఇంటర్నెట్ కేబుల్ కూడా దెబ్బతిన్నది. ఫిన్లాం డ్‌కు చెందిన సినియా సంస్థ ఈ విషయాన్ని సోమవారం ధ్రువీకరించింది. ఈ ఘటనపై తాము దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది. నష్టం తీవ్రతను మాత్రం చెప్పలేకపోయింది. తమ దేశంనుంచి మధ్య ఐరోపా ప్రాంతాన్ని అనుసం ధానించే ఏకైక కేబుల్ అదేనని పేర్కొంది. ఫిన్లాండ్, స్వీడన్‌లు యుద్ధం వేళ పౌరులు తమను తాము ఎలా కాపాడుకోవాలి అంటూ లక్షల కొద్దీ బుక్‌లెట్లను ముద్రించి పంపిణీ చేసిన వేళే ఈ ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. ఈ రెండు దేశాలు రెండేళ్ల క్రితం నాటో కూట మిలో సభ్యత్వం తీసుకొన్నాయి. తాజాగా దెబ్బతిన్న రెండు కేబుళ్ల మధ్య 60-65 మైళ్ల దూరం ఉంటుంది. సముద్ర గర్భ కేబుళ్లు ఉన్న ప్రదేశాల్లో రష్యా దళాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఇటీవలే అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. ఉక్రెయిన్‌తో యుద్ధం తీవ్రమైన వేళ మాస్కో దళాలు వీటిని దెబ్బతీయడానికి మరింత తీవ్రంగా ప్రయత్నిస్తాయని అనుమానం వ్యక్తం చేసింది.



## దట్టమైన మంచుతో స్కూలు బస్సుకు ప్రమాదం పది మంది విద్యార్థులకు తీవ్రగాయాలు

**ముజఫర్‌నగర్(యుపి), నవంబరు 19:** దట్టమైన మంచుకావడంతో ఎదురుగా వస్తున్న వాహ నాలు కనిపించక స్కూలు బస్సు ఒకటి ప్రమా దానికి లోనయింది. యుపిలోని ముజఫరా నగర్‌లో ఛాజ్‌పూర్; రాజ్‌పూర్‌రోడ్డుపై జరిగిన ఈ ప్రమాదంలో కనీసం పది మంది విద్యార్థు లకు తీవ్ర గాయాలయ్యాయి. కంథాలాలోని గాయత్రి స్కూలునుంచి విద్యార్థులను ఈ బస్సు తీసుకుని వస్తున్నట్లు సర్కిల్ అధికారి సంత్‌ప్రసాద్ ఉపాధ్యాయ్ వెల్లడించారు. పోలీసులు లోడర్‌ను సీజ్‌చేసి డ్రైవర్‌నుకూడా అరెస్టు చేసారు. గాయపడిన విద్యార్థులను బుధానా లోని పిహెచ్‌సికి తరలించారు. ఆ తర్వాత ఆరుగురిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇం దుకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ అధికారి తెలిపారు.

# ఓటర్లకు సొమ్ములు పంపిణీచేస్తున్న బిజెపినేత

## బివిఎ అభ్యర్థి ఫిర్యాదుతో ఎన్నికల సంఘం కేసునమోదు



**ముంబయి, నవంబరు 19:** మహారాష్ట్ర ఎన్నికలకు ఒకరోజు ముందు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్‌తావ్డే ఓటర్లకు డబ్బులు పంపిణ చేస్తున్నారన్న ఫిర్యాదులు అందాయి. ప్రత్యర్థి బహుజన్ వికాస్ అగాఢి(బివిఎ) అభ్యర్థి తావ్డే ఓటర్లకు సొమ్ములు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. బివిఎనేత హితేంద్ర ఠాకూర్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో డబ్బులు పంపిణీ తావ్డే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులుచేసారు. దీనితో ఎన్నికల సంఘం ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కొందరు బిజెపి నాయకులే తనకు సమాచారం ఇచ్చారని, వినోద్ తావ్డే విరార్‌కు వచ్చి ఐదు కోట్ల రూపాయలు ఓటర్లకు పంపిణీచేస్తున్నట్లు సమాచారం ఇచ్చారని తెలిపారు. తావ్డే లాంటి జాతీయ నాయకుడు ఇలా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం నేరమని అందువల్లనే తాను ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. బివిఎ ఎమ్మెల్యే మాట్లా డుతూ తావ్డే బసచేసిన హోటల్‌లో సిసిటివి కెమేరాలను కూడా బంద్ చేసారన్నారు. వాసాయి, విరార్, ముంబయిలలో తావ్‌డే ఓటర్లకు సొమ్ములు పంపిణీచేస్తుండగా పట్టుబడి నట్లు తెలిపారు. అలాగే హోటల్‌లో ఐదు కోట్ల నగదు కూడా లభించిందని చెప్పాడు. అయితే తావ్డే ఈ ఆరోపణలను ఖండించారు. ఎంవిఎ ఇదొక పబ్లిసిటీ స్టంట్‌గా చేస్తోందని, ఓటమి భయం పట్టుకుందని బిజెపి నేతలు ఆరోపించారు. బివిఎ పార్టీ కార్యకర్తలు తావ్డేను హోటల్ వద్ద చుట్టుముటిన విడియోలు నెట్టింట హల్‌చల్ చేసాయి.

## స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీకి నేతల ఘననివాళి



**న్యూఢిల్లీ, నవంబరు 19:**మాజీ ప్రధాని దివంగత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అగ్రనేతలం దరూ ఘననివాళుల ర్పించారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ నివాళు లర్పించారు. ఢిల్లీలోనిశక్తి స్థల్‌లో ఉన్న ఇందిరాగాంధీ సమాధివద్ద పుష్పాం జలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈసం దర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫోటోలను ఎక్స్‌వేదికగా షేర్‌చేసారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపిస్తాయంటూ రాహుల్ తనపోస్ట్‌లో పేర్కొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ఠారెత్తిస్తున్న ఉల్లి



**ముంబయి,నవంబరు 19:** ముంబయి మార్కెట్‌లో ఉల్లి ధరలు ఠారెత్తిస్తున్నాయి. హైదరాబాద్‌లో కాస్త అదుపులోనే ఉన్నా ఢిల్లీలాంటి నగరాల్లో కిలో ఉల్లి దాదాపు రూ.100 పలుకుతోంది. దీంతో పలువురు హోటల్ నిర్వాహకులు సలాడ్‌లో ఉల్లికి బదులుగా దోసకాయ, ముల్లంగి ముక్కలను వాడుతున్నారు. ఉల్లి ధరల పెరుగుదలకు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు దగ్గరి సంబంధాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో ఉల్లి సాగు చేస్తున్న రాష్ట్రాల్లో మహారాష్ట్రది అగ్రస్థానం. ఇక్కడి నుంచి విదేశాలకు లక్షలాది టన్నులు ఎగుమతి అవుతుంటాయి. మనదేశంలో ఉల్లి ధరలు పెరిగితే ఎగుమతులపై కేంద్రం పరిమితులు విధిస్తుంది. దీంతో స్వదేశంలో ధరలు కొంత వరకు తగ్గుముఖం పడుతుంటాయి. కానీ మహారాష్ట్రలో ఎన్నికల నేపథ్యంలో ఆ సాహసం చేసేందుకు కేంద్రం ముందుకు రావడం లేదు. దీనికి ఎన్డీయే గత అనుభవాలు కారణమే. ఉల్లి ధరల పెరుగుదలకు ఎగుమతులపై పరిమితులు విధించకపోవడం ఒక కారణమైతే తగినంత ఉత్పత్తి లేకపోవడం మరో కారణం. రబీ సీజన్‌లో మధ్య భారతంలో తగినంత వర్షపాతం లేకపోవడం వల్ల ఈ యేడాది దిగుబడి భారీగా తగ్గింది. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్‌లో పండిన పంట ఇంకా మార్కెట్‌లోకి రాలేదు. ఫలితంగా ఉత్పత్తి, వినియోగం మధ్య అంతరం బాగా పెరిగి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గతఏడాది రబీ సీజన్‌లో నాసిక్‌లోని లసల్‌గావ్ హోల్‌సేల్‌మార్కెట్‌కు సుమారు 1,000 టన్నుల ఉల్లి వస్తే ఈ యేడాది కేవలం 200 నుంచి 250 టన్నులు మాత్రమే వచ్చింది. దీనినిబట్టి ఉత్పత్తిఎంతమేర తగ్గిందో అంచనా వేయవచ్చు. ఉల్లిధరల ప్రభావం మహారాష్ట్ర ఎన్నికలపై ఉంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు.1998లో బిజెపి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూసేందుకు కారణం కూడా ఉల్లిధరలే. ఇదేతరహా పరిస్థితులు ఇటీవల లోక్‌సభ ఎన్నికలకు ముందు కూడా కనిపించాయి.

## కుకీ మిలిటెంట్లపై సామూహిక నిరంతర ఆపరేషన్

### సిఎం సమీక్షలో ఎమ్మెల్యేల డిమాండ్



**ఇంఫాల్, నవంబరు 19:** మణిపూర్‌లో తీవ్రతరం అయిన ఉద్రిక్తతలు, హింస కారణంగా ముఖ్య మంత్రి బీరేన్‌సింగ్ ఏర్పాటుచేసినసమావేశానికి ఎన్డీయే ఎమ్మెల్యేలు కొందరు హాజరయ్యారు. కుకీ మిలిటెంట్లపై సామూహిక ఆపరేషన్‌లు నిర్వహించాలని ప్రధానంగా ఎమ్మెల్యేలు డిమాండ్‌చేసారు. ముఖ్యమంత్రి వ్యక్తిగత నివాసం, మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలపై దాడులుచేయడాన్ని తీవ్రంగా పరిగణించాలని, అధ్వాన్నంగా మారిన మణిపూర్‌పరిస్థితులను అదుపుచేయాలని వారు సీఎంపై ఒత్తిడిపెం చారు. ఇటీవల ఆరుగురు పౌరుల మరణాలకు కుకీ మిలిటెంట్లదే బాధ్యత అని వారన్నారు. జిరిబామ్‌జిల్లాలో గతవారంలో జరిగిన ఈసం ఘటన జాతి యావత్తును కలవరపరిచిందని వారు ఆందోళన వ్యక్తంచేసారు. కుకి మిలిటెంట్ గ్రూప్ ఈ హత్యలకు బాధ్యత అని అంతేకా కుండా కుకీ మిలిటెంట్ గ్రూప్‌ను చట్టవ్యతిరేక సంస్థగా ప్రకటించాలని కోరారు. ఆస్తుల విధ్వంసం, లూటీలు ప్రజాస్వామ్య వ్యతిరేకమని వారన్నారు. న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేసారు. హైపవర్ కమిటీ నివేదికలు సిఫారసులతో తక్షణ చర్యలు అమలుచేయాని ఎమ్మెల్యేలు డిమాండ్‌చేసారు. ఆరుపోలీస్ స్టేషన్లపరిధిలోఅమలుచేసిన ఆఫ్‌స్పా చట్టం అమలుతీరును తరచూ సమీక్షించాలని వారు కేంద్రానికి విజ్ఞప్తిచేసారు. నిర్దిష్టమైన వ్యవధిలోపు ఈ తీర్మానాలు అమలుకు రాకపోతే ఎన్డీయే ఎమ్మెల్యేలు తదుపరి కార్యాచరణ షురూచేస్తామని రాష్ట్రప్రజల అభిప్రాయంతో ముందుకువెళతామని వారన్నారు. 60 మంది సభ్యులున్నమణిపూర్ అసెంబ్లీలో ఎన్డీయేకు 46 మంది ఎమ్మెల్యేలున్నారు. మేఘాలయ సీఎం సంగ్మా పార్టీ ఎన్పీపి ఇటీవలే బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకుంది. సిఎంతోపాటు మొత్తం 27 మంది ఎమ్మెల్యేలు ఈసమావేశంలో పాల్గొనగా 11 మంది ఎమ్మెల్యేలు హాజరుకాలేదు. ఏడుగురు లిఖిత పూర్వ కంగాను, ఫోన్ ద్వారాను తాము హాజరు కాలేమని వివరించారని సీఎం కార్యాలయం వెల్లడించింది. మణిపూర్‌లో నెలకొన్న పరిస్థి తులపై ఎమ్మెల్యేలతో చర్చించేందుకుగాను సీఎం బీరేన్‌సింగ్ తక్షణమే అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేసారు. మొత్తం 26 మంది హాజరు కాగా నలుగురు ఎన్పీపీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఈవిషయమై ఎన్పీపీ హాజరయిన ఎమ్మెల్యేలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## సిబిఎస్‌ఇ పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా ప్రచారం నమ్మవద్దు: బోర్డు స్పష్టీకరణ





**న్యూఢిల్లీ, నవంబరు 19:** వచ్చే ఏడాది జరగనున్న 10,12వ తరగతుల బోర్డు పరీక్షలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై సిబిఎస్ఇ స్పందించింది. 2025లో 10,12 తరగతులకు నిర్వహించే బోర్డు పరీక్షల్లో 15 శాతం సిలబస్ తగ్గించడం, ఎంపిక చేసిన పలు సబ్జెక్టుల్లో ఓపెన్ బుక్ పరీక్షలు నిర్వహించబోతున్నారంటూ వస్తోన్న వార్తల్ని బోర్డు కొట్టిపారేసింది. ఇలాంటి ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు, ఉపాధ్యా యులకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే ఏడాది నిర్వహించే పరీక్షల విధానంలో సిబిఎస్ఇ అలాంటి మార్పులేమీ చేయలేదని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. 2025 బోర్డు పరీక్షలకు సం బంధించి తాము అలాంటి నోటిఫికేషన్ ఏదీ విడుదల చేయలేదని క్లారిటీ ఇచ్చింది. ఈ పరీక్షలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తమ అధి కారిక వెబ్‌సైట్ లోనే వెల్లడిస్తా మని తెలిపింది. అందువల్ల తప్పు దోవ పట్టించే ఇలాంటి సమాచా రాన్ని నమ్మవద్దని సూచిం చింది. ఇదిలా ఉండగా సిబిఎస్ఇ 10, 12వ తరగతి పరీక్షలకు సంబంధించిన డేట్‌షీట్లను త్వరలోనే బోర్డు విడుదలచేయనుంది. సాధారణంగా నవంబర్ నాటికి ఈ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటిస్తుంటారు. గత ట్రెండ్స్ బట్టి చూస్తే ఈసారి కూడా ఫిబ్రవరి 15 నుంచే సిబిఎస్ఇ బోర్డు పరీక్షలు ప్రారం భమయ్యే అవకాశం ఉంది.

# మావోయిస్టునేత విక్రమ్‌గౌడ ఎన్‌కౌంటర్

**కర్నాటక, కేరళ, తమిళనాడుల్లో 50కిపైగా కేసులు**

**పదేళ్లక్రితమే రూ.5 లక్షల రివార్డుప్రకటించిన కర్ణాటక**



**బెంగళూరు, నవంబరు 19:** దక్షిణాదిలోమూడు రాష్ట్రాలకు వాంటెడ్ మిలిటెంట్‌గా ఉన్న మావోయిస్టు నాయకుడు విక్రమ్‌గౌడ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలపరిధిలో ఈ మావోయిస్టు నాయకుడిపై 50కిపైగా కేసులు నమోదయ్యాయి. కర్ణాటక రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించిన విక్రమ్‌గౌడ కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన మావోయిస్టు సంస్కరణలను వ్యతిరేకిస్తూ వచ్చాడు. ప్రభుత్వం మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చేందుకు వీలుగా కొన్ని సంస్కరణలు తెచ్చింది. ఇవన్నీ మావోయిస్టులను మట్టుబెట్టేందుకేనని విక్రమ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఉడుపి జిల్లాలోని హెబ్రితాలూకా కుడ్లు నదవాలు గ్రామానికి చెందిన గౌడ మావోయిస్టు విభాగంలో అంచలంచెలుగా ఎదిగాడు. కుప్పుస్వామి తమిళనాడును పర్యవేక్షిస్తుంటే దక్షిణాది రీజియన్‌లో విక్రమ్‌గౌడ కర్నాటక ప్రాంతం పర్యవేక్షిం చాడు. రెండు దశాబ్దాలుగా మూడు రాష్ట్రాలకు చిక్కని నేతగా కొనసాగాడు. మూడుసార్లుకర్ణాటక పోలీసుల నుంచి తప్పించుకున్నాడు. 2016లో కేరళ పోలీసుల వలలో చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. పశ్చిమఘాట్‌లోని దట్టమైన అడవుల్లోకి పారిపోయాడు.అలాగే హక్కుల కార్యకర్త గౌరీలంకేష్‌ను కూడా విక్రమ్ తీవ్రంగా వ్యతిరేకించాడు. ఆమెకు వ్యతిరేకంగా పోస్టర్లు కూడా వేసాడు. నేత్రావతి విభాగానికి చీఫ్‌గా వ్యవహరించాడు. కార్మిక సంఘం బ్యాక్‌గ్రౌండ్ ఉన్న విక్రమ్‌గౌడ వెనువెంటనే చురుకుగా మావో కార్యకలాపాల్లో ఉన్నాడు. పోలీసులు ఆతని తలపై పదేళ్లక్రితమే ఐదు లక్షల రివారు ప్రకటించింది. చిక్కమగళూరు జిల్లాలోనే 13 కేసులున్నాయి. తమిళనాడు, కేరళ, కర్ణాటకల్లో మొత్తం 50కిపైగా కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక హోంమంత్రి జిపరమేశ్వర అసెంబ్లీలో విక్రమ్‌గౌడ ఎన్‌కౌంటర్‌ను ప్రకటించారు. కబ్బినలే అటవీప్రాంతంలో పోలీసులకు, మావోలకు జరిగిన ఎదురు కాల్పుల్లో విక్రమ్‌గౌడ చనిపోయాడని ధృవీకరించారు. మరో ముగ్గురు సహచరులు మాత్రం తప్పించుకోగలిగారని మంత్రి వివరించారు.

# జగన్, తల్లి, చెల్లి పంచాయతీ అక్రమ ఆస్తుల కోసమే

## - బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆస్తుల కోసం మాజీ సీఎం, వైకాంగ్రెస్ పార్టీఅధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వైఎస్ విజయలక్ష్మి వివాదంపై బీజేపీ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి చురకలు అంటించారు. రాష్ట్ర చరిత్రలో నేటి వరకు ఏ ముఖ్యమంత్రి పిల్లలు ఆస్తుల కోసం రోడ్డు మీద పడి కొట్టుకోలేదని అన్నారు. ఆ ఆస్తులు స్వార్జితమో, పితృ ఆర్జితమో కాదని అన్నారు. అక్రమంగా సంపాదించిన ఆస్తుల కోసం తల్లి పిల్లలు కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పైగా ఆ ఆస్తులు కూడా ఈడీ, సీబీఐ అధికారులు సీజ్ చేశారని గుర్తుచేశారు. వాటి కోసం వీరు తన్నుకోవడం ఏమిటని ప్రజలు ఆశ్చర్యపోతున్నారన్నారు. వీళ్లు సంపాదించని, వీళ్లవి కానీ ఆస్తుల కోసం కొట్టుకోవడంపై అందరు చర్చించుకుంటున్నారని నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఆస్తుల వివాదంపై వైసీపీ అధ్యక్షులు, మాజీ సీఎం జగన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. క్లాసిక్ రియాల్టీ ప్రయివేట్ లిమిటెడ్, వైస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ భారతి రెడ్డి పేర్లతో ఈ ఏడాది ఐదు పిటిషన్లను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్, జగన్ చెల్లెలు వైఎస్ షర్మిలా రెడ్డి, తన తల్లి వైఎస్ విజయ రాజశేఖర్ రెడ్డితో పాటు జనార్ధన్ రెడ్డి చాగరి, యశ్వంత్ రెడ్డి కేతిరెడ్డి, రీజనర్ డైరెక్టర్ సౌత్ ఈస్ట్ రీజియన్, రిజిస్ట్రర్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణను ఆయన రెస్పాండెంట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 3వ తేదీన ఒక పిటిషన్ ఫిల్ చేయగా, సెప్టెంబర్ 11వ తేదీన మూడు పిటిషన్లు, అక్టోబర్ 18న మరో పిటిషన్‌ను జగన్మోహన్ రెడ్డి,

షర్మిల రెడ్డి, క్లాసిక్ రియాల్టీ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో దాఖలు చేశారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్‌లో వైఎస్ జగన్‌కు షేర్లు ఉన్నట్లు ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

ఆ కంపెనీలో షేర్ల వాటా పంపకాల విషయంలో వీరి మధ్య వివాదం తలెత్తడంతోనే నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సరస్వతి కంపెనీ షేర్ల వివాదంలో ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. 2019 ఆగస్టు 21 ఎంవోయూ ప్రకారం విజయమ్మ, షర్మిలకు కంపెనీ షేర్లు కేటాయించామని, వివిధ కారణాలతో కేటాయింపు జరగలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ప్రజల డబ్బుతో విలాసాలను ఎవరూ అంగీకరించరు



## మంత్రి కందుల దుర్గేశ్

**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో రుషికొండ పై 58 గదుల హరిత రిసార్ట్స్‌ను కూలగొట్టి ప్యాలెస్‌లు నిర్మించారని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఉన్నవాటి కంటే అద్భుతమైన రిసార్ట్స్ కడతామని చెప్పి చివరికి సీఎం నివాసం కోసమని తెలిపారని వివరించారు. శాసనమండలిలో రుషికొండ ప్యాలెస్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రజల డబ్బుతో ఇలాంటి విలాసాలు చేస్తామంటే ఎవరూ అంగీకరించరన్నారు. మరో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్యాలెస్‌ల నిర్మాణ సమయంలో ఎవర్నీ ఆ దరిదాపులకు కూడా రానీయలేదని గుర్తుచేశారు. కళ్ల ముందు ఇంత డబ్బు దోపిడీ జరిగితే ఊరుకోవాలా? అని నిలదీశారు. అందరినీ తీసుకెళ్లి రుషికొండ నిర్మాణాలు చూపిస్తే ఇంకెవరూ ఇలా మాట్లాడరన్నారు. అంతకుముందు మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రుషికొండ నిర్మాణాల్లో అవకతవకలు జరిగితే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

# గురుదక్షిణ కోసం శారదా పీఠానికి భూములు: మండలిలో జగన్‌పై మంత్రుల ధ్వజం

**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాహితం కోసం కాకుండా గురుదక్షిణ పేరిట గత ప్రభుత్వం విలువైన భూములను కారుచౌకగా శారదా పీఠానికి కేటాయించిందని మంత్రులు అనగాని సత్యప్రసాద్ అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు . కేటాయింపుల్లో అన్ని నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. శారదాపీఠం భూకేటాయింపులపై తెదేపా సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. అయితే గురుదక్షిణ పదం వాడటంపై ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటాయింపుల్లో ఉల్లంఘనలు ఉంటే చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. అయితే నిబంధనలు ఉల్లఘించి గురువుకు ఇచ్చిన దాన్ని గురుదక్షిణే అంటారని మంత్రులు పేర్కొన్నారు. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకంగా మార్చేశారని నిర్మాణ వ్యయం పెరుగుతూ వచ్చిందని తెదేపా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి విమర్శించారు. సీఎం చంద్రబాబు 2014-19 మధ్య సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనులు ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. శాసనసభలో పోలవరం ప్రాజెక్టుపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తయిందన్నారు. గత ప్రభుత్వం విధ్వంసాన్నే అజెండాగా పెట్టుకుందని విమర్శించారు.

# గురుకుల పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకున్న జనసేన నేత గునుకుల కిషోర్



**కొడవలూరు (నెల్లూరు), నవంబర్ 19, ప్రభాతవార్త** మూడు రోజుల నుండి ఏకవల్య గిరిజన గురుకుల పాఠశాల41 మంది విద్యార్థుని విద్యార్థులు కలుషిత నీటి వలన వాంతులు, విరోచనాలతో అస్వస్థతకి లోనయ్యారు. ఆదివారం ఈ సంఘటన జరగటం విషయాన్ని బయటకు రానీయకుండా ప్రిన్సిపాల్ గోప్యంగా ఉంచారు. దీంతో అతిసారం ప్రబలమైంది విద్యార్థులు ఒకరి తర్వాత ఒకరు వ్యాధిన పడ్డారు. ఆలస్యంగా సోమవారం నాటికి వెలుగులోకి రావడం విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అర్థరాత్రి సమయంలో గురుకులంలో పరిశీలన చేసి విద్యార్థులకు అవసరమయ్యే చికిత్సను అందించాలని జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి డిఎం అండ్ హెచ్‌ఓకు ఆదేశించారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మంగళవారం గురుకుల పాఠశాలను పర్యవేక్షించి కలుషిత నీరు తాగి విద్యార్థులు అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, అనేక సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. తాగే నీరు కలుషితం, తినే ఆహారం ఆలస్యం కాల కృత్యాలు మరుగుదొడ్లు కరువు మరి విద్యార్థులు ఎలా ఉండాలని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 800 మంది ఉండాల్సిన విద్యార్థులకు గాను ఈరోజు 430 మంది విద్యార్థులకు చేరుకుంది. దీనికి కారణం మౌలిక సదుపాయాలు లేక పనిచేసే సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణమన్నారు. మధ్యాహ్న భోజనం రెండు గంటల 30 నిమిషాలకు కూడా అందించకపోవడం దారుణమైన సంఘటనని ముఖ్యంగా ప్రిన్సిపాల్ పాఠశాలలో ఇతర రాష్ట్రాలను వచ్చిన సిబ్బంది కావడంతో భాష అర్థం విద్యార్థినీ విద్యార్థులు తికమక పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రిన్సిపాల్‌కు సూచనలు ఇచ్చిన పట్టించుకోలేదు ప్రజా ప్రతినిధులతో మాట్లాడే వైఖరి కూడా తెలియకుండా పోయింది. ప్రజా నాయకులు ప్రతినెల ఒక రోజు గురుకులంలో కేటాయించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన నాయకులు కేసి పెంచలయ్య, కొమరగిరి దయాకర్, చలంచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రూ.418.75కోట్ల ధాన్యం కొనుగోలు: మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, నవంబర్ 19, ప్రభాత'వార్త' :** ఇప్పటివరకు రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమచేశామన్నారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ, ఏలూరు, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో మొత్తం 617 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 24051 మంది రైతుల నుండి 1,81,988 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుచేశామన్నారు. ఇప్పటికే రైతులకు రు.391.50కోట్లు చెల్లించామని , 24గంటల్లో రు.281.30కోట్లు, 24 నుండి 48 గంటల్లో రు.10.20 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. అలాగే రైతులు తమ ధాన్యాన్ని ఎక్కడ, ఎప్పుడు అమ్ముకోవాలే రైతులే నిర్ణయించుకునేలా వాట్సాప్ చాట్‌బోర్డును ప్రవేశపెట్టామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మొబైల్‌ద్వారా ప్రత్యేక వాయిస్ సేవలందిస్తున్నట్లు తెలిపారు. గోతాల సరఫరా నుండి రవాణా వరకు అన్ని విధానాలు సులభతరం చేశామన్నారు.

# పోలీసు విచారణకు రామ్‌గోపాల్ వర్మ గైర్హాజరు

**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఏపీ పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. తనకు 4 రోజుల సమయం కావాలంటూ వాట్సప్‌లో ఒంగోలు పోలీసులకు సమాచారం పంపారు. చంద్రబాబు పవన్‌కల్యాణ్, లోకేశ్‌పై అసభ్య పోస్టులు పెట్టడంతో ఆయనపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. నేడు ఒంగోలు సీఐ కార్యాలయంలో విచారణకు ఆర్జీవీ హాజరుకావాల్సి ఉండగా సమయం కావాలంటూ ఆయన సమాచారం పంపారు. సార్వత్రిక ముందు వ్యూహం సినిమా ప్రమోషన్ సమయంలో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా సామాజిక మాధ్యమం వేదికగా రామ్‌గోపాల్ వర్మ పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాని ఆదారంగా అక్కడి పోలీసులు వర్మపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# టి. బి. వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** సవరాజం లోని ప్రతి ఒక్కరరూ టి.బి వ్యాధి నివారణకు కృషి చేయాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్,ఎన్ హెచ్ ఎం మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.బి కార్యాలయం మరియు టాటా ఇన్స్టిట్యూషన్ అఫ్ సోషల్ సైన్స్ సంయుక్తంగా రాష్ట్రం లోని లెప్రసి,ఎయిడ్స్,టి.బి. నివారణ అధికారులకు హేయ్ ల్యాండ్ లో రెండు రోజుల కార్యశాలను ఆమె ప్రారంభించారు. ప్రారంభోత్సవ ఉపన్యాసం లో ఆమె మాట్లాడుతూ టి.బి. నివారించగలిగే వ్యాధి అని అన్నారు. ప్రతి ఒక్క అధికారి తమ జిల్లా కు సంబదించి ప్రత్యేక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలన్నారు. ఇంతకు ముందు టి.బి తో బాధపడి బయటపడిన టి.బి. ఛాంపియన్లకు శిక్షణిచ్చి వారి సేవల్ని ఉపయోగించుకోవాలన్నారుఅలాగే రోగి పూర్తికాలం మందులు వాడాలంటే కౌన్సిలింగ్ చాలా అవసరమన్నారు.ఆంధ్రప్రదేశ్ లో టి.బి. వ్యాధి నిర్ధారణకు ముందస్తుగానే ట్రునాట్ , మరియు సిబినాట్ మెషిన్లను 780 ల్యాబ్ లలో ఏర్పాటు చేశామని,

ఇది చాలా మంచి పరిణామం అని అన్నారు. రాష్ట్ర క్షయ నివారణ అదికారి డాక్టర్ టి. రమేష్ మాట్లాడుతూ అన్ని జిల్లాలోని టి.బి. అనుమానితులను గుర్తించి పరీక్షలను జరిపి పూర్తి కాలం మందుల్ని అందించి క్షయ నివారణకు కృషి చేయాలన్నారు.

# బడ్జెట్‌పై మంత్రులు చెబుతున్న సమాధానాలు సరిగాలేవు: ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

**సచివాలయం,నవంబర్ 19,ప్రభాతవార్త :** అధికారంలో ఉండి కూడా ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. రుషికొండలోనిర్మించిన భవనాలన్నీ జగన్,వైసీపీకి సంబంధించిన భవనాలుగా చిత్రీకరిస్తున్నారు.జరిగిన ఎన్నికల్లో కూడా ఇలాగే ఆరోపణలు చేసి లబ్ధి పొందాలని చూశారు.ఈరోజు మండలిలో సాక్షాత్తూ మంత్రి మాట్లాడుతూ ఆ భవనాలను విఎంసి అనుమతులు తీసుకొని కట్టారని చెప్పారు.కోర్టు తీర్పుకు లోబడి భవనాలు నిర్మించారన్నారు. హరిత రిసార్ట్ ్స స్థానంలోనే ఈ భవనాలను నిర్మించారని మంత్రి క్లారిటీ ఇచ్చారు. రుషికొండలో నిర్మించినవి ప్రభుత్వ భవనాలు తప ్ప... జగన్, పార్టీకో సంబం ధిం చి న వి కావు. ప్రభుత్వంలో ఉన్న వాళ ్ళ ఆ భవనాలను ఏ విధంగా ఉప యో గించు కోవాలో ఆలో చి ం చ ా లి . 2017లో నిర్మించిన ఈ అసెంబ్లీ భవ నాలను కూడా చాలా అద్భుతంగా కట్టారని అప్పట్లో ప్రశం సించారు. కానీ వర్షం వస్తే లీకు లైన పరిస్థితి చూ శాం. మంత్రుల చాంబర్లో కూడా వాష్ రూమ్స్ లేని దుస్థితి. ఇప్పుడు ప్రతిపక్ష సభ్యులకి ఇచ్చిన రూములను ఒకసారి పరిశీలించాలి, మహిళా సభ్యులకు ఇచ్చిన రూముల్లో కనీసం వాష్ రూమ్‌లు కూడా లేవు. కాబట్టి,అద్భుతంగా కట్టామని చెబుతున్న ఈ అసెంబ్లీ భవనాలను కూడా ప్రజలు వచ్చి పరిశీలించాలి... 2014-19, 2019-24మధ్యకాలంలో జరిగిన ప్రభుత్వాల అభివృద్ధిపై చర్చించేందుకు మేము సిద్ధం..



అసెంబ్లీ మీడియా పాయింట్‌వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

# ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది :గొట్టిపాటి రవికుమార్

## - 10 ఎకరాల ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్‌కు రూ.1.50 రాయితీని పొడిగిస్తున్నట్లు వెల్లడి

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో తీసుకొచ్చిన జీవోలతో ఆంధ్రప్రదేశ్ లోని ఆక్వా రంగం సర్వ నాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆక్వా రంగానికి సంబంధించి శాసన సభలో మంగళవారం గౌరవ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని... ఆక్వా రంగాన్ని, రైతులను ఏ విధంగా గత వైసీపీ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టివేసిందనే విషయాలను వివరించారు. 2019 వరకు లాభాలబాటలో ఉన్న ఆక్వా రంగం గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సంక్షోభంలోకి వెళ్లిందని తెలిపారు. ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. ఆక్వా జోన్ లలో ఉన్న 10 ఎకరాల ఆక్వా రైతులకు యూనిట్ కు రూ.1.50 రాయితీని పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. అదే విధంగా... ఆక్వా రైతులకు ఎటు వంటి మార్కె ట్ సెస్ లేదని స్పష్టం చేశారు. ట్రన్స్ ఫార్మర్ల రేట్లు గణ నీ య ్ ం ం గా పెరిగాయని సభ్యు ల ప్రశ్నలకు సమాధానం చెప్పి న మంత్రి గొట్టి పాటి.., రైతులకు ఏ విధంగా లాభ సాటిగా అందించాలో... విద్యుత్ శాఖ పరంగా ఆక్వా రైతులకు ఎలా మేలు చేయాలనే దానిపైనే దృష్టి కేంద్రీకరించినట్లు వివరించారు. అదే విధంగా 25 కేవీ, 65 కేవీ, 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ల రేట్లు పక్క రాష్ట్రాల్లో ఏ విధంగా ఉన్నాయో కూడా పరిశీలన చేస్తున్నామన్నారు. ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను తికమకపెట్టే మూడు జీవోలను వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఆక్వా రైతులకు పూర్తి స్థాయిలో సబ్సిడీలను అందించడంలోనూ వైసీపీ ప్రభుత్వం విఫలం అయ్యిందని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి నిబంధనలు లేకుండా ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీని అందించామని తెలిపారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిబంధనల పేరుతో 70 శాతం మంది రైతులకు సబ్సిడీలు తొలగించారని విమర్శించారు.

ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ అనే పేరుతో 10 ఎకరాలు, 5 ఎకరాలు అంటూ సాధ్యమైనంత వరకు ఆక్వా రైతులకు సబ్సిడీలు ఎగ్గొట్టే ప్రయత్నం చేశారని సభలో వివరించారు. ఈ కారణంగా రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని స్పష్టం చేశారు. ఆక్వా రంగానికి పునర్వైభవం తీసుకు రావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



# మదనపల్లె దస్త్రాల దహనం కేసులో ఎవరినీ వదిలిపెట్టం: మంత్రి అనగాని

**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మదనపల్లె దస్త్రాల దహనం కేఉలో ఎంతటి వారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. దస్త్రాల దహనం వెనకు ఉన్న కుట్రపై శాసనమండలి లో తెదేపా సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. సమాధానం ఇచ్చే క్రమంలో మంత్రి అనగాని మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేరును ప్రస్తావించారు. దీనిపై వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో గందరగోళం తలెత్తింది. విచారణ ముగియకుండానే పేరును ఎలా ప్రకటిస్తారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. సీఐడీ దర్యాప్తులో ఉన్న అంశాల్నే తాను ప్రస్తావించానని మంత్రి అనగాని తెలిపారు. ఈ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీ,ఆశావర్కర్ల పరిస్థితి దయనీయంగా మారింది

## వైఎస్సార్సీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



**సచివాలయం,నవంబర్ 19,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం వచ్చాక 104,108,అంగన్‌వాడీ,ఆశావర్కర్ల పరిస్థితి దయనీయంగా మారింది.వాళ్ళ న్యాయబద్ధమైన కోర్కెలు ప్రభుత్వం తీర్చాలి.104,108లను వైఎస్సా ్సర్ తీసుకొస్తే గత సీఎం జగన్ వాటికి తగినన్ని నిధులు కేటాయించి ఎంతో వృద్ధిలోకి తెచ్చారు.ముఖ్యంగా ప్రమాదాలు జరిగినప్పుడు 104.108వాహనాలు పది నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకొని ఎంతోమందిని ప్రాణాపాయ పరిస్థితి నుండి కాపాడాయి.అంగన్‌వాడీ,ఆశా వర్కర్ల పిఎఫ్,గ్రాట్యూటీ,సర్వీస్‌లో చనిపోతే దహన సంస్కారాలకు రూ.20వేల ఆర్థికసాయం చేయడం వంటి కార్యక్రమాలు అమలుచేయాలి.రాష్ట్రంలో మహిళల రక్షణ గురించి హోమంత్రి మాట్లాడుతున్నవన్నీ అబద్దాలే.ఇంతకు ముందే విశాఖలో లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిగింది.మొన్న పెద్దగంట్యాడలో అమ్మాయిని కొడితే చర్యల్లేవు,చిన్నారిపై వృద్ధుడు అత్యాచారం చేస్తే అరెస్టుల్లేవు,అందువల్లే ఇప్పుడు భయం లేకుండా లా విద్యార్థినిపై గ్యాంగ్‌రేప్ జరిగింది.గత ప్రభుత్వం తీసుకొచ్చిన దిశా చట్టాని ్న ఇప్పుడు నిర్వీర్యం చేశారు కాబట్టి ఈ పరిస్థితులు.ఇసుక,మద్యం గురించి చర్చిస్తారు కానీ మహిళల రక్షణపై ఎందుకు చర్చలు జరపట్లేదు.

# శాసన సభ 45 రోజులు ఉండాలి


## స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** సభలో మూడుసార్లు గంట కొట్టాక సభ్యుల మాట్లాడటం ఆపేయాలని అదే స్పీకర్ కుర్చీకి ఇచ్చే గౌరవమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. పలు అంశాలపై ప్రశ్నోత్తరాల సమయంలో పరిమితికి మించి మాట్లాడటాన్ని స్పీకరు తప్పుపట్టారు.స్పీకరు మూడు పర్యాయలు గంట కొట్టి వారించినా సభ్యులు గుర్తించాల్సి ఉందన్నారు.వరుసగా రెండు రోజులుగా స్పీకరు ఈ హెచ్చరిక చేసారు.ఒకేసారి ఆరు అంశాలపై చర్చ జరుగుతున్నందున అన్ని అంశాలపై మాట్లాడాల్సి వచ్చిందని , 9 రోజుల సమావేశాల్లో పూర్తిగా అన్నీ చర్చించలేమని మరిన్ని రోజులు పెంచాలని కొణతాల కోరారు. తన దృష్టిలో 45 రోజులపాటు సభ జరగాలనిస్పీకర్ తెలిపారు. సభ్యులు వివిధ అంశాలను ప్రస్తావిస్తుంటే మంత్రులు ఉన్నారుగానీ సభలో ఒక్క అధికారి కూడా లేకపోవడం బాధ్యతారాహిత్యమని కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు.

డిమాండ్లపై చర్చ సందర్భంగా సభ్యుల మాట్లాడుతున్నప్పుడు అధికారులు లేరు. దీనిని కొణతాల ప్రస్తావించారు. సభ్యుల చెప్పే అంశాలను రాసుకోవాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని ప్రశ్నించారు. వెంటనే మంత్రి అచ్చెన్నాయుడు స్పందించి అధికారులు పైన వారి గ్యాలరీలో ఉండి, అన్నీ నమోదు చేసుకుంటున్నారని చెప్పారు.

# విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు

## చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచుతూ, నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. చేనేత వస్త్రాల మార్కెటింగ్ కల్పించడంలో భాగంగా ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై పలువురు సభ్యుల అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలతో పాటు చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించకపోవడంతో పాటు నేతన్న సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. దీంతో ఎందరో చేనేత కార్మికులు బల వర్మ ర ణా ల కు పాల్పడ్డారన్నారు. రోజు రోజుకూ పె రి గి పో త ు న్న పెట్టు బడుల వ్యయం, అమ్మకాల్లేక చేనేత వస్త్రాలు గుట్ట గుట్టలుగా పేరుకపోవడంతో పాటు చేసిన అప్పులుతీర్చలేక నేతలన్న ఆత్మహ త్యలకు పాల్పడ్డారన్నారు. యువ గళం పాద యాత్రలో లోకేశ్, బస్సు యాత్ర చేపట్టిన సీఎం చంద్రబాబు నేతన్న ల కష్టాలను స్వయంగా చూశారన్నారు. ఆనాడే నేతన్నలను ఆదుకుంటామని, గౌరవప్రదమైన జీవనం కొనసాగించేలా ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. 2014లో రాష్ట్రం విడిపోయి అప్పుల్లో ఉన్నాయి.

# హోంమంత్రి అనితతో వివేకానందరెడ్డి కుమార్తె సునీత భేటీ

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె, డాక్టర్ వైఎస్ సునీత రెడ్డి మంగళవారం ఏపీ అసెంబ్లీకి వెళ్లారు. హోంమంత్రి వంగలపూడి అనితతో సునీత భేటీ అయ్యారు. వైఎస్ వివేకా హత్య కేసుపై (శ్రీ్ప్రు ద్ప్రు) చర్చించారు. అలాగే సీఎంవో అధికారులతోనూ ఆమె భేటీ అయ్యారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయానికి వచ్చిన సునీత.. సీఎంవో అధికాకారుతో సమావేశమై.. తన తండ్రి హత్య కేసులో పురోగతిపై చర్చించారు. ఈ కేసులో అప్రూ వర్‌గా మారిన దస్తగిరి.. జైలు అధికారులకు రాసిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. అదే విధంగా సుప్రీం కోర్టులో వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుకు సంబంధించి కేసు విచారణ సందర్భంగా ఈ కేసు దర్యాప్తులో పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణ, మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్య పరిరక్షణ, కనీస మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం గ్రామానికి రూ.4 లక్షలు ఖర్చు చేసి ఉంటే ప్రజలకు రక్షిత తాగు నీరు అంది ఉండేది... అది కూడా చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో రంగు మారిన నీరు పంపుల ద్వారా వెళ్ళే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. ఇటీవల పల్లె పండుగ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే శ్రీ వెనిగండ్ల రాము తమ నియోజకవర్గంలో రంగు మారిన నీటి సరఫరా సమస్యను ఉప ముఖ్యమంత్రివర్యులకి తెలియచేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా అక్కడ చర్యలకు ఉపక్రమించి నీటి పరీక్షలు నిర్వహించి గ్రామాల్లో ఫిల్టర్ బెడ్స్ మార్చారు. రూ.3.3 కోట్లు నిధులు ఇందుకు వ్యయం చేశారు. ఈ క్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గం వలివర్తిపాడు గ్రామంలో నిర్వహణ పనులకు ముందు, తరవాత ఉన్న జలాల శాంపిళ్లను చూపించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులకు దిశానిర్దేశం చేస్తూ ఫిల్టర్ బెడ్స్ నిర్దేశిత సమయంలో మార్చడం, ఇతర ప్రమాణాలను పాటించడంలో ఎక్కడా రాజీపడవద్దు. గత పాలకులు నిర్లక్ష్యపూరిత వ్యవహారాల మూలంగానే డయేరియా లాంటివి ప్రబలాయి.

# ఆన్ లైన్ సేవలతో వినియోగదారులకు అదనపు ప్రయోజనం

## స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అందిస్తున్న విభిన్న రకాల సేవలు ఇప్పుడు మరింత సులభతరం అయ్యాయి. అటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కాని, ఇటు మీ సేవా కేంద్రానికి కాని నేరుగా వెళ్లవలసిన అవసరం లేకుండానే ఇసి, సిసి వంటి సేవలు అందుకునే అవకాశం లభించింది. సగటు పౌరుడు సైతం తనకు అందుబాటులో ఉన్న ప్రాంతం నుండి ఆన్ లైన్ విధానంలో అవసరమైన రుసుమును స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు చెల్లించటం ద్వారా ఇసి, సిసిలను క్షణాల వ్యవధిలో పొందగలుగుతున్నాడు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తన వెబ్ సైట్ ద్వారా చెల్లింపు గేట్ వే ను అభివృద్ధి పరిచింది. ఇది మంచి పనితీరును ప్రదర్శిస్తూ ఉండటంతో ఎన్‌కంబరెన్స్, సర్టిఫైడ్ కాపీలు ఆన్‌లైన్‌లో తక్షణమే పొందగలిగే వెసులుబాటు లభించింది.

# శ్రీ భావనారాయణ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట పూజలు

## : దాతల సహకారంతో నూతన శిఖరం ఏర్పాటు, ఆలయ ఈ వో లక్ష్మీనారాయణ



**కాకినాడ రూరల్ , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

రూరల్ మండలం సర్పవరం లో స్వయంభు గా కొలువుతీరిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావ నారాయణ స్వామి ఆలయంలో సోమవారం నుంచి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఆలయ శిఖర ప్రతిష్ట పూజలు ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకటాచార్యులు, బిక్కవో లు కిరణ్, వాడపల్లి పద్మనాభచార్యులు, వెంకట రమణా చార్యులు నిర్వహిస్తున్నారు. ఆలయ కార్యనిర్వ హణా ధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లా డుతూ ఉ భయ వేదాంత ప్రవక్త సాతులూరి వెంకట కృష్ణమా చార్యుల దంపతులు లక్ష రూపాయలు విలువ కలిగిన నూతన శిఖరం, యాగ నిర్వహణ నిమిత్తం చంద వోలు శ్రీనివాస రావు వెంకట దుర్గావతి దంపతులు సుమారు ఐదు లక్షలు, వెంకట గోపాల భావనారాయణ, విజయ రంగలక్ష్మి దంపతులు దీక్ష వస్త్రాలు విరాళంగా ఇచ్చి నూతన శిఖర ఏర్పాటుకు సహకరించారని తెలిపారు. శిఖర ప్రతిష్ట లో భాగంగా రెండవ రోజు వాస్తు పూజ, పంచామృత అభిషేకం, నీరజనం మంత్ర పుష్ప అనంతరం రాత్రి పంచ శయ్య



దివాసం, గ్రామంలో కార్యక్ర మాలు అత్యంత వైభవం గా నిర్వహించారు.

# కోనసీమ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి : ఎమ్మెల్యే బండారు



**కోనసీమ బ్యూరో , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

కేరళ తరహాలో కోనసీమ జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అపార అవకాశాలు ఉన్నాయని కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు అసెంబ్లీలో పేర్కొన్నారు. ఎకో, టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మారుమూల ప్రాంతంగా ఉన్న కోనసీమ వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఆధారపడి ఉంది. కోనసీమలో రైల్వే లైను హెయిర్ పోర్ట్ వంటి సౌకర్యాలకు దూరంగా ఉంది. పారిశ్రామిక అభివృద్ధికి ఇతర అభివృద్ధికి సరైన అవకాశాలు లేక వెనుకబడి ఉందని తెలియజేశారు. కోనసీమ ప్రాంతంలో ప్రధానంగా పిచ్చుకలంక, లొల్లలాకులు అభివృద్ధితోపాటు ప్రముఖ పుణ్యక్షేత్రాలకు నెలవైన జిల్లాను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి పరచవలసి ఉందన్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ప్రతి శనివారం సుమారు 70 నుంచి 80 వేల మంది భక్తులు విచ్చేస్తున్నారని తెలిపారు. అలాగే అయినవిల్లి సిద్ధి వినాయక స్వామి, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి మురమళ్ళ వీరేశ్వర స్వామి వంటి ప్రసిద్ధిగాంచిన ఆలయాలు కోనసీమలో ఉన్నాయని టెంపుల్ టూరిజం కింద తీసుకుని అభివృద్ధి చేస్తే కోనసీమ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియ జేశారు. దీనికి సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి కందుల దుర్గేష్ ని అసెంబ్లీ సమావేశంలో కోరారు.

# ఫార్మసీ జాతీయ సదస్సు కేర్ -24లో కిట్స్ విద్యార్థుల ప్రతిభ



**పెద్దాపురం , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

ఆదిత్య ఫార్మసీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన ఫార్మసీ జాతీయ సదస్సు ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఇన్ కాంపిటేషనల్ అడ్వాన్స్మెంట్స్ ఇన్ ఫార్మాసూటికల్ ఎక్సలెన్స్( కేర్ -2024) లో దివిలి కిట్స్ ఫార్మసీ కాలేజ్ ఫర్ ఉమెన్స్ విద్యార్థులు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఫార్మకాలజీ -ఓరల్ ప్రెజెంటేషన్ విభాగంలో కిడ్స్ ఉమెన్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. పలు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో ఫార్మసీ విద్యార్థులు పోటీపడ్డ ఈ విభాగంలో కిట్స్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవడం పట్ల కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గూడపాటి మధు హర్షం వ్యక్తం చేశారు ఈ మేరకు విజేతలు ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థినిలు ఆర్ శ్రావణి బి మమతా సిరి లను అభినందించారు కార్యక్రమంలో ఏవో జెన్నీబాబు,పెదాకాపు, సిబ్బంది పాల్గొన్నారు.

# దుమ్ము, ధూళి అరికట్టండి

## ఇసుక నిర్వాహకుల కాళ్ళ పై పడ్డ సర్పంచ్



**సీతానగరం , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

ఇసుక రవాణా వాహనాల వల్ల తీవ్రమైన దుమ్ము ధూళి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ ర్యాంపు నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి కోరుతూ సింగవరం సర్పంచ్ సంగన చిన పొసియ్య ర్యాంపు నిర్వాహకుల కాళ్ళ పై పడి వేడుకున్నారు. వంగలపూడి ఇసుక రేవు నుంచీ వెళ్తున్న వాహనాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని , రహదారిపై వందలాది వాహనాలు తిరుగుతుండడం వల్ల దుమ్ము , ధూళి వల్ల ప్రజలు వాహనాలపై వెళ్ళలేక పోవడమే కాకుండా,ఇళ్ళ లోనూ ఉండలేని పరిస్థితి ఉందని ర్యాంపు నిర్వాహ కులు రహదారి పై కనీసం నీళ్ళు కూడా చల్లడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇసుక టన్ను 70 రూపాయలు అమ్మ వలసిన ఇసుక రూ 350లు అమ్ముతున్న కనీస రక్షణ చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడమని చేతు లెత్తి, కాళ్ళు మొక్కి ప్రార్ధిస్తున్నాను అని కావున చర్యలు తీసు కోవాలి అన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ జయంతి



**అమలాపురం , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

అమలాపురం జడ్పీ హైస్కూల్ సెంటర్ వద్ద ఉన్న స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి,నియోజకవర్గ ఇన్చార్జ్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ ఉక్కు మనిషి ఇందిరమ్మకు మొదట పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ 75 సంవత్సరాల భారతావనికి మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ అన్నారు. ఆమె 49ఏళ్ల వయసు లోనే పదవి బాధ్యతలు స్వీక రించారన్నారు. నాలుగు సార్లు ప్రధాని గా సుమారు16 ఏళ్లు పైగా దేశానికి సేవలు అందించారని, ఇందిరా గాంధీ అంటేనే ధైర్యం, ఆత్మవిశ్వాసం,తెగువ,అకుంటిత దీక్ష, సాధికారత వంటివి గుర్తుకు వస్తాయని అన్నారు. ఒక మహిళ గా ప్రపంచ స్థాయి నేతలతో పోటీపడి దేశాన్ని పాలించిన రాజనీతిజ్ఞురాలు సహాసోపేత నిర్ణయాలు తీసుకోవటానికి ఆమె పెట్టింది పేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణా రావు,జిల్లా సెక్రెటరీ నిమ్మకాయల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి రాజేంద్ర బాబు,బి. ఏ. జె. డబ్ల్యూ. రెడ్డి బాబు, మహిళా నాయకురాలు మహబూబ్ షకిలా,వస్కా బాబు, అరిగెల శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి డెల్టా అభివృద్ధికి సహకరించండి



## రైతాంగాన్ని ఆదుకోండి : అసెంబ్లీ లో అనపర్తి ఎమ్మెల్యే

**బిక్కవోలు , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

రైతుల సమస్యలపై అసెంబ్లీలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గళం వినిపించారు. ఈరోజు అసెంబ్లీ సమావేశాలలో గోదావరి డెల్టా అభివృద్ధికి సహకరించాలని కోరుతూ గోదావరి డెల్టా కింద సాగు చేస్తున్న రైతుల సాధకబాధకాలను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీ లో వివరించారు. బ్రిటిష్ వారి కాలంలో నిర్మించిన ధవలేశ్వరం బ్యారేజ్ దిగువన గల ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని ప్రధాన కాలువలు మురిగినీటి డ్రైయిన్లు అన్నీ కూడా గుర్రపు డెక్క తో నిండిపోయాయని రానున్న వేసవి సీజన్లోనైనా సరే గుర్రపు డెక్కను తొలగించి డెల్టా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అదే విధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి, రాజానగరం, రాజమండ్రి రూరల్, నియోజకవర్గాలలో చాగల్నాడు, వెంకటాపురం పుష్కర పథకాలు లోని భూములు ' డి 'పట్టాలు అవడంవల్ల రైతాంగం చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని పునరుద్ధరించే ఉద్దేశం ఏమైనా ప్రభుత్వానికి ఉందా? అని శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పష్టంగా ప్రస్తావించారు. తమ ప్రాంత సమస్య లను అసెంబ్లీ లో లేవనెత్తి తద్వారా ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్లి పరిస్కారం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణా రెడ్డి కి ఈ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నీలిమకు డాక్టరేట్

**గండేపల్లి , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ నందు ఫ్రెష్ మన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న తెలుగు నీలిమ జవహర్ లాల్ నెహ్రు టెక్నాలజీ విశ్వవిద్యాలయం కాకినాడ నుండి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ఈ ఎల్.ఎఫ్. యూనివర్సిటీ ఈ.ఎల్.టి విభాగం ప్రొఫెసర్. డాక్టర్ జి. సువర్ణ లక్ష్మి నేతృత్వంలో "ఫోస్టరింగ్ లాంగ్వేజ్ లెర్నింగ్ ఇన్ ఈ ఎస్ పి లెర్నింగ్ ఆన్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్" అనే అంశంపై ఆమె సమర్పించిన థిసిస్ కు ఈ డాక్టరేట్ పొందారని తెలిపారు. 2009 లో ఆదిత్య విద్యాసంస్థలలో



ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా చేరిన నీలిమ ఉపాధ్యాయిని గా 23 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం తో విద్యార్థులను తీర్చిదిద్దుతూ కళాశాల సాంస్కృ తిక విభాగం కన్వీనర్ గా ఎన్నో జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాలకు యాంకర్ గా, గాయనిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన నీలిమ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందిన సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి.శ్రీనివాస్,ప్రో. వైస్ ఛాన్సలర్ డా. ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా. డోలా సంజయ్ కుమార్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ,వివిధ విభాగాల డీన్స్, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, తదితరులు డాక్టర్ తెలుగు నీలిమ ని అభినందించారు.

# భక్తి శ్రద్ధలతో పున్నమి చవితి వేడుకలు



**శంఖవరం , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

పున్నమి చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కుటుంబ సభ్యులంతా తమ పొలాల్లో గల పుట్టలు వద్దకు వెళ్లి పుట్టలను సుందరంగా అలంకరించి నాగేంద్రునికి పాలు, కోడిగుడ్లు, సిమ్మిడి, సలిమిడి ,త్యాగలు సమర్పించి పూజలు చేశారు. పవిత్ర కార్తీక మాసం కావడంతో పూజల అనంతరం పొలాల్లో గల ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేపట్టి కుటుంబ సభ్యులతో పొలాల్లో సహపంతి భోజనాలు చేపట్టారు . పిల్లల కేరింతలు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అదే విధంగా కత్తిపూడి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల పుట్ట వద్ద పలువురు భక్తులు పాలు పోసి తమ మొక్కులు తీర్చుకున్నారు నాగేంద్రుడు పూజించడం వల్ల సర్ప దోషాలు అరించడంతోపాటు తమ పొలాల్లో కీటకాలను అంతరించి పంటలు బాగా పండుతాయి అని, అనాదిగా వస్తున్న ఆచారాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో పాటించడం జరుగుతుంది.

# వెంకటేశ్వర స్వామి గుడికి మైక్ బహుకరణ



**రౌతులపూడి , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**


రౌతులపూడి గ్రామంలో కొలువై ఉన్న అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఓం ఫౌండేషన్ ఇండియా ద్వారా సౌండ్ మైకును బహుకరించారు. ప్రతి శనివారం ఈ ఆలయం నందు భజన బృందం భక్తి గీతాలాపనచేస్తున్నారు. దీంతో మైక్ ఆవశ్యకత అవుతుంది. ఓం ఫౌండేషన్ సభ్యులు గుర్తించి మైకు గుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుర్ల శ్రీనివాస్, సామి రెడ్డి ఆదినారాయణ, కొరుప్రోలు రమేష్, కొరుప్రోలు సత్తిబాబు, బోలెం విజయ్, గాలి రవి, గొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల్లో యూజర్లకు వీఐ మెరుగైన నెట్వర్క్

**రాజమహేంద్రవరం , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

ఆంధ్రప్రదేశ్ ని 20 కి పైగా జిల్లాల్లో తమ నెట్వర్క్ను గణనీయంగా మెరుగు పరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ వీఐ ప్రకటించింది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, అనంతపురం, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దుటూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి మొదలైన కీలక ప్రాంతాల్లో 3,450 కి పైగా సైట్లలో సమర్ధమంతమైన 900 ఎం హెచ్ జెడ్ స్పెక్ట్రం ను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చిందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటు లోకి రావడం వల్ల వీఐ వినియోగదారులు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని వారు, మెరుగైన ఇండోర్ నెట్వర్క్ అనుభవాన్ని పొందగలుగు తారన్నారు. దీనితో పాటు వీఐ గిగానెట్ నెట్వర్క్ ద్వారా యూజర్లకు వేగవంతమైన డేటా స్పీడ్ను అందించేలా ఈ రాష్ట్రాలవ్యాప్తంగా ఐదువేలకు పైగా సైట్లలో 2500 ఎం హెచ్ జెడ్ బ్యాండ్ లో నెట్వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకునే దిశగా వీఐ తమ స్పెక్ట్రంను 10 ఎంహెచ్ జెడ్ నుంచి 20 ఎంహెచ్ జెడ్ కి పెంచుకుందన్నారు. నెట్వర్క్ మౌలిక సదుపాయాలను అప్గ్రేడ్ చేసుకోవడం, తమ వినియోగదా రులకు వీఐ యొక్క అత్యుత్తమ నెట్వర్క్ అనుభూతిని అందించడం అనే వీఐ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ విస్తరణ చేపట్టబడిందన్నారు.

# బియ్యం అక్రమ రవాణాకు 'చెక్' పెట్టాలి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

కొత్తపేట నియోజక వర్గంలో జరుగుతున్న బియ్యం అక్రమ రవాణాకు కూటమి ప్రభుత్వం 'చెక్ 'పెట్టాలని మండల టిడిపి అధ్యక్షుడు కంఠం శెట్టి శ్రీనివాసరావు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక నాయకులు బియ్యం అక్రమ రవాణాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నారన్నారు. ఎన్ని ఫిర్యాదులు ఉన్న అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. అప్పట్లో రేషన్ బియ్యం మాఫియా రెచ్చిపోయిందిపేదల నుండి కిలో బియ్యం7 రూపాయల నుండి 12 రూపాయలకు కొనుగోలు చేసి పోర్టు ద్వారా విదేశాలకు రవాణా చేశారన్నారు. బియ్యమే కాకుండా మట్టి, ఇసుక, మద్యం వ్యాపారాలు చేసి అక్రమార్కులు కోట్లకు పడగలెత్తారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.

# ఆదిత్యలో గ్రంథాలయ వారోత్సవాలు ఆకట్టుకున్న ఆర్ట్ గ్యాలరీ

**గండేపల్లి , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన క్విజ్ పోటీలు, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గీసిన వివిధ రకాల చిత్రాలను ఉత్తమ చిత్రాలు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శన శాలను యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు గీసిన చిత్రాలు నేటి సమాజంలో జరుగుతున్న అనుచిత సంఘటనలకు అద్దం పట్టే విధంగా ఎంతో సందర్భోచితంగా ఉన్నాయి అని ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన గ్రంథాలయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. చెట్ల పెంపకం,ప్రకృతి పరిరక్షణ,నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించే విధంగా చిత్రాలు,అబలల పై జరుగుతున్న దాడులు, విద్యార్థులు వైలెన్స్ కు దూరంగా ఉండాలని సూచించే విధంగా గీసిన చిత్రాలు,మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే అనర్థాలు, ప్రకృతి వనరులను వాడుకోవాలని సూచించే విధంగా సౌర విద్యుత్తు, పవన విద్యుత్తు ల వాడకం గురించి విద్యార్థులు



కళ్ళకు కట్టే విధంగా గీసిన చిత్రాలతో ఆర్ట్ గ్యాలరీ ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో. వైస్ ఛాన్సలర్ డా.ఎస్. రమాశ్రీ, గ్రంథాలయ అధికారి కె. అశోక్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పుస్తకాలే విజ్ఞాన సాధనకు సోపానాలు : డాక్టర్ జ్యోతిర్మయి



**పెద్దాపురం , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

పుస్తకాలే విజ్ఞాన సముపార్జనకు సోపానాలని పెద్దాపురం మహారాణి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోతిర్మయి పేర్కొన్నారు. తాను గ్రంథాలయాల్లో పుస్తక పఠనం ద్వారా మంచి జ్ఞానాన్ని సంపాదించు కున్నానని, డాక్టరేట్ రావడానికి తనకు గ్రంథాలయాలు చాలా మేలు చేశామన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం పెద్దాపురం నందు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ జ్యోతిర్మయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులు మెహమాటం, బిడియం విడనాడి ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం అలవర్చుకోవాలనీ, ప్రతీ ఆదివారం గ్రంథాలయాలకు వచ్చి ప్రస్తక పఠనము చేయాలనీ, అది భవిష్యత్లో ఎంతో ఉపయోగ పడుతుందని విద్యార్థినులకు దిశా, నిర్దేశం చేసారు. అనంతరం గ్రంథాలయ అధికారి పాలంకి నాగరాజు విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# విరవలో పొలంబడి



**పిఠాపురం , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

పిఠాపురం మండలం విరవ గ్రామంలో పొలంబడి క్షేత్ర దినోత్సవం జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ . విజయకుమార్ అధ్యక్షత న పొలంబడి నిర్వహించారు. కార్యక్రమంలో తొలిత ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేస్తున్న రైతులతో డి.ఏ.ఓ మాట్లాడించి వారి అనుభవాలను అడిగి తెలుసు కొన్నారు.

పొలంబడిపై రైతులకు ఉన్న అవగాహనను పరిశీలించారు. ఆర్గానిక్ పద్ధతిలో కొద్దిగా దిగుబడులు తగ్గినను రేటు విషయంలో గిట్టుబాటు ఉంటుందని రైతులందరూ భవిష్యత్తులో ఆర్గానిక్ పద్ధతికి మారవలెనని సూచించారు. అనంతరం క్విజ్ కార్యక్రమం నిర్వహించి రైతులకు బహుమతులు అందించినారు. పోలంబడి కార్యక్రమాన్ని బాగా ఆచరించి ప్రతిభ కనబరచిన రైతులు గోపు వీరభద్రరావు , మల్యాల అచ్యుతరామయ్య, తమ్మనబోయిన నాగేశ్వరరావులకు శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు. విరవ గ్రామంలో వి.ఏ.ఏ గా పనిచేసి ఏ.ఈ.వో గా ప్రమోషన్ పొందిన రమ్యశైలి సేవలను రైతులందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ఏ.డి.ఏ పి.స్వాతి, మండల వ్యవసాయ అధికారి ఎ.అచ్యుతరావు, ఉద్యాన అధికారి శైలజ, ఏఈవో రామకృష్ణ, వి.ఏ.ఏ లు, వి.హెచ్.ఎ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.


## పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లు బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మున్సిపాలిటి, అమలాపురం కాపురస్తులు, ప్రస్తుతం కాకినాడ జిల్లా కాకినాడ కాపురస్తులు యస్. నాని కుమారి, యస్. క్రాంతి కుమార్ తరపున తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు ది. 08-10-2024 వ తేదీన కాకినాడ నుండి అమలాపురం మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా యస్. నాని కుమారి గారికి చెందిన స్థిరాస్తి దస్తావేజు డాక్యుమెంటు నంబర్ 7307/ 2019 ఒరిజినల్, మరియు యస్. క్రాంతి కుమార్ కు చెందిన సంతకాలు చేసి ఉన్న HDFC, AXIS బ్యాంకుల కరెంటు మరియు సేవింగ్ ఖాతాల 50200050738545, 50100334444188 చెక్కు బుక్కులు, సంతకాలు చేసి ఉన్న పది ఖాళీ ప్రాంసరీ నోట్లు గల బ్యాగు ఎక్కడో పడిపోయినది. ఇంత వరకు వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారం ఇచ్చి అందివ్వగలరు. ఎవరైనా సదరు డాక్యుమెంట్లతో ఏ విధమైన లావాదేవీలకు ఉపయోగించిన అవి చెల్లనేరవని నా క్లయింట్లను బైండ్ చేయవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నంబర్లు :
యస్. నాని కుమారి
యస్.కాంతి కుమార్.
9985452281
8978442131
9100247239

సి హెచ్ ఎస్ వి ఎస్ వి ప్రసాద్ శర్మ
బి.కాం. బి.ఎల్.
అడ్వకేట్, సీతయ్య గారి తోట
పిఠాపురం
సెల్ నెంబర్ 8885256972


# వైద్య ఆరోగ్యశాఖకు ఆరోగ్య సహాయకులు మూల స్థంభాలు

## డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

వైద్య ఆరోగ్య శాఖకు ఆరోగ్యసహాయకులు మూల స్థంభాలని తూర్పుగోదావరి జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యసహాయకులకు రెండ్రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆనం కళా కేంద్రంలో డీ.ఎం.హెచ్.ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన ప్రసంగం చేస్తూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై ఆరోగ్యసహాయకులకు ఎంతో నిష్ణాతులైన వారితో ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణలో ఆశక్తితో నేర్చుకున్న విషయాలను గ్రామాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలుచేయడం ద్వారా సమాజంలో వైద్య ఆరోగ్య శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలన్నారు. ఆరోగ్య సహాయకులు అంటే గ్రామాల్లో మలేరియా డాక్టర్లుగా ఎంతో అభిమానంగా ప్రజలు పిలిచే వారని, అదే ఆదరాభిమానాలను ఆరోగ్యసహాయకులు సైతం ప్రజారోగ్యం కోసం నిరంతర కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మలేరియా ఇంచార్జి అధికారి డాక్టర్ జె.సంధ్య మాట్లాడుతూ, జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో ఆరోగ్యసహాయకులు పాత్ర గురించి వివరించారు. గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రభలకుండా వీరు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం గురించి జిల్లా మలేరియా సహాయ అధికారి నక్కా వెంకటేశ్వరరావు వివరించారు. తొలిరోజు శిక్షణ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ ఐ.రామకృష్ణారావు, ఎం.పీ.హెచ్.ఈ.ఓ జీ.ఎస్.ఎస్.నాగు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 51 మంది ఆరోగ్యసహాయకులు విచ్చేసారు.



# కార్తికేయని ఆలయంలో చవితి వేడుకలు



**శంఖవరం , నవంబర్ 19,( ప్రభాతవార్త ) :**

పవిత్ర కార్తీక మాసం చవితి పర్వదినం పురస్కరించుకొని కత్తిపూడి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు కార్తికేయనికి ప్రీతికరమైన మంగళవారం చవితి కలిసి రావడంతో ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు ఆలయ ఆవరణలో గల పుట్ట వద్ద చవితి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మంగళవారం సందర్భంగా సాయంత్రం ఆలయ ఆవరణలో ఆకాశ దీప పూజలు నక్షత్ర హారతి చేపట్టారు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి నీ దర్శించుకున్నారు

# ఉప్పలపాడులో 108 కిలోల విభూదితో విభూదాభిషేకం



**గండేపల్లి , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం 108 కిలోల విభూదితో విభూ దాభిషేకం ఆలయ పు రోహితులు చంద్ర మౌళి సుబ్బా రావు శర్మ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బా రావు శర్మ మాట్లాడుతూ ఆరుద్ర నక్షత్రం నాడు శివునికి విబూ దాభి షేకం, పంచామృతా భిషేకం, ప్రత్యేక పూజ లు నిర్వహించడం జరి గిందన్నారు. ఈ కార్యక్ర మానికి ఇతర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి సన్నిధిలో పూజ లు, అభిషేకాలు భక్తి శ్రద్ధలతోనిర్వహించారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భారీ అన్నదానం



**గండేపల్లి , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**


16వ జాతీయ రహదారి పక్కనే గండేపల్లి మండలం మల్లేపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కార్తీక మాసం పురస్కరించుకుని భారీ అన్నదానం నిర్వహించారు. గూడెపు వెంకటేశ్వర్లు వరలక్ష్మి దంపతులు కుటుంబ సభ్యుల సహకారంతో ఈవారం అన్నదానం నిర్వహించారు. ప్రతీ మంగళ వారం భక్తుల విరాళాలతో ఆలయ కమిటీ అన్నదానం నిర్వహిస్తున్నారు.

# వాట్సాప్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ వంటి వల్ల ప్రజలను కించపరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

## రానున్న సంక్రాంతికి చట్ట విరుద్ధమైన ఆటలు మానుకోవాలి : సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.సత్య కిషోర్

**గోకవరం , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

సి ఐ వై సత్య కిషోర్ ఆధ్వర్యంలో కోరుకొండ సర్కిల్లో ఉన్న గోకవరం,కోరుకొండ,సీతానగరం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్,రామ్ కుమార్, శ్యామ్ సుందర్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి. ముఖ్య విషయాలను సూచించారు. రానున్న సంక్రాంతి సందర్భంగా సర్కిల్ పరిధిలో కోడిపందేలు సంబంధించి ఎవరైనా కోడి కత్తులు తయారు చేయ కూడదని, కోడి పందాలు ఆడుటకు స్థలములు ఎవరు ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. కోడి కత్తులు తయారుచేసిన, కోడిపందాలు ఆడుటకు స్థలములు తయారుచేసిన వారిపై క్రిమినల్ చర్యలు పెట్టడం జరుగుతుందన్నారు. బైండోవర్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. సైబర్ నేరాలకు ఎవరు బాధితులు కాకుండా సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి వాటిని అరికట్టడం ఎలా అనే అంశంపై




అలాగే ప్రజలు ఎవరూ కూడా సైబర్ క్రైమ్ బారిన పడకుండా మొబైల్ ఫోన్ కు ఏదైనా లింకులు వచ్చినట్లయితే వాటిని ఓపెన్ చేయకూడదని, అపరిచిత వ్యక్తులకు తమ యొక్క వ్యక్తిగత డేటాను షేర్ చేయకూడదని తెలిపారు. కాలేజీలు, స్కూళ్ళు, బస్టాండ్ ల వద్ద బహిరంగ ప్రదేశములలో ర్యాగింగ్ చేయకూడదని, ఒకవేళ ఎవరైనా ర్యాగింగ్ చేస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు పెట్టడం జరుగుతుందన్నారు. గంజాయి అమ్మడం ట్రాన్స్పోర్ట్ చేయడం గంజాయి తాగడం, సారా అమ్మడం తయారు చేయడం వంటివి ఎవరు చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సాప్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఉపయోగించి ఎవరినైనా కించపరిచేటట్లు చర్యలు చేసిన మాట్లాడిన వారిపై చట్టపరిమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోరుకొండ సర్కిల్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు అనగా గుండాట, పేకాట, సారా తయారు చేయడం అమ్మడం, గంజాయి త్రాగడం, ట్రాన్స్పోర్ట్ చేయడం వాటి వివరములు పోలీస్ లకు తెలియచేయాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగే ప్రదేశముల వద్ద రైడ్ లు నిర్వహిస్తామని విషయం చెప్పిన వారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని వారికి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇస్తామని చెప్పినారు. గోకవరం పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో తెలిపారు.

# నూతన మారుతీ డిజైర్ మార్కెట్లోకి విడుదల




**అమలాపురం , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ మార్కెట్లోకి నూతనం గా తీసుకువచ్చిన ఆధునికరించిన డిజైర్ వాహనాన్ని కోనసీమ జిల్లా మార్కెట్ లోకి ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ ఎంవీవీఎం కృష్ణ అమలాపురం ఎస్ బి మోటార్స్ షోరూం లో విడుదల చేసారు . ఈ సందర్భం గా కృష్ణ మాట్లాడుతూ మా ఎస్బిఐ లానే మారుతీ వాహనాలు కూడా నమ్మకానికి ప్రతీకలు అని అన్నారు. ఈ రోజు యువతరాన్ని దృష్టి లో పెట్టుకుని ఆధునీకరించడం ,5 స్టార్ సేఫ్టీ తో తీసుకురావడం ఆనందాయకం అన్నారు. సభికులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలిపారు. ఈ సందర్భం గా ఎస్ బి మోటార్స్ జీఎం మద్దుల వి ఎస్ శ్రీరామ గుప్త మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచి మేరకు నూతన డిజైర్ లో సన్ రూఫ్, 360 వ్యూ కెమెరా, లెడ్ క్రిస్టల్ విజన్ హెడ్ ల్యాంప్స్, 6 ఎయిర్ బ్యాగ్స్ ,టైర్ ప్రెషర్ మానిటర్ వంటి ఆధునిక హంగులతో తీసుకు వచ్చినట్లు తెలిపారు. నూతన జెడ్ సిరీస్ పెట్రోల్ ఇంజిన్ ద్వారా 25.71 కేఎం మైలేజ్ మరియు సీఎన్జీ మోడల్లో 33.73 కేఎం కేజీకి మైలేజ్ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ రామప్రసాద్ స్వాగతం పలికారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట / గండేపల్లి , నవంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళ వారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మల పల్లి రమేష్ ఆధ్వర్యం లో డొక్కా సీతమ్మ ఉచిత క్యాం టీన్ ను నిర్వహిస్తున్నారు . ఈరోజు డొక్కా సీతమ్మ అన్నదాన కాంటీన్ కు కిర్లంపూడి మండలం సోమరాయణంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు రాపేటి వెంకట రమణ,రాపేటి మాణిక్యం జ్ఞాపకార్థం గా వారి కుమారుడు రాపేటి వరాల వెంకట సత్య నారాయణ (చిట్టిబాబు)వరలక్ష్మి దంప తులు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వయంగా భోజనాలు వడ్డించారు.


## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,
**ఋణగ్రహీత చిరునామా: శ్రీ గ్రంధి సత్తిరాజు,** తండ్రి: గ్రంధి సత్యానందం, డి.నెం.14-196/1ఎ, కాయిర్ బోర్డు ఎదురుగా, ఫుడ్ గోడౌన్స్ దగ్గర, ధవళేశ్వరం, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా - 533125.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.03-04-2021**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 29-03-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.28,55,551/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల యాభై ఐదు వేల ఐదు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) **+ తేది.30.03.2021** నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.28.06.2021**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.01-07-2021**న (**ప్రజాశక్తి : రాజమండ్రి ఎడిషన్ (తెలుగు)** మరియు **ఇండియన్ ఎక్స్ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)**) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.03-04-2021**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

తూర్పుగోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రార్, రాజమండ్రి రూరల్ మరియు మండలం, ధవళేశ్వరం గ్రామ పంచాయితీ, ధవళేశ్వరం గ్రామం, ఆర్.ఎస్.నెం.343/2, 344, 345, 349 వద్ద డి.టి.పి.ఎ.పి. ద్వారా ఆమోదం పొందిన ఎల్.పి.నెం.239/91 ప్రకారం గల శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్స్ అను పేరు గల లే అవుట్ ప్లాట్స్ లోని 266.66 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ఖాళీ ప్లాట్ నెం.259 యావత్తు ఆస్తి శ్రీ గ్రంధి సత్తిరాజు, తండ్రి : గ్రంధి సత్యానందం గారికి చెందినది (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.12095/2018, తేది.27.11.2018 ప్రకారం). **హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.260, **పడమర:** ప్లాట్ నెం.272, **ఉత్తరం :** ప్లాట్ నెం.275 & 258.

తేది: 19-11-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ఆర్ ఓ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రీజినల్ ఆఫీస్: 10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, వివిపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03,, e-mail: sarvis@bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ పంకజ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.7995565212

### స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారు **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు** చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ "** మరియు **" అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి** పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు** ఇందుమూలముగా సూచించటమైనది. **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేది, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.**

**ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఇన్ఫ్రాటెక్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్స్,** డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **2. కుమారి. జగుపిల్ల సాయి సిరి లాస్య (పార్టనర్ & తనఖాదారు),** తండ్రి : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **3) కుమారి. జగుపిల్ల దూండి ప్రియ (పార్టనర్ & తనఖాదారు),** తండ్రి : శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు రావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **4. శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు (పార్టనర్),** తండ్రి: పోతన్న, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **5. శ్రీమతి జగుపిల్ల ఉమామహేశ్వరి (పార్టనర్),** భర్త : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **6. శ్రీ పిల్లా సింహాచలం (పార్టనర్),** తండ్రి: పిల్లా రాంబాబు, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, **7. శ్రీమతి పిల్లా సత్యవతి (పార్టనర్),** భర్త: పిల్లా సింహాచలం, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, **8. శ్రీ సోమనాధ్ నాగోతి (పార్టనర్),** తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.6-21-24, కె.టి.రోడ్డు, టైలర్ పేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520009, **9. శ్రీ నాగోతి అశోక్ కుమార్ (పార్టనర్),** తండ్రి: లేటు శ్రీ రామమూర్తి, 15-7-37/ఎ, ఇస్మాయిల్ వీధి, రామకృష్ణ పేట, కాకినాడ రూరల్, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001, **10. శ్రీ నాగోతి వెంకట నాగేశ్వరరావు (పార్టనర్),** తండ్రి: నాగోతి ఆంజనేయ దాస్, డి.నెం.1-3-26-11ఎ, పార్థసారధి వీధి, విద్యాధరపురం, కామకోటినగర్, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520012, **11. శ్రీ నాగోతి సీతారామాంజనేయులు (పార్టనర్),** తండ్రి: నాగ నరసింహారావు, డి.నెం.11-148/1, శ్రమశక్తి నగర్, శారదా పీఠం ఎదురుగా, చినముషిడివాడ, వార్డు నెం.70, పెందుర్తి, సుజాతనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -531173. **12. శ్రీ నాగోతి పాండురంగారావు (పార్టనర్),** తండ్రి: నాగోతి ఆంజనేయదాస్, డి.నెం.9-3-30, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001.

**బ్యాంక్కు రావలసిన మొత్తం బకాయి: తేది.31.03.2021 నాటికి రూ.3,56,87,042/-** (అక్షరాల మూడు కోట్ల యాభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నలభై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.01-04-2021** నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. తదుపరి ఆస్తుల విక్రయం ద్వారా గ్రహించవలసి ఉంటుంది.

**ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక):**

సమాన తనఖాలో గల కృష్ణా జిల్లా, డిఆర్ఓ, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, లంబాడిపేట, విద్యాధరపురం గ్రామ పోర్షన్, బ్లాకు నెం.16, ప్రస్తుత రెవెన్యూ వార్డు నెం.13, మున్సిపల్ వార్డు నెం.5/బి, ఎన్టిఎస్ నెం.29, అసెస్మెంట్ నెం.3845బి మరియు 3845సి, కొత్త అసెస్మెంట్ నెం.40857 మరియు 40858, ఆర్.ఎస్.నెం.40ఎ/1బిలో 484 చ॥గ॥ల విస్తీర్ణంలో డి. నెం.4-1-133తో గల ఆర్సిసి ఖాళీ నివాస స్థలం 1) కుమారి జగుపిల్ల దూండి ప్రియ మరియు 2) కుమారి జగుపిల్ల సాయి శ్రీ లాస్య గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** లింగుపల్లి రామకృష్ణ గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** ఆళ్ళ రామస్వామి గారి ఆస్తి, **ఉత్తరం:** 30.0 అ॥ల వెడల్పు రోడ్డు. జె. సాయి సిరి లాస్య మరియు జె. దూండి ప్రియ గార్లచే తనఖా పెట్టబడినది.

**రిజర్వు ధర : రూ.2,17,79,100/- (అక్షరాల రెండు కోట్ల పదిహేడు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఒక్క వంద రూపాయలు మాత్రమే)**
**ధరావత్తు : రూ.21,77,910/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే)**

**ఇ-వేలం తేది మరియు సమయం : 10-12-2024 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్లిమిటెడ్ ఆటో ఎక్స్టెన్షన్ ఉందును.**

పై ఆస్తులను **తేది.03-12-2024 నుండి 06-12-2024 వరకు ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల** వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :**https://www.bankofbaroda.in/e-auction.htm and https://ebkray.in** లింక్ను రీఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క **మొబైల్: 7995565212** ను సంప్రదించగలరు.

తేది : 19-11-2024, ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ప్లాస్టిక్ వృథా కాదిక !



దేశంతో సంబంధం లేకుండా ఉమ్మడిగా ఏదైనా సమస్య ఉందా అంటే వచ్చే సమాధానం అవును అనే. రోజురోజుకీ చెత్త రూపంలో ఇది భూమి మీద పోగవుతూనే ఉంది. సముద్రజీవుల పట్లా మారుతోంది. బ్యూటీ పరిశ్రమ వాటా ఎక్కువే ఏమీ చేయలేమని అంతా ఊరుకుంటే ప్రమాదం పెరిగిపోతుంది కదా? ఇదే ఆలోచించింది అంతర్జాతీయ బ్యూటీ ఉత్పత్తుల సంస్థ 'బాడీషాప్'. పరిష్కారం కోసం 'ప్లాస్టిక్స్ ఫర్ చేంజ్' సంస్థతో చేయి కలిపింది. దీనిద్వారా ముంబయి బెంగళూరు సహా ఎన్నో నగరాల్లో సేకరించిన ప్లాస్టిక్‌ని రీసైకిల్ చేసి, తిరిగి వాడుతోంది. మొద షాంపూ బాటిళ్ల కోసం ఈ ప్లాస్టిక్‌ని వాడదామను కున్నా.. తరువాత ఇతర వస్తువులకు కొనసాగించారు. అంతేకాదు, దీన్నో ఉపాధి మార్గంగానూ మలిచారు. కేవలం దేశంలోనే 15 లక్షలకుపైగా చెత్త సేకరించేవారు ఉన్నారు. వారిలో సగంమంది ఆడవాళ్లే. నగరాల్ని చెత్త లేకుండా ఉంచడానికి వాళ్లెంత కష్టపడుతున్నారో. కానీ వారికి కనీస గౌరవం ఉండదు. ఆ కలుషిత వాతావరణంలో అనారోగ్యాలపాలు అవుతారు. అలాంటివారికి ఆసరాగా నిలబడుతోంది ప్లా ఫర్ చేంజ్. ఆరోగ్యం, చదువు, ఆర్థిక అంశాల్లో సాయపడుతోంది.

వారితో కలిసి మానవతా పర్యావరణానికి సాయపడాలనుకున్నాం. కొంతమందికి ఉపాధి కల్పించినట్లూ అవుతుందని చేతులు కలిపాం. రీసైక్లింగ్ క్రతువులో మహిళలకే అధిక ప్రాధాన్యమిచ్చాం. చెత్త సేకరించడం, అందులో పనికొచ్చేవాటిని శుభ్రపరిచి రీసైకిల్ చేయడం వంటి విధి అని బాడీషాప్ ఇండియా సీఈ వ్రతి మల్హోత్రా చెప్పారు. వీరి కారణంగా వేలమంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. వాళ్ల ఆరోగ్యం దృష్ట్యా పీపీ కిట్లు అందించారు. అంతేకాదు, దేశవ్యాప్తంగా తమ దుకాణాల్లో నుంచి కొంతమంది ఎంపికచేసి, చెత్త సేకరించే మహిళలకు ఈబైౖ స్కిల్స్ బహుమతిగా ఇచ్చారు. 2019 నుంచి మొదలైన ఈ క్రతువులో పదికోట్లకు పైగా బాటిళ్లను రీసైకిల్ చేశారు. దక్షిణాదినే రెండువేలకుపైగా మందికి ఉపాధి కల్పించారు. ప్లాస్టిక్కి వ్యతిరేకంగా వీరి ప్రయత్నాన్ని అభినందించాల్సిందే కదూ! □



# మరణాన్ని జయించి విజేతగా నిలిచి..



**కలిమిలేముల మాటేలా ఉన్నా... అవయవాలన్నీ సక్రమంగా పనిచేస్తున్నప్పుడూ, అన్ని సౌకర్యాలూ అందుబాటులో ఉన్నప్పుడు అవకాశాలను అందిపుచ్చుకోవడం, విజేతలుగా నిలవడం ఆచరించడమే. కానీ, సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతూ కూడా... విజేతలవ్వడం కొందరికే సాధ్యం. అందుకు ఉదాహరణే ఈ భవాని. ఓ ప్రమాదంలో చేతినీ, ఎంతగానో ఇష్టపడే తండ్రినీ కోల్పోయిన పారా అథ్లెట్‌గా జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో దూసుకుపోతున్న ఆమె గూర్చి తెలుసుకుందాం..**

'ఆటల్లో దేశానికి పతకం తీసుకురావాలన్న' నాన్న కోరికనూ, లోపాన్ని అధిగమించి... ఆ స్ఫూర్తిని మరికొంతమందికి అందించామని చెప్పిన అమ్మ మాటనూ నెరవేర్చాలనే తపనతో ముందుకు సాగుతున్నా. మాది నెల్లూరు జిల్లా ముత్తుకూరు. నాన్న, చంద్రయ్య, అమ్మ బుజ్జమ్మ. వాళ్లిద్దరూ కూలి పనులకు వెళ్తేనే కానీ పూటగడవని కుటుంబం. నాన్నకు ఆటలంటే ఇష్టం. ఆయన ప్రోత్సాహంతో చిన్నప్పటి నుంచీ క్రీడల్లో పాల్గొనడం ప్రారంభించా. ఐదోతరగతికి వచ్చేసరికి జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించినందుకు భుజాలపై ఎత్తుకుని మాకాలనీ అంతా ఊరేగించి సంబర పడిపోయారు. ఏదో ఒకరోజు నా కూతురు దేశం కోసం పతకాలు తెస్తుందని గొప్పగా చెప్పేవారు. నేనూ అంతే.. ఎప్పుడూ ఆటల్లోనే మునిగితేలేదాన్ని. ఇలా హాయిగా సాగిపోతోన్న మా జీవితాల్ని ఓ ప్రమాదం తలకిందులు చేసేసింది.

**ఆ బాధే ఎక్కువ...** అది 2009... నాకు అప్పటికి పదేళ్లు. ఆ రోజు స్కూలుకి సెలవు కావడంతో స్నేహితులమంతా కలసి అక్కడే ఉన్న ఓ లారీ ఎక్కి ఆడుకుంటున్నాం. ఆకస్మాత్తుగా ఏమయ్యిందో ఏమో కానీ, ఓ విద్యుత్ తీగ తెగి నా మీద పడిపోయింది. అందరూ భయంతో కేకలు వేస్తున్నారు. నా దగ్గరికి వచ్చే సాహసం చేయలేకపోతున్నారు. నాన్న నన్ను కాపాడుకోవాలని ఏవో ప్రయత్నాలు చేస్తూ.... ఆయన షాక్‌కి సిద్ధపడ్డారు. ఆపై కాసేపటికి ప్రాణాలు వదిలేశారు. ఒళ్లంతా గాయాలైన నన్ను ఆసుపత్రిలో చేర్చారు. డాక్టర్లు కుడి చేతిని భుజం వరకూ తీసేశారు. దానికంటే నాన్న లేరని తెలిసి బాధపడిందే ఎక్కువ. అమ్మ మాత్రం బాధను గుండెల్లోనే దిగమింగుకుంది. నాలో మనో నిబ్బరం కలిగించడానికి చేయని ప్రయత్నం లేదు. మరోపక్క నాన్న పోవడంతో ఆర్థికంగానూ చితికిపోయాం.

**ఎన్నో కష్టాలు...**రెండు నెలలకు నెమ్మదిగా కోలుకున్నా. కానీ, స్నేహితులంతా దూరమయ్యారు. ఆటలు లేవు. దాంతో బయటికి వెళ్లాలనిపించేది కాదు. ఒంటరిగా ఇంట్లోనే ఎక్కువ సమయం గడిపేదాన్ని. నా పరిస్థితి చూసి అమ్మ భయపడింది. నాకు చేయి లేదనే లోపాన్ని మరచిపోయేలా చేయాలనుకుంది. ఆటల్లో పడితే తిరిగి మామూలు మనిషి అవుతానని నమ్మింది. నన్ను ఒప్పించి మైదానానికి పంపించింది. తను కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఒక్కోసారి కూలి పనులకు కూడా వెళ్లలేకపోయేది. అయినా, నిత్యం తన మాటలతో నాకు ధైర్యం నూరిపోసేది, అమ్మ శ్రమను చూడక నాలో కసి పెరిగింది.

సెలవుల్లో నేనూ తనకి తోడుగా పనులకు వెళ్లేదాన్ని, ఇంటర్ నుంచి పత్రికలు చదవడం అలవాటయ్యింది. ఈ కోరికనే పారాలింపిక్ క్రీడాకారిణుల విజయగాథల్ని నాకెంతో స్ఫూర్తి నింపాయి. నాకో లక్ష్యన్ని ఏర్పరిచాయి. డిగ్రీ మొదటి ఏడాదిలో ఉండగా పారాక్రీడాకారుల శిక్షణకు సంబంధించిన నోటిఫికేషన్ పత్రికలో చూశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కోచ్ జస్పిం సాయంతో శిక్షణ తీసుకోవడం ప్రారంభించా. రోజూ మా ఊరి నుంచి నెల్లూరు వెళ్లి సాధన చేసొచ్చేదాన్ని. ఏలూరులోని స్టేడియంలో జరిగిన పోటీల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి పతకం సాధించా. అలా 2018 నుంచి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం ఆరంభించా, 2023లో అంతర్జాతీయ స్థాయి పోటీలకు అవకాశం వచ్చింది. ఎంట్రీ ఫీజు కోసం అప్పు చేసి థాయ్‌లాండ్‌లో జరిగిన వరల్డ్ ఎబిలిటీ సపోర్ట్ గేమ్స్ ఆడి కాస్యం అందుకుంది. ఇటీవల బెంగళూరులో జరిగిన ఓపెన్ ఇంటర్నేషనల్ ర్యాంకింగ్ పోటీల్లో వంద మీటర్ల పరుగు పందెంలో వెండి, లాంగ్ జంప్‌లో కాంస్య పతకాలు సాధించారు. నిజానికి పరుగు పందెంలో వేగం పెరగాలంటే రెండు చేతులూ అవసరం. ఒక్క చేత్తో నెగ్గుకు రావడం కష్టమే అయినా కఠోర సాధనతో అది సాధ్యమైంది. నిన్నటిదాకా వైకల్యంతో నువ్వేం ఆడతావ్... చదువుకుని ఉద్యోగం సాధించుకో అని సలహా ఇచ్చిన వారితోనూ శభాష్ అనిపించుకుంటున్నా, డిగ్రీ పూర్తయింది. ఇక, పారాలింపిక్ క్రీడల్లో పతకాన్ని సాధించి. దేశం, నాన్న రుణాన్ని తీర్చుకోవడమే నా ముందున్న లక్ష్యం, □

# చర్మ సంరక్షణ కోసం..

అందాన్ని సంరక్షించడంలో అత్యవసర నూనెల పాత్ర కీలకం. పెప్పర్మెంట్ నూనె కూడా దీనికి మినహాయింపు కాదు. మొటిమలు, చర్మం నిర్జీవంగా మారడం, పొడిబారి పోవడం.. వంటి పలు సౌందర్య సమస్యలకు దీని పరిష్కారం లభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ నూనెను ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం..!

**ఆలివ్ నూనెతో..** గిన్నెలో మూడు టేబుల్స్పూన్ల ఉప్పు, రెండు చెంచాల ఆలివ్ నూనె, నాలుగు చుక్కల పెప్పర్మెంట్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలి. దీనితో ముఖం, మెడను



మృదువుగా, గుండ్రంగా రుద్దుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం స్క్రబ్లా పనిచేసి చర్మంపై చేరిన మురికి, మృత కణాన్ని తొలగిస్తుంది. ఫలితంగా చర్మం అందంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది.

**జోజోబా ఆయిల్...**విటమిన్ 'ఇ' నూనె, జోజోబా ఆయిల్ను సమపాళ్లలో కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. దీనికి కొన్ని చుక్కల పెప్పర్మెంట్ నూనెను కూడా కలపాలి. ముఖానికి మొటిమలు ఎక్కువగా ఉన్న వారు ఈ మిశ్రమాన్ని రోజూ రాత్రి నిద్రపోయే ముందు నేరుగా మొటిమలపై రాయడం.. కొన్ని రోజుల్లోనే మొటిమలు తగ్గడం గమనించవచ్చు.

**కీరాదోసతో..** రెండు చెంచాల కీరాదోస తురుము, టీస్పూన్ పెప్పర్మెంట్ ఆయిల్ తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. రెండు టీస్పూన్ల గ్రీన్ క్లే (ఇది సూపర్ మార్కెట్లలో, ఆన్‌లైన్ స్టోర్స్‌లో



లభిస్తుంది కూడా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్ వేసుకొని పూర్తిగా ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే చర్మం తాజాగా మారుతుంది. అలా ఇది చర్మం జిడ్డుగా మారకుండా కూడా కాపాడుతుంది.

**పంచదారతో..** గిన్నెలో రెండు కప్పుల పంచదార, పావుకప్పు బాదం నూనె, టీ స్పూన్ పెప్పర్మెంట్ నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఒకవేళ ఈ మిశ్రమం మరీ జారుడుగా కనిపిస్తే ఇంకాస్త పంచదార వేసి కలుపుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో భద్రపరచుకొని నెల రోజుల పాటు ఉపయోగించుకోవచ్చు. రోజూ స్నానం చేయడానికి ముందు ఈ మిశ్రమంతో శరీరాన్ని మర్దన చేసుకున్నప్పుడు చర్మం కోల్పోయిన తేమను తిరిగి పొందడంతో పాటు మృదువుగా తయారవుతుంది. ఇక్కడ చేర్చవన్నీ సహజమైన పదార్థాలే అయినా.. వాడే ముందు చర్మ తత్వానికి సరిపడుతుందో లేదో నిపుణులను సంప్రదించి తెలుసుకోవాలి. అలాగే ఒకసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిది. □

# మీపై అజమాయిషీ చేస్తున్నారా?

**భార్యాభర్తల్లో ఇద్దరూ సమానమే! కానీ కొంతమంది భర్తలు తమ భార్యలపై అజమాయిషీ చెలాయించాలని చూస్తారు. అలాంటి వారిని 'ఆల్ఫా హస్బెండ్' అంటారు.** అయితే ఇలాంటి వాళ్లతో గొడవకు దిగకుండా, అదే సమయంలో ఆత్మ గౌరవాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలంటున్నారు నిపుణులు.



**నచ్చజెప్పండి!**

భార్యాభర్తల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవు తుందంటారు. ఈ నియమం పెత్తనం చెలాయించే భర్త విషయంలోనూ వర్తిస్తుంది. అయితే ఎదుటివ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదు. తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు.. తన ప్రవర్తన వల్ల మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పండి. ఇద్దరి మధ్య జరిగే ఈ వాదనల వల్ల ఇటు మీరు, అటు మీ పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయండి. అలాగే వారు ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా నేరుగా అడగచ్చు. ఇలా మధ్య జరిగే సానుకూల చర్చనైనా మీ ఇద్దరిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉంటుంది.

**ఆత్మన్యూనత వద్దు....**

అకారణంగా ఎదుటి వ్యక్తి మనపై పెత్తనం చెలాయిస్తున్నారంటే ఆత్మన్యూనతకు గురవడం హజం. ఇలాంటప్పుడే ఇతరులతో పోల్చుకోవడం, ఆత్మవిశ్వాసం కోల్పోవడం.. జరుగుతుంటాయి. ఇలాంటి ప్రతికూల భావనలు శారీరకంగా, మానసికంగా కుంగదీయడంతో అనుబంధానికి అవరోధాలుగా మారుతుంటాయి. ఈ ఆఫర్ మీపై మీరు నమ్మకం, గౌరవం డోల్పోకుండా ఉండేందుకు స్వీయ ప్రేమను పెంచుకోవడం ముఖ్యం, నచ్చిన పనులు చేయడం ఇష్టమైన వ్యాపకాలపై దృష్టి పెట్టడం వల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది.



**ఆధారపడద్దు! ..** ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే, వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలామంది భర్తలు పెత్తనం చెలాయించాలని చూస్తారు. ఈ కావలసిన వా పూచిక పుల్లలా తీసిపడేస్తుంటారు.

వాళ్ల నిర్ణయాలను, అభిప్రాయాలను ఏమాత్రం గౌరవించరు. భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధ ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతుంటారు ఇలాంటి చాలామంది భార్యలు. నిజంగా మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని మీరు నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు ఈ మీ చదువు, ట్యాలెంట్‌కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయండి. ఒకవేళ వాళ్ల అడ్డుపడకుండా.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయండి. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం రెట్టింపవుతాయి. ఇది పరోక్షంగా అనుబంధానికీ మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

**ఆఖరీ ప్రయత్నంగా..!** ఎదుటివారు తమని తక్కువ చేసి చూస్తున్నారంటేనే కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని ఎంత ప్రయత్నించినా వాళ్ల మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవలు చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జటిలమవుతుంది. కాబట్టి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా ఇద్దరూ కలిసి మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్‌కి వెళ్లడం మంచిది. మీవారి ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం.. దీనివల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది. □

# అభినయంతో పాఠాలు !

విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు కొందరు టీచర్లు వినూత్న శిక్షణని ఎంచుకుంటారు. బిహార్‌కు చెందిన ఖుష్బూ ఆనంద్ అనే ఉపాధ్యాయిని కూడా అలాంటి ప్రయత్నమే చేశారు. అలా ఆమె డ్యాన్స్ చేస్తూ పిల్లలకు అక్షరాలు నేర్పుతున్న వీడియో ఒకటి సోషల్‌డియాలో తెగ వైరల్ అవుతోంది. అందులో ఆమె బోర్డుపై రాసి ఉంచిన అచ్చులు, హల్లులు, కొమ్ములూ, దీర్ఘాలను పిల్లలకు అర్థమ య్యేలా తన హావభావాలతో బోధించే ప్రయత్నం చేస్తున్నారు. చిన్నారుల తోనూ సాధన చేస్తున్నారు. తాజాగా వైరల్ అయిన వీడియోను తక్కువ సమయంలో లక్షల మంది చూశారు. వారిలో కొందరు మేం చదువుకునేటప్పుడు ఇలాంటి టీచర్ లేరే అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. మరికొందరు ఆవిడ ఆలోచనను, సృజనాత్మకతను కొనియాడుతున్నారు. పిల్లలకు పాఠాలు అర్థమయ్యేలా చేయాలంటే మనమూ కొన్నిసార్లు పిల్లలమైపోయి వారికి చెప్పాలి. అప్పుడే వారు ఉత్సాహంగా నేర్చుకుంటారు. పాఠాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయిఖి అంటారామె. □



# పెరుగు జుట్టుకీ మంచిదే !

పెరుగు.. పొట్టకే కాదు.. జుట్టుకీ మంచిదే అంటున్నారు. పెరుగుతో కలిపి వేసుకునే కొన్ని హెయిర్ ప్యాక్స్ సమస్యలను పోగొట్టి వెంట్రుకలకు బలాన్ని మెరుపునూ ఇస్తాయి. ఇదిగో ఈ ప్యాక్స్ ఇలాంటివే.

.. పసెరుగు, మినుములతో..

జుట్టు మృదువుగా, బలంగా కావాలంటే ఈ ప్యాక్ ప్రయత్నించండి.

**కావాల్సినవి :** మినుములుఅర కప్పు, పెరుగు–అర కప్పు.

**ప్యాక్ ఇలా!** మినుముల్ని రాత్రంతా నానబెట్టుకొని ఉయాన్నే మెత్తటి పేస్ట్‌లాగా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని పెరుగులో వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు, జుట్టు మొత్తానికీ పట్టించాలి. అరగంట తర్వాత సాంపూతో తల స్నానం చేయాలి. ఈ ప్యాక్ వల్ల జుట్టు దృఢంగా మృదువుగా అందంగా తయారవుతుంది.

◆ ఈ ప్యాక్ వారానికి రెండుసార్లు వేసుకుంటే మెరుగైన ఫలితం ఉంటుంది. మీ జుట్టు చివర్లు చిట్లిపోయి ఎక్కువగా జుట్టు రాలి పోతోందా?



అయితే ఈ ప్యాక్ ట్రై చేసి చూడండి.

**కావాల్సినవి :** ◆ గడ్డ పెరుగు–ఒక కప్పు, మెంతులు–పావు కప్పు.

ప్యాక్ ఇలా ! మెందుగా మెంతుల్ని మిక్సీ పట్టుకోవాలి. ఇలా తయారైన పొడిని పెరుగులో వేసి పేస్ట్‌లా అయ్యేంత వరకు కలుపుతూనే ఉండాలి. ఈ పేస్ట్‌ని జుట్టు మొదళ్ల నుంచి చివర్ల వరకు, మాడుకూ పట్టించి గంట పాటు అలాగే ఉంచుకోవాలి. తర్వాత షాంపూతో తలస్నానంన చేసి కండిషనర్ రాసుకోవాలి.

ఈ ప్యాక్‌లో ఉపయోగించిన మెంతుల వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉండడంతో పాటు చివర్లు చిట్లిపోవడాన్ని తగ్గిస్తుంది. అలాగే జుట్టు ఎక్కువగా రాలిపోవడాన్ని అరికడుతుంది.

గుర్తుంచుకోండి..◆ 1. ఈ ప్యాక్‌ను పొడిగా ఉన్న జుట్టు పైనే అప్లై చేసుకోవావలి. ◆ వారానికోసారి ఈ ప్యాక్ ట్రై చేయచ్చు. ◆ వేసుకోవడానికి కనీసం రెండు గంటల ముందే ఈ ప్యాక్ తయారు చేసి పెట్టుకోవాలి. చూశారుగా.. పెరుగు జుట్టు సమస్యలను ఎలా పోగొడుతుందో.. కాబట్టి ఇలాంటి సహజసిద్ధమైన, సులభంగా తయారు చేసుకునే హెయిర్ ప్యాక్స్ ప్రయత్నించి ఎలాంటిదుష్ప్రభావాల బారిన పడకుండా మీకురులను కాపాడుకోండి. అయితే ఈ క్రమంలో తలస్నానానికి ఉపయోగించే షాంపై గాఢత తక్కువగా ఉండేలా జాగ్రత్తపడండి. □

ఆధ్యాత్మికం

# బోళా శంకరుడు

**శివాయ విష్ణు రూప.ఆయ శివరూపాయ విష్ణవే శివశ్య హృదయం విష్ణో విష్ణో శ్చం హృదయం శివః**

రూపాలు వేరైనా శివకేశవులు ఒక్కరే అనుకుంటే అలంకరా ప్రియహో విష్ణు! అభిషేక ప్రియ! శివహః అన్నట్లుగా పాలకడలిలో శేషతల్పంపై లక్ష్మీ సమేతుడై పవళించే శ్రీమహా విష్ణువు పర్వాలంకరణ భూషితడద్దై కన్నులపండుగగా ధర్శనం ఇస్తే సదాశివుడు మాత్రం కైలాసంలో మంచు కొండల మధ్య జటా జూటధారిగా మెడలో సర్ప పరంతో గరళకంఘుడిగా పులితోలు ఆసనంగా శూల పాణిగా నిరాడంబరంగా భక్త జనపాలుడై లయకారుడై వరాలిచ్చేవాడే, శంకరుడుగా పూజలందుకుంటాడు. కానీ ముక్కంటి అయిన ఈశ్వరుడు ఆగ్రహం కలిగితే మూడో కన్ను విప్పి ప్రపంచాన్నే దహించగల రుద్రుడు. దయాహృదయం కలిగి. భక్త సులభుడిగా అభయం ఇచ్చి కాపాడే కరునామయుడు. అందుకే మన పురానాల ప్రకారం దానవులు శివతత్వం తెలిసిన వారై, ఆయనను ఆశ్రయించి జపాలు చేసి, తాము కోరిన వరాలు పొంది, ఆ తరువాత శివ సాయుధ్యం పొందారు. యుగయుగాలు తపమాచరించినా శ్రీ మహా విష్ణువు ప్రత్యక్షం కావడం కష్టం అయితే బోళాశంకరుడు మాత్రం తన చెంతకు చేరే వారిని త్వరిత గతిని తన దర్శన భాగ్యం కలుగజేసి తరింపచేసే, శివుడు లేని ప్రదేశం ఉండదు అనేలా ఆయన అన్ని వేళలా అభిషేక ప్రియుడుగా ఆరాధనలు అందుకుంటాడు. సాధు స్వభావులను, రాక్షసులను కూడా శివుడు సమానంగా కటాక్షిస్తూ ఉన్న ఫలితంగా హిరణ్య కశిపుడు భస్మాసురుడు మొదలుగా అసురులెందరో వారు కోరిన వరాలను గ్రహించారు ముక్తిపొందారు. ద్వాదశ జ్యోతిర్లింగాలుగా, సౌ రాష్ట్ర సోమనాథుడు శ్రీశైల మల్లికార్జునుడు ఉజ్జయిని మహాకాళుడు. ఓంకారుడుగా అమరేశ్వరం వైద్యనాథుడిగా, భీమశంకరుడై రామేశ్వరుడై దారుకావన నాగేశ్వరుడుగా వారనాశి విశ్వేశ్వరుడు గౌతమీతట త్రయంబకేశ్వరుడు. కేదార హిమవత్ వృష్ఠి, విష్వేశ్వరుడుగా, శివ క్షేత్రాలు పవిత్ర కార్తీకంలో పలు భక్తులు శివాభిషేకాలు, పూజలు గావించి పునీతులై ఆయా ఆలయాల దర్శనంతో పారవశ్యం పొందుతారు. పంచారామాలైన, ద్రాక్షా రామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, భీమారామం, శివనిలయాలైన ఆ రామాలు, నందివాహనుడు శివుడి ఎందుటనే ఎప్పుడూ, కనపడే స్వామి నందిమదనకాంకారి అయిన పరమేశ్వరుడు పార్వతీ సమేతంగా నాట్య ప్రియుడై, ప్రమథ గణాలతో తాండివించేన నటరాజు. బాలుడైన ధృవుడికి దీర్ఘాయుష ప్రసాదించి, నక్షత్రంగా నిలిపిన హరుడి మహత్యాలు వర్ణింప సాధ్యంకావు 'ఓం నమశ్శివాయ' పంచాక్షరీ మంత్రం జపిస్తే చాలు పత్రం, పుష్పం ఫలంతోయం అన్నట్లుగా కేవలం నీటితో అనుగ్రహించే గంగాధరుడు కార్తీక మాసం శివలయాలు శక్తి సందోహంతో కళకళలాడుతూ పుణ్యం ప్రసాదించేపవిత్ర స్థలాలు దర్శనీయ క్షేత్రాలు.

యం.వి రమణకుమారి...



# ఎగ్‌ప్లాంట్ పిజ్జా



**తయారీకి కావలసిన పదార్థాలు :**

ఎగ్‌ప్లాంట్ (పెద్ద వంకాయ): ఒకటి, టమాట: ఒకటి, పిజ్జా సాస్: అర కప్పు, తురిమిన చీజ్: అర కప్పు, పార్సిమెన్: పావు కప్పు, ఆలివ్స్: పావు కప్పు, ఆలివ్ ఆయిల్: అర కప్పు, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం:** ఎగ్‌ప్లాంట్‌ను కాస్త మందంగా గుండ్రటి ముక్కల్లా కోయాలి. కోసిన ముక్కల్ని ఒక ప్లేట్‌పై పరిచి పైనుంచి ఆలివ్ ఆయిల్ వేసి పదిహేను నిమిషాల పాటు 180 డిగ్రీల వద్ద ఒవెన్‌లో బేక్ చేయాలి. బేక్ అయిన ముక్కలపై పిజ్జా సాస్, చీజ్ తురుము, పార్సిమెన్ వేసి పైనుంచి ముక్కలు చేసిన ఆలివ్స్, సన్నగా, గుండ్రంగా కోసిన టమాట ముక్కలు పెట్టి మరో పదినిమిషాలు బేక్ చేయాలి. చివరగా పైనుంచి కొత్తిమీర చల్లుకుంటే వేడివేడిగా నోరూరించే ఎగ్‌ప్లాంట్ పిజ్జా సిద్ధం. □

## చెలి చిట్కా

సున్నము లేదా బెల్లముగాని కోడిగుడ్లు సొనను అందులో కలిపి చాతీపై పట్టువేయవలెను. ఊపిరిగొట్టు నొప్పి తగ్గును. □

# పుష్ప 2 ట్రైలర్ లాంచ్

మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తూ ప్రేక్షకులు ముందుకు రాబోతున్న చిత్రం పుష్ప 2. పుష్ప 1కు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. సుమారు పార్ట్ 1 వచ్చిన రెండు సంవత్సరాల తర్వాత ఈ చిత్రం రావడం విశేషం. దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడిగా నవీన్ నూలి ఎడిటర్‌గా ఈ చిత్రానికి పనిచేయడం మరింత విశేషం. సునీల్, ఫాహద్ ఫాజిల్, అనసూయ భరద్వాజ్, రావు రమేష్, జగపతిబాబు తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మైత్రి మూవీ మేకర్స్ నవీన్ మాట్లాడుతూ, 'పాట్నా ప్రజలందరికీ నమస్కారం. ఇంతటి అభిమానాన్ని మేము పాట్నా నుండి అస్సలు ఊహించలేదు. ఈ చిత్రం ఇంతటి విజయవంతమైన ప్రయాణం కావడానికి ముఖ్య కారణం అయిన స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్. అంతేకాకుండా చిత్రంగా పనిచేసిన ప్రతిఒక్కరూ ఎంతో కష్టపడి పని చేసారు. దానికి నాకు ఎంత సంతోషంగా ఉంది అన్నారు. మైత్రి మూవీమేకర్ రవి మాట్లాడుతూ, మేము ఇప్పటికీ ఎన్నో చిత్రాలను చేశాము. ఎన్నో ఈవెంట్స్ కూడా చేశాము. కానీ ఒక ట్రైలర్ను ఇలా విడుదల చేయడం అనేది మొదటిసారిగా జరుగుతుంది. పాట్నా నుండి ఇంతటి అభిమానాన్ని మేము ఊహించలేదు అన్నారు. చిత్ర డిస్ట్రిబ్యూటర్ అనిల్ తడాని మాట్లాడుతూ, 'ఈ చిత్రానికి ఇంతటి జనాదరణ పొందడం ఎంతో సంతోషకరంగా ఉంది. అల్లు అర్జున్ ఇటువంటి చరిత్రను సృష్టించారు. ఇదే నేను థియేటర్లో కూడా చూడాలనుకుంటున్నాను అన్నారు. బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ సేన సాహెబ్ మాట్లాడుతూ, 'పుష్ప 2 ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని బీహార్‌లోని పాట్నాలో నిర్వహించడం నాకు ఎంత సంతోషంగా ఉంది. బీహార్ ప్రభుత్వం తరఫున అలాగే ముఖ్యమంత్రి తరఫున చిత్ర బృందానికి మాకృతజ్ఞతలు అందజేస్తున్నాము. అలాగే ఈ కార్యక్రమం ఇలా విజయం సాధించడానికి తోడ్పడిన పోలీసులు, అభిమానులు అందరూకలను, కళాకారులను సపోర్ట్ చేసేవారు కావడం సంతోషకరం.



# 'దేవకి నందన వాసుదేవ'లో నటించడం నా అదృష్టం

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ దేవకి నందన వాసుదేవతో అలరించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి గుణ 369తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ కథ అందించారు. మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. నవంబర్ 22 ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మానస వారణాసి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మీ నేపథ్యం గురించి చెప్పండి?**

నేను హైదరాబాదులోనే పుట్టాను. టెన్త్ క్లాస్ వరకు మలేషియాలో చదువుకున్నాను. హైదరాబాదులో ఇంజినీరింగ్ చేశాను. కార్పొరేట్లో జాబ్ చేశాను. తర్వాత మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్నాను. మిస్ ఇండియా టైటిల్ గెలిచాను. మిస్ వరల్డ్ పోటీల్లో ఇండియాని రిప్రజెంట్ చేశాను. తర్వాత జాబ్ చేసుకోవాలా? ఈ అవకాశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలా? అని అలోచిస్తున్నపుడు మూవీ వర్క్ షాప్స్‌కి వెళ్లాను. అక్కడ సినిమా మీద పాషన్ పుట్టింది. అక్కడే యాక్టింగ్‌పై కాన్ఫిడెన్స్ వచ్చింది. కొన్ని అడిషన్స్ ఇచ్చాను. సినిమా గురించి నేర్చుకుంటున్నాను. ఇది నాకు కొత్త ప్రపంచం. దేవకి నందన వాసుదేవ లాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**

నాక్యారెక్టర్ పేరు సత్యభామ. తను విజయనగరం అమ్మాయి. ఈ సినిమా విజయనగరం బ్యాక్ డ్రాప్‌లో ఉంటుంది. సత్యభామ వెరీ ప్లే ఫుల్, లవ్ బుల్, మిస్టీరి యస్ గర్ల్. ఎలాంటికష్టం వచ్చినా ధైర్యంతో నిలబడే అమ్మాయి.


హీరోయిన్ మానస వారణాసి


మేఘా శుక్లా నయా లుక్

# 'ఉద్వేగం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

కళా సృష్టి ఇంటర్నేషనల్, మణిదీప్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మహిపాల్ రెడ్డి దర్శకత్వంలో జి శంకర్, ఎల్ మధు నిర్మాతలుగా ప్రేక్షకులు ముందుకు రాబోతున్న చిత్రం ఉద్వేగం. ఈ చిత్రానికి అజయ్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా కార్తీక్ కొడగండ్ల సంగీతాన్ని అందించారు. త్రిగున్ ముఖ్యపాత్రలో నటించినున్న ఈ చిత్రంలో దీప్సిక కథానాయికగా నటించగా శ్రీకాంత్ భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాలకృష్ణ, శివకృష్ణ, అంజలి తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రం టీజర్ సెన్సేషనల్ డైరెక్టర్ ఆర్జీవి చేతుల మీదగా విడుదల కావడం జరిగింది. చిత్రం టీజర్ చూస్తుంటే ఎంతో కష్టపడి తీశారని, అలాగే యాక్టర్ త్రిగున్‌కు 25వ చిత్రం కావడం విశేషమని ఆర్జీవి అన్నారు. ఈ సందర్భంగా పరుచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ, నేను విలన్ గా చేసిన పాత్రలు చూసి కొంతమంది మీరు మంచివారు విలన్ పాత్రలు ఎందుకు చేస్తున్నారని అడిగినందుకు అలాంటి పాత్రలు చేయకూడదు అని నిర్ణయించుకున్నాను. ఆ తర్వాత ప్రజాస్వామ్యం అనే సినిమాలో ఒక మంచి పాత్ర చిన్న పాత్ర అయినా



కూడా చేసి మెప్పించాను. చిన్న సినిమాగా కాకుండా ఒక మంచి సినిమాగా ఈ సినిమాను ప్రేక్షకులు చూసి ఆదరించి విజయం చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. కౌశల్ మాట్లాడుతూ, సినిమా అంటేనే ఒక ఉద్వేగం. సినిమా కోసం అందరూ కష్టపడి పని చేస్తారు. అదేవిధంగా ఈ ఉద్వేగం టీం కూడా ఎంతో కష్టపడి ఈ సినిమా కోసం పని చేసి మంచి సినిమాని తీశారు. సీనియర్ యాక్టర్ సురేష్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో మీడియా చాలా పవర్ ఫుల్‌గా ఉంది. చిన్న సినిమాకు కాకుండా ఒక మంచి సినిమా ట్రై చేయండి అని మీడియా చెప్తే కచ్చితంగా చిన్న సినిమాలకి సపోర్ట్ చేసినట్టు ఉంటుంది అన్నారు. ప్రొడ్యూసర్స్ శంకర్ మరియు మధు మాట్లాడుతూ,ఈ సినిమా కథ వినగానే నచ్చి సినిమాని స్టార్ట్ చేసాం. అడగగానే ఈ సినిమాలో చేయడానికి ఒప్పుకున్న పరుచూరి గోపాలకృష్ణకి సురేష్‌కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము అన్నారు. దర్శకుడు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, నన్ను నమ్మి ఈ సినిమాని నాకు ఇచ్చిన మన నిర్మాతలకి అదే విధంగా ఈ సినిమాల్లో నటించడానికి ఒప్పుకున్న పర్చూరు గోపాలకృష్ణకి సురేష్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. హీరో త్రిగున్ మాట్లాడుతూ, ప్రతి సక్సెస్ఫుల్ హీరో వెనకాల ఒక రైటర్‌ఉంటాడు. అలా ఎంతోమంది హీరోల వెనకాల పిల్లర్గా నిలబడి సపోర్ట్ చేసిన పరుచూరి గోపాలకృష్ణ ముందు ఈ రోజు నేను నిలబడ్డం ఆయనతో కలిసి నటించడం నా అదృష్టం.

# 'కాంతార చాప్టర్ 1' రెడీ

కన్నడ స్టార్ రిషభ్ శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తోన్నహైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కాంతారచాప్టర్ 1. ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ కాంతార సినిమాకు ప్రీక్వెల్‌గా ఈ సినిమా సిద్ధమవుతోంది. రిషభ్ స్వీయ దర్శకత్వంలో హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. 2025 అక్టోబర్ 2న కాంతార చాప్టర్ 1 వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఇండియాలో దసరా బిగ్గెస్ట్ సీజన్. దేశవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న కాంతార చాప్టర్ 1 రిలీజ్‌కు ఇది పర్ఫెక్ట్ టైమ్. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రిషభ్ శెట్టి ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. ఒక చేతిలో త్రిశూలం మరో చేతిలో గొడ్డలి పట్టుకొని లెజెండ్‌గా కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. హోంబాలే ఫిల్మ్స్ హైక్యాలిబర్, బిగ్గెస్ట్ ప్రాజెక్ట్స్‌తో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. భారతీయ ప్రేక్షకులకు అద్భుతమైన మూవీస్ అందించాలనే విజన్‌తో సినిమాని నిర్మిస్తున్న నిర్మాణ హోంబాలే ఫిల్మ్స్‌లో వచ్చిన కాంతార వరల్డ్ వైడ్ బిగ్గెస్ట్ హిట్ అయ్యింది. తెలుగులో ఈ సినిమా ప్రభంజనం సృష్టించింది. రిషభ్ శెట్టి ఈ చిత్రానికిగాను ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డ్ అందుకున్నారు. కాంతార చాప్టర్ 1 కోసం నటుడు దర్శకుడు రిషబ్ శెట్టి తన పాత్ర కోసం ప్రత్యేకంగా సిద్ధమయ్యారు. కేరళ నుండి ఉద్భవించిన పురాతన యుద్ధ కళలలో ఒకటైన కలరి పయట్టులో రిషబ్ కఠినమైన శిక్షణ పొందారు. కాంతార కొంకణ్ జానపద గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. గ్రిప్పింగ్ నేరేషన్, బ్రెత్ టేకింగ్ విజువల్స్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ లతో ప్రపంచవ్యాప్తంగా అందరినీ అలరించింది. ఈ ఫ్రాంచైజీకి గ్లోబల్ ఫ్యాన్ బేస్ వుంది. నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయడంతో కాంతార: చాప్టర్ 1 చుట్టూ ఉన్న ఎక్సయిట్మెంట్ మరింత పెరిగింది. హోంబాలే విజన్, రిషబ్ శెట్టి అంకితభావం, మొదటి చాప్టర్ లెగసీతో ఈ చిత్రం మరో మైల్ స్టోన్ మూవీగా నిలవబోతోంది.



# కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న మూవీ 'జీబ్రా'

టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ హ్యూజ్ క్రియేట్ చేశాయి. జీబ్రా నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**జీబ్రా కథలో ఎక్సయిటింగ్ ఎలిమెంట్స్ ఏమిటి?**

జీబ్రా కొత్త వరల్డ్. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు ఆర్టిస్టిక్ ఎలిమెంట్స్‌ని బ్లెండ్ చేయడం కొన్ని కథలకే కుదురుతుంది. జీబ్రాలో అది కుదిరింది. ఇందులో అన్ని ఎమోషన్స్ ఆర్గానిక్‌గా బ్లెండ్ అయ్యాయి. మాస్ ఎలిమెంట్స్, బ్యాంకింగ్ జోనర్, మనీ లాండరింగ్, కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్, యాక్షన్ ఇవన్నీ బాగా బ్లెండ్ అయ్యాయి. సినిమా అద్భుతంగా వచ్చింది.

**జీబ్రా కథ విన్న తర్వాత సత్యదేవ్ రియాక్షన్ ఏమిటి?**

జీబ్రా బౌండ్ స్క్రిప్ట్ పంపించాను. ఆయన రెండు రోజుల్లో చదివేశారు. తర్వాత ఇద్దరం కలిశాం. కొన్ని డౌట్స్ అడిగారు. వాటికి అన్సర్ చెప్పగానే వెంటనే ఈ సినిమా చేద్దామని అన్నారు.

**జీబ్రా టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

ఫైనాన్సియల్ క్రైమ్ చుట్టూ వుండే కథ ఇది. బ్లాండ్ అండ్ వైట్ సూచించే యానిమల్‌గా ఖిజీబ్రాఖి టైటిల్‌ని పెట్టడం జరిగింది. కొన్ని ట్రూ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకొని ఈ కథ రాశాను. జీబ్రా మాస్ డ్రామా. డిజిటల్ క్రైమ్‌ని లైమ్‌లో పెట్టి సినిమా చేయడం జరిగింది.

**బ్యాంక్ క్రైమ్ మీద ఎలా పట్టుసాదించారు?**

నేను ఇంజనీర్ గ్రాడియేట్‌ని. దాదాపు ముప్ఫై రెండు కంపెనీల్లో పని చేశాను. కానీ ఏదీ నచ్చలేదు.(నవ్వుతూ) నా లాస్ట్ జాబ్ బ్యాంక్‌లో చేశాను. అప్పుడు అక్కడ జరిగే మిస్టేక్స్‌ని గమనించాను. ఈ కథలో నా వ్యక్తిగత అనుభవాలు, క్యారెక్టరైజేన్స్ కూడా వున్నాయి.

**తెలుగు, కన్నడ, తమిళ్ ఇలా అన్ని భాషల నుంచి నటులని తీసుకోవడానికి కారణం?**

ఈ కథకు, పాత్రలకు గుడ్ పెర్ఫామర్స్ కావాలి. ఇందులో అందరికీ డిఫరెంట్ క్యారెక్టర్ రైజేషన్స్ వున్నాయి. సత్య, ధన ఈ క్యారెక్టర్స్‌కి పర్ఫెక్ట్ యాప్ట్. చాలాఅద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు.


డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్

# 'మెకానిక్ రాకీ' ప్రీ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మెకానిక్ రాకీ ఫస్ట్ గేర్, ట్రైలర్ 1.0 సాంగ్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డెబ్యుటెంట్ రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్‌తాళ్లూరి నిర్మించారు. ఈ చిత్రం నవంబర్ 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా వరంగర్‌లో మెకానిక్ రాకీ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో ప్రీరిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్‌లో మెకానిక్ రాకీ ట్రైలర్ 2.0 లాంచ్ చేశారు. ఈ వేడుకలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధులు పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ఇంత గ్రాండ్ వెల్కమ్ ఇచ్చిన వరంగల్ ఫ్యాన్స్ అందరికీ థాంక్యూ సో మచ్. ఈ వేడుకకు అతిధులుగా వచ్చిన కావ్యకి, ఎమ్మెల్యేకి థాంక్యూ సో మచ్. మేము చాలా కష్టపడి సినిమా చేస్తున్నాము. ఎంతో హార్డ్ వర్క్ చేసి మా సినిమాని ప్రమోట్ చేసుకుంటున్నాము. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, మెకానిక్ రాకీ ట్రైలర్ 2. అదిరిపోయింది. విశ్వక్సేన్ ఇచ్చి పడేసిండు. విశ్వక్ మాన్ విత్ గోల్డెన్ హార్ట్. వరంగల్లో చేస్తానని రెండు నెలల క్రితం నాతో చెప్పారు అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మెకానిక్ రాకీ నిర్మాతలకు, సినిమా యూనిట్‌కు, అభిమానులుకు అందరికీ నమస్కారం అన్నారు. హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, వరంగల్ ఐ లవ్ యూ. వరంగల్‌కి రావడం ఫస్ట్ టైం. మీ ప్రేమ అభిమానానికి థాంక్యూ సో మచ్ అన్నారు.హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. వరంగల్ రావడం ఇదే మొదటిసారి. ఇంత మంచి వెల్కమ్ ఇచ్చినందుకు థాంక్యూ సోమచ్ అన్నారు. నిర్మాత రజనీ తాళ్లూరి మాట్లాడుతూ, హలో వరంగర్ మెకానిక్ రాకీ నవంబర్ 22న విడుదల కాబోతోంది. అందరూ థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి. థాంక్ యూ అన్నారు.నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, హలో వరంగల్. మెకానిక్‌రాకీ నవంబర్ 22న విడుదల కాబోతోంది. ఇది మాస్‌కాదాస్ విశ్వక్ చాలా కష్టపడి ఇష్టపడి చేసిన సినిమాఇది. డెఫినెట్‌గా మీఅందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.



# 'హరుడు' ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్

మైత్రీ బాక్సాఫీస్, మైత్రీ ఆర్ట్స్ బ్యానర్స్‌పై డాక్టర్ లక్ష్మణరావు డిక్కల, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం హరుడు. శ్రీహరి, హెబ్బా పటేల్, వెంకట్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు చురుగ్గా సాగుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా ఈ సినిమాలో లీడ్ రోల్ చేస్తున్న శ్రీహరి ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్‌ను డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ విడుదల చేసి టీమ్‌కు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ పోస్టర్‌లో శ్రీహరి ఇంటెన్స్ లుక్‌లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భం గా శ్రీహరి మాట్లాడుతూ మైత్రీ



బాక్సాఫీస్, మైత్రీ ఆర్ట్స్ బ్యానర్స్‌లో వచ్చిన సినిమా ఇది. మా ఫస్ట్ పోస్టర్, టీజర్ ఆర్జీవీ గారి చేతుల మీదుగా రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రొడ్యూసర్ లక్ష్మణరావు ఈ సినిమాని ప్యాషనేట్‌గా నిర్మించారు. అవుట్‌పుట్ బాగా వచ్చింది. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది అని అన్నారు. నిర్మాత లక్ష్మణరావు మాట్లాడుతూ సినీ నిర్మాణరంగంలోకి శ్రీహరి ప్రొద్బలంతో అడుగుపెట్టాం. మా బ్యానర్ విజయవంతంగా సాగాలని ఆశిస్తున్నా. మా పోస్టర్ రిలీజ్ చేసినందుకు ఆర్జీవీకి థ్యాంక్యూ అని చెప్పారు. చిత్రం: హరుడు, నటీనటులు: శ్రీహరి, వెంకట్, హెబ్బా పటేల్, సలోని, అలీ, సుమన్ తదితరులు, దర్శకుడు: రాజ్ తాళ్లూరి, బ్యానర్స్: మైత్రీ బాక్సాఫీస్, మైత్రీ ఆర్ట్స్ సినిమాటోగ్రాఫర్: ఆనంద్ ఎడిటర్: మారుతి ఉప్పు మ్యూజిక్: మణి జీనా నిర్మాతలు:డా. డిక్కల లక్ష్మణరావు, ప్రవీణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రమేష్ కుమార్, కవిట.

# 'తెలుసు కదా' షెడ్యూల్ సాంగ్ షూట్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ తన అప్ కమింగ్ మూవీ తెలుసు కదాలో కంప్లీట్ న్యూ అండ్ స్టైలిష్ బెస్ట్ అవతార్‌లో కనిపించనున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరెక్టర్‌గా డెబ్యు చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ మహారాష్ట్రలో 24రోజుల లాంగ్ షెడ్యూల్ ప్రారభించారు. సిద్ధు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టిపై చిత్రీకరిస్తున్న సాంగ్‌తో ఈ షెడ్యూల్ మొదలైయింది. ఈ షెడ్యూల్‌లో సాంగ్ తో పాటు క్రూషియల్ టాకీ పార్ట్‌ని షూట్ చేయనున్నారు. లీడ్‌యాక్టర్స్‌తో పాటు సినిమాలోని కీలక నటీనటులు పాల్గొంటున్నారు. హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సెన్సేషనల్ కంపోజర్ థమన్ ఎస్ మ్యూజిక్ అందిస్తున్నారు. జ్ఞాన శేఖర్ బాబా డీవోపీ కాగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ప్రొఫెషనల్ నవీన్ నూలి ఎడిటింగ్ హ్యాండిల్ చేస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్. నటీనటులు: సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హ ర్షరచన, దర్శకత్వం: నీరజ కోన, నిర్మాత: టీజీ విశ్వ ప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: థమన్ ఎస్ డీవోపీ: జ్ఞాన శేఖర్ బాబా, ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, కాస్ట్యూమ్ డిజైనర్: శీతల్ శర్మ, పీఆర్వో: వంశీ శేఖర్.



# శ్రీకాళహస్తిలో రాహుకేతుదోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,నవంబర్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం కూడా భక్తుల రద్దీ తగ్గలేదు.రాహుకాల సమయంలో రద్దీ బాగా కనబడింది.మంగళవారం 20వేలకు మించి భక్తులు దర్శనం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు.కాగా రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలోనే జరిగాయి. ఉదయం నుంచి ఆలయంలో భక్తుల సమస్యలను పరిశీలించుకుంటూ పరిష్కరిస్తూ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షించారు. ఓ వైపు సామాన్య భక్తులు మరో వైపు అతిధులతో ఆలయం కిట కిట లాడింది.ఇటీవల శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఇఓ బాపిరెడ్డి ఎవ్వరైనా టిక్కెట్లు కొనుగోలు చేసియే ప్రవేశించాలని నిర్ణయించారు.దాంతో రోజుకు కనీసం రూ.70 నుంచి 80 వేలు పెరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి.అంతేకాక ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా ప్రతి రోజూ వేల రూపాయలు ఆదాయాలు వస్తున్నాయి. మంగళవారం ప్రత్యేక టిక్కెట్లు విక్రయాలను పరిశీలిస్తే రూ.200ల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా 1650 మంది ప్రవేశించగా రూ.50ల టిక్కెట్లును కొనుగోలు చేసి 2081 మంది దక్షిణ గోపురం గుండా ప్రవేశించారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజల వివరాలు పరిశీలిస్తే రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 2265 మంది, రూ.750ల టటిక్కెట్లు కొనుగోలు చేసి 813 మంది, రూ.1500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 294,రూ.2500టిక్కెట్లు కొనుగోలు చేసి 241 మంది విఐపిల టిక్కెట్లు రూ.5వేల వి కొనుగోలు చేసి 78 మంది పూజలు చేయించుకున్నారు.

# షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి.అయితే భక్తుల తాకిడిని బట్టి ఆలయాధికారులు భక్తులు ఏ ఆలయం వద్ద అధికంగా ఉంటున్నారో అక్కడ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఆలయంలో చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద విశేష పూజలతో పాటు అలంకారాలు నిర్వహించారు.హారతి ఇవ్వటానికి ప్రత్యేక అర్చకుని ఏర్పాటు చేసారు.ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఓ లోకేష్‌రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్‌రెడ్డిలు చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద భక్తులు దర్శించుకొనుటకు వీలుగా అభిషేకాలను తిలకించేందుకుఅనుకూలంగా ఏర్పాట్లు చేసారు.

నాలుగు చెరుగులా ఆధ్మాత్మికత: పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,

సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# ఎసిబి వలలో ఉప ఖజానా అధికారి

**ఉదయగిరి (నెల్లూరు), నవంబర్ 19, ప్రభాతవార్త** అదనపు సంపాదన కోసం ఉద్యోగస్తులను వేదిస్తున్న అవినీతి తిమింగళాన్ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఉదయగిరి కార్యాలయ ఖజానా అధికారి మమతను రూ.40వేలు లంచం డిమాండ్ చేసిన నేపథ్యంలో మంగళవారం నెల్లూరు ఏసీబీ డీఎస్పీ ఎన్.శిరీష తమ సిబ్బందితో అదుపులోకి తీసుకున్నారు. వెంగయ్య అనే ఉపాధ్యాయుడికి తన అరియర్స్ బిల్లులు చేసేందుకు రూ.40వేలు డి2మాండ్ చేయడంతో ఆయన ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ముందస్తు పథకం ప్రకారం కాపలాగాల్సిన ఏసీబీ అధికారులు పవన్ అనే వ్యక్తికి ఖజానాధికారి రూ.40వేలు అందజేయాల్సిందిగా సూచించడంతో పవన్ అనే వ్యక్తి డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ శిరీష విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలందరూ ఏసీబీ టోల్ ఫ్రీ నెంబరు అందరూ 14400 అనుకుంటున్నారని,

కాదని ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే కాల్ సెంటర్ నెంబర్ 9440440057 లేకపోతే తన ఫోన్ నెంబరుకు 9440446184 కు సమాచారం అందించాలని కోరారు. ఎస్‌టీఓ ను అదుపులోకి తీసుకుని దస్త్రాలు పరిశీలిస్తున్నామని ఆమె తెలిపారు.



# ఎస్‌బిఐ బ్యాంకులో భారీ-చోరీ

## రూ.7 కోట్ల విలువైన బంగారం అపహరణ




**రాయపర్తి, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లాలో భారీ చోరీ జరిగింది. ఎస్‌బీఐ బ్యాంకులోని లాకర్‌లో రూ.7 కోట్ల విలువైన బంగారం అపహరణకు గురైంది. దీంతో బ్యాంకు సిబ్బంది పోలీసులను ఆశ్రయించారు. రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంకులో ఈ భారీ దొంగతనం జరిగింది. గ్యాస్ కట్టర్ సాయం బ్యాంకు కిటికీలను కట్ చేసి లోపలికి చొరబడిన దొంగలు లాకర్‌లోని బంగారాన్ని ఎత్తుకెళ్లి పోయారు. లాకర్లలో భద్రపరిచిన సుమారు 10 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 10 గంటలకు బ్యాంకు సిబ్బంది యథావిధిగా బ్యాంకుకు వెళ్లారు. అయితే బ్యాంకు షెట్టర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లి చూడగా.. వస్తువులు, ఫైల్స్ చిందర వందరగా పడి ఉన్నాయి. తీవ్ర భయాందోళనకు గురైన బ్యాంకు సిబ్బంది ఆలస్యం చేయకుండా పోలీసుల సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేపట్టారు. బ్యాంకు వెనుక వైపున ఉన్న కిటికీని గ్యాస్ కట్టర్ సాయంతో తొలగించి లోపలికి చొరబడినట్లు పోలీసులు గుర్తించారు. బ్యాంకు

ఊరు చివరన నిర్మానుష్య ప్రాంతంలో ఉండటంతో చోరీ చేయటం దుండగులకు సులభమైంది. బ్యాంకు లోపలికి చొరబడిన దొంగలు లాకర్లలో భద్రపరిచిన సుమారు 10 కేజీల బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. చోరీకి గురైన బంగారం విలువ దాదాపు రూ.7 కోట్లు ఉంటుందని అంచనా.

# జిఒ 29ను రద్దు చేయండి

## రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన గ్రూప్-1 అభ్యర్థులు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాజ్యాంగ మౌలిక సూత్రాలకు, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు వ్యతిరేకంగా నిరుద్యోగుల ఆశయాలను కాలరాస్తు జీవో 55 కి బదులు తీసుకువచ్చిన జీవో 29 ని రద్దు చేయాలని గ్రూప్1 అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం పలువురు గ్రూప్ 1అభ్యర్థులు తమగోడును వినిపించారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జీవో 29కి అనుగుణంగా గ్రూప్1 ఫలితాలను డిసెంబర్ 9వ తేదీ విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నారు ఇది పూర్తిగా తెలంగాణ ఉద్యమ స్పూర్తి కి వ్యతిరేకమని,ఒకవేళ ఫలితాలను విడుదల చేస్తే నిరుద్యోగులకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణలో గత పది సంవత్సరాలుగా గ్రూప్1 కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులు జీవో 29తో నష్టపోతున్నారు.

# సీమాంధ్ర మీదుగా ఒడిశా వెళ్లే రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 19,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీమాంధ్ర మీదుగా ఒడిశా వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. భువనేశ్వర్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 18463ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 22నుంచి 30వ తేదీ వరకు అలాగే బెంగళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 18464ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 23నుంచి డిసెంబరు 1వరకు అదనంగా మరో రెండు ఏసి,3వ తరగతి బోగీలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 22879సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 23,30వ తేదీల్లో అలాగే తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 22880సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఈ నెల 24,డిసెంబరు 1వ తేదీల్లో అదనంగా రెండు ఏసీ,3వ తరగతి బోగీలను ఏర్పాటు చేశామన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే జిఎం వార్షిక తనిఖీలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 19,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లలో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వార్షిక భద్రతా తనిఖీలను నిర్వహించనున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం డిసెంబరు 7న శనివారం సికింద్రాబాద్ డివిజన్‌లోని వాడి-సికింద్రాబాద్ సెక్షన్‌లో,10న మంగళవారం విజయవాడ డివిజన్‌లోని కాకినాడ టౌన్-విజయవాడ సెక్షన్‌లో,11న బుధవారం గుంటూరు డివిజన్‌లో గుంటూరు-పగిడిపల్లి సెక్షన్‌లో,14న శనివారం గుంతకల్లు డివిజన్‌లో వాడి-గుంతకల్లు సెక్షన్‌లో, 21న శనివారం హైదరాబాద్ డివిజన్‌లోని ముద్ఖేడ్-సికింద్రాబాద్ సెక్షన్‌లో, 27న శుక్రవారం నాందేడ్ డివిజన్‌లోని అకోట్-పర్లిబైద్యనాథ్ సెక్షన్‌లలో ఆయన భద్రతకు సంబంధించి విస్తృత తనిఖీలను నిర్వహించనున్నారు.

# తిరుమల సమాచారం


## పాపవినాశనంలో దుకాణాల తనిఖీ

### - ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారని ఆరా!



**తిరుమల,నవంబర్ 19ప్రభాత వార్తప్రతినిధి:** హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల కొండపై పాపవినాశనమ్ తీర్థం ప్రాధాన్యతతో అక్కడ కొందరు స్థానికులు ఏళ్ళతరబడి లైసెన్స్ దుకాణాలను ఏర్పాటుచేసుకుని వ్యాపారాలు సాగిస్తున్నారు. వీరితోబాటు కొందరు అటవీశాఖ అధికారులతో లాలూచీపడి అనది కారికంగా దుకాణాలు ఏర్పాటు చేసుకుని భక్తులకు వ్యాపారాలు చేస్తున్నారు. ఇప్పుడు ఇక్కడ కొందరు షికారీలు కూడా అనధికారికంగా వారి వ్యాపారాలు చేసుకునేలా స్థిరపడ్డారు. వారిలో కొందరు అన్యమతస్థులుగా ఉన్నట్లు మొన్నటి ఘటనతో వెలుగుచూసింది. పూసలు, దండలు, ఇతరత్రా వ్యాపారాలు చేసుకునే ముసుగులో ముగ్గురు షికారీ మహిళలు అన్యమతానికి చెందిన దేవునిపై పాటలు పాడి రీల్స్ చేశారు. దాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి ఆ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేయడంతో పెద్ద దుమారం రేగింది. షికారీలు తెలియక చేసినా, తమ వ్యాపారాల్లో భాగంగా పాటలు పాడినా ఇలా చేయడం పెద్ద నేరమే దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు భక్తులు అన్యమత ప్రచారంపై, అన్యమతస్థులున్నారనే రచ్చ చేశారు. దీంతో రంగంలోకి దిగిన టిటిడి విజిలెన్స్ అధికారులు, తిరుమల పోలీసులు పాపవినాశనంలోని దుకాణాలను, అనధికార దుకాణాలను ఎవరికి కేటాయించారు, ఎవరు నడుపుకుంటున్నారు, పనిచేస్తున్న కార్మికులు, దుకాణాల్లోని వ్యక్తులు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు,ఏ మతానికి చెందిన వారనే కోణంలో ఆధార్‌కార్డులను తనిఖీ చేశారు. బయటిప్రాంతాల వారైతే, అన్యమతస్థులు అయితే వారిని సాగనంపారు. ఈ ప్రక్రియ రెండురోజులుగా చేపట్టారు. సుమారు 10మందివరకు అన్యమతస్థులు దుకాణాల్లో పనిచేసుకుంటున్నారని, షికారీలు కూడా అన్యమతస్తులేనని తేల్చారు. ఇప్పుడు కొండపై షికారీల వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేశారు.

## భక్తుల నడక మార్గాల్లో ఆక్రమణలు



**తిరుమల,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం కొండకు వస్తున్న లక్షలామంది భక్తులు తమతమ దర్శనంలో భాగంగా తిరుమలయాత్ర గుర్తుగా షాపింగ్ చేయడం పరిపాటి. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు వ్యాపారులు ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతంలోని భక్తులు నడకమార్గాలను ఆక్రమించుకుని తమ వ్యాపారాలను సాగిస్తున్నారు. టిటిడి రెవెన్యూ, పంచాయతీ విజిలెన్స్ నిబంధనల మేరకు లైసెన్స్‌కలిగి ఉన్న వ్యాపారులు తమ దుకాణాలను నిర్ధేశిత ప్రాంతంలోనే ఏర్పాటుచేసుకోవాలి. అయితే కొందరు దుకాణాలకంటే ముందు స్థలాలను ఆక్రమించేసి అనధికారికంగా వ్యాపారం చేసుకుంటున్నారు. ఇలాంటి వారిపై తరచూ రెవెన్యూ విజిలెన్స్ అధికారులు కొరఢా ఝుళిపించడం జరుగుతుంది. అయితే ఆక్రమణలు చేస్తే వారి లైసెన్స్‌లు రద్దుచేసేందుకు రెవెన్యూ ఆదేశాలు ఉన్నాయి. ఇవేమీ తమకు పట్టనట్లు రెవెన్యూ అదికారులు ఉన్నారనే ఆరోపణలు లేకపోలేదు.

# రాష్ట్రంలో గత నాలుగేళ్లలో 46.52లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడి

## - సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత నాలుగేళ్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీకి గురైనట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు ప్రభుత్వం అఫిడవిట్‌ను సమర్పించింది. గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్ ద్వారా ఇసుక దోపిడీని ప్రభుత్వం అంచనా వేసింది. 13 ఎఫ్‌ఐఆర్‌లను ఏపీ ప్రభుత్వం నమోదు చేసింది. గత నాలుగేళ్లలో 465.36 హెక్టార్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని... దాదాపు 63 కేసుల్లో వివిధ సంస్థలకు ప్రభుత్వం షోకాజు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలపై గతంలో జేపీ వెంచర్స్‌కు వ్యతిరేకంగా గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. జేపీ వెంచర్స్‌కు దాదాపు రూ. 18 కోట్ల జరిమానాను గ్రీన్ ట్రిబ్యునల్ విధించింది. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. సెప్టెంబర్ 13న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి ఇసుక అక్రమాలను ఏపీ ప్రభుత్వం వెలుగులోకి తీసుకువచ్చింది. గత నాలుగేళ్లలో జరిగిన ఇసుక అక్రమాలన్నింటినీ 329 పేజీలలో సాక్ష్యాలతో సహా సుప్రీం కోర్టుకు ఏపీ ప్రభుత్వం వివరించింది. "రాష్ట్రవ్యాప్తంగా ఇసుక వనరులున్న ప్రాంతాల్లో జరిగిన అక్రమ తవ్వకాలను గుర్తించడానికి ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్‌ఏసీ) ద్వారా శాటిలైట్ ఇమేజ్‌లను ఉపయోగించి అధ్యయనం చేస్తున్నాం. అత్యాధునిక జియోస్పేషియల్ టెక్నాలజీస్ ఆధారంగా ఈ సంస్థ శాస్త్రీయమైన సాంకేతిక మద్దతు అందిస్తోంది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్‌ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి అధ్యయనాన్ని కొనసాగిస్తున్నాం. లోతైన అధ్యయనం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 478 ఇసుక రీచ్‌ల జియో కోఆర్డినేట్స్‌ను ఏపీఎస్‌ఏసీకి అందించాం. ఇప్పటి వరకు అక్రమంగా ఇసుక తవ్విన 135 ప్రాంతాలను గుర్తించారు. దీనిపై తదుపరి విశ్లేషణ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఏపీఎస్‌ఏసీ అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం 202124 మధ్యకాలంలో 465.26 హెక్టార్లలో 46,52,600 ఘనపు మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగినట్లు తేలింది. ఆగస్టు 23న సమర్పించిన అఫిడవిట్ ప్రకారం జేపీవీఎల్ సంస్థకు 9 కేసుల్లో షోకాజ్ నోటీసులు, రూ.916.19 కోట్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశాం. దీనికి అదనంగా జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమా సంస్థలకు 27 కేసుల్లో షోకాజ్ నోటీసులిచ్చాం. ఆగస్టులో అఫిడవిట్ దాఖలు చేసే సమయానికి చర్యలు తీసుకోని సంస్థలపై ఇప్పుడు కొత్తగా 25 కేసుల్లో చర్యలకు ఉపక్రమించాం. జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమాలతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన ఇతర సంస్థలపై మొత్తం 13 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశాం. ఈ సంస్థలు చేసిన నేరాల తీవ్రత, దానివల్ల జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని వేగంగా దర్యాప్తు జరిపి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని డీజీపీకి విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర గనుల శాఖ అక్టోబర్ 18న లేఖ రాసింది. దీనికితోడు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవడంలో విఫలమైన జిల్లా గనులు, భూగర్భవనరులశాఖ అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే అధికారులందరికీ షోకాజ్ నోటీసులిచ్చాం. ఇసుక అక్రమ తవ్వకాల చుట్టూ ఉన్న కార్యకలాపాలపై ఏసీబీ విచారణ కూడా చేయిస్తున్నాం. రాష్ట్రంలో చట్టవిరుద్ధమైన ఇసుక తవ్వకాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఈ వ్యవహారంలో పారదర్శకత తీసుకొచ్చి, అక్రమ మైనింగ్, రవాణాను అరికట్టడానికి ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను ప్రారంభించాం అని ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది.

# భూసంస్కరణలతో దున్నేవాడికి భూమి పంచిన ఇందిర

## వ్యవసాయ ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క



మంగళవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కాన్ఫరెన్స్‌హాల్‌లో 'ఇండియా గుండెచప్పుడు ఇందిర' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, కోదండరెడ్డి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాత వార్త:** భూసంస్కర ణలతో ఇందిరా గాంధీ దున్నేవాడికి భూమిని పంచిన అపూర్వమైన వ్యక్తి అని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ఇండియా గుండెచప్పుడు ఇందిర పుస్తకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా భటి విక్ర మార్క మాట్లాడుతూ భూ సంస్క రణలు, బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక కార్యక్రమాలను చేపట్టి దేశం నుంచి పేదరికం పారదోలేందుకు ఇందిరాగాంధీ తీవ్రంగా అంకితభావంతో కృషిచేశారని అన్నారు. దేశంలో ఆహార ఉత్పత్తి పెరగడానికి ఆమె చేసిన భూసంస్క రణలు, బహుళార్థక సాధక ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం చేయడం వల్లే అని ఆయన అన్నారు. పంచవర్షప్రణాళికలు, వ్యవసాయ సంతులిత అభివృద్ధి సబ్సిడీలు వంటి అనేక రాయితీలను ఆయా రంగాలకు ప్రకటించి ప్రజలను ఉత్పత్తిశక్తులుగా తయారించడానికి ఆమె ప్రోత్సహం ఇచ్చిందని అన్నారు. టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ నెహ్రూ తరువాత దేశంను గొప్పగా పరిపాలించిన వ్యక్తి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి ఇందిరాగాంధీ మాత్రమే అన్నారు. ఆమె ధైర్యసాహసాలతో తీసుకున్న నిర్ణయాలు చివరికి ఆనాటి ప్రతిపక్షనేత వాజపాయ్ దుర్గాదేవితో పోల్చుతూ కొనియడారని ఆయన గుర్తు చేసుకున్నారు. బ్యాంకుల జాతీయకరణ రాజభరణాలు రద్దు వంటి వి ఆమె చేశారని ఆయన తెలిపారు. రైతు కమిషన్ తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి

మాట్లాడుతూ రైతును ఆర్థిగా బలోపేతం చేసి రాజుగా చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం అని అన్నారు.

రైతులకు 18వేల కోట్ల రుణాలు మాఫీచేశామని ఆయన తెలిపారు. రైతుభరోసా కూడా త్వరలోనే వేస్తామని ఆయన తెలిపారు. ధరణి పోర్టల్ తప్పుల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.

# నేటితో ముగియనున్న టెట్-2 దరఖాస్తు గడువు

## ఇప్పటి వరకు 2,07,765 దరఖాస్తులు

### గడువు పెంచాలని డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2024-2కి దరఖాస్తు గడువు నేటి(బుధవారం)తో ముగి యనుంది. టెట్-2కి భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. మంగళ వారం సాయంత్రం వరకు 2,07,765 దరఖాస్తులు వచ్చినట్టు టెట్ అధికారులు తెలిపారు. టీజీ టెట్-2024-2కి వచ్చిన దరఖా స్తుల్లో ... పేపర్-1కి 61,930 దరఖాస్తులు రాగా ... పేపర్-2కి 1,28,730 దరఖాస్తులు వచ్చాయి. ఇక రెండింటికి 17,104 దర ఖాస్తులు వచ్చాయి. టెట్-2కి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకి ఇప్పటికే ఎడిట్ ఆప్షన్‌కి అవకాశం కల్పించగా.. ఈ నెల 22 వరకు దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరిచేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్ సౌకర్యం కల్పించారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుల్లో దొర్లిన డాటా తప్పులను సరిచేసుకోవాలని అధికారులు సూచించారు. ఏమైనా టెక్నికల్ సమస్యలు తలెత్తితే 7032901383 నంబర్‌కి గానీ లేదా 9000756178 నంబర్‌లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని అధికారులు సూచించారు.

**గడువును పెంచాలి: డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం**

నేటి(బుధవారం)తో టెట్-2 దరఖాస్తు గడువు ముగియనున్న నేపథ్యంలో.. మరో రెండు, మూడు రోజులు గడువును పెంచాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి చేసింది. టెట్-2 ఆన్ లైన్ అప్లికేషన్స్ గడువు మరో రెండు మూడు రోజులు పెంచాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామోహన్ రెడ్డి కోరారు. నిరుద్యోగులు గ్రూప్-3 పరీక్షల హడావిడిలో ఉండి చాలా మంది అభ్యర్థులు టెట్ అప్లై చేయలేదని.. కావున మరో రెండు మూడు రోజులు గడువు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎక్స్‌టెన్షన్ వద్దు.. ప్రమోషన్ ముద్దు.. నిరసనకు టిజిఒ మద్దతు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** నీటిపారుదలశాఖలో పదోన్నతులు కల్పించేందుకు ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జా సమ్మతి వ్యక్తంచేయడంతో "ఎక్స్‌టెన్షన్ వద్దు-ప్రమోషన్ ముద్దు" నిరసన కార్యక్రమాన్ని తాత్కాలికంగా విరమించామని ఎటిఎఇఇ అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జలసౌధలో నిరసన కార్యక్రమానికి ఇంజనీరింగ్‌శాఖలోని అన్ని కేడర్ల ఇంజనీర్లు హాజరై నిరసన వ్యక్తంచేశారు.



# వెస్టిండీస్ చివరి టి20 రద్దు

## 3-1తో నెగ్గిన ఇంగ్లండ్

ఢిల్లీ: కరేబిన్ పర్యటనలో ఆఖరిదైన 5వ టీ20 మ్యాచ్ రద్దయింది. దీంతో ఇంగ్లండ్ 3-1తో టీ20 సిరీస్‌ను దక్కించుకుంది. సెయింట్ లూసియాలోని గ్రాస్ ఐరెట్‌లో జరగాల్సిన మ్యాచ్ సరిగ్గా 5 ఓవర్లు ముగిశాక వర్షంతో ఆగిపోయింది. అప్పటికే మ్యాచ్ నిలిచే సమయానికి మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 5 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 44 పరుగులు చేసింది. ఓపెనర్లు లూయిస్ 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29 పరుగులతో నాటౌట్‌గాను, పై హోప్ 10 బంతుల్లో 3 ఫోర్లుతో 14 పరుగులు చేసి నాటౌట్‌తో అజేయంగా ఉన్నారు. అయితే భారీ వర్షం కారణంగా అవుట్ ఫీల్డ్ అంతా చిత్తడిగా మారింది.. తిరిగి ఆట నిర్వహించలేని పరిస్థితి తలెత్తడంతో ఫీల్డు అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ద్వైపాక్షిక సిరీస్‌లో మొదటి మూడు టీ20 మ్యాచ్‌ల్లో వరుసగా ఇంగ్లండ్ గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో 9 వికెట్లు తీసిన ఇంగ్లండ్ సీమర్ సాకిబ్ మహ్మద్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు. ఈ పర్యటనలో ముందు మూడు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య వెస్టిండీస్ 2-1తో కైవసం చేసుకుంది. అయితే ఈ ద్వైపాక్షిక సిరీస్‌లో ఫలితాలు వచ్చిన ఈ 7 మ్యాచ్‌ల్లోనూ టాస్ నెగ్గి, ఫీల్డింగ్ ఎంచుకుని లక్ష్యానినచేరుకుంది.



# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ భారత్ జట్టు ఖరారు

## స్టార్ ఓపెనర్ షఫాలీకి దక్కని చోటు

ఢిల్లీ: ఆస్ట్రేలియాతో జరుగనున్న మూడు వన్డేల సిరీస్ కోసం భారత్ మహిళా జట్టు ఖరారైంది. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) 16 మందితో కూడిన జట్టును ప్రకటించిందిఇ.. ఈ జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. అదే విధంగా ఎప్పటిలాగే కెప్టెన్‌కు డిప్యూటీగా స్మృతి మందాన వ్యవహరించనుంది. అయితే ఈ జట్టులో భారత్ స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మకు చోటు దక్కలేదు. జట్టు ఎంపికకు షఫాలీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకోలేదు. ఇదే సమయంలో ఆమెను పక్కన పెట్టడానికి గల కారణాన్ని మాత్రం సెలక్టర్లు వెల్లడించ లేదు. షెఫాలీ మాత్రం ప్రస్తుతం ఎద్దగా ఫామ్‌లో లేదనే అభిప్రాయం సెలక్టర్లలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో షఫాలీ కేవలం 56 పరుగులు మాత్రమే చేసింది. ఆమె వన్డేల్లో హాఫ్ సెంచరీ సాధించి ఏడాది దాటింది. మరోవైపు హార్లీన్ డియోల్, టిటాస్ సాధులను తిరిగి జట్టులోకి తీసుకున్నారు. హార్లీన్ చివరిగా భారత్ తరపున 20233లో ఆడింది.. అప్పటి నుండి జట్టుకు దూరంగా ఉంటోంది. డిసెంబరు 5న బ్రిస్బెన్ వేదికగా జరగనున్న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇక భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రియా పునియా, జెమిమా రోడ్రిగ్స్, హార్లీస్ డియోల్, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), తేజల్ హాసబ్నిస్, దీప్తి శర్మ, మిన్ను మణి, ప్రియా మిశ్రా, రాధా యాదవ్, టిటాస్ సాధు, అరుంధతిరెడ్డి, రేణుగా సింగ్ ఠాకూర్, సైమా ఠాకూర్ ఉన్నారు.

ఆట



# పాకిస్థాన్‌కు షాకిచ్చిన భారత్

## అంధుల వరల్డ్ కప్ నుండి వైదొలగిన టీమ్

ఢిల్లీ: ఇప్పటికే ఛాంపియన్‌షిప్ ట్రోఫీకై పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చిన భారత్, తాజాగా మరో సారి ఇంకో టోర్నీ నుండి కూడా వైదొలగింది. ఆదేశంలో జరగాల్సిన అంధుల టీ20 వరల్డ్ కప్ నుండి భారత్ జట్టు వైదొలగింది. పాకిస్థాన్‌కు వెళ్లి వరల్డ్ కప్ ఆడేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో ఇక ఈ టోర్నీకి భారత్ అంధుల జట్టు గుడ్ బై చెప్పింది. ఈ విషయాన్ని మంగళవారం భారత అంధుల క్రికెట్ సంఘం కార్యదర్శి శైలేంద్ర యాదవ్ వెల్లడించారు. ఇప్పటికే పాకిస్థాన్‌లో జరుగనున్న అంధుల టీ20 వరల్డ్ కప్ టోర్నీ నుండి న్యూజిలాండ్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు వైదొలగాయి. ఇప్పుడు భారత్ జట్టు కూడా ఈ టోర్నీకి దూరం కావడంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అయోమయంలో పడింది. కాగా ఈ నెల 23 నుండి పాకిస్థాన్ వేదికగా అంధుల టీ20 వరల్డ్ కప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ మెగా టోర్నీ డిసెంబరు 3వ తేదీతో ముగియనుంది. ఇక గతంలో మూడు సార్లు 2012, 2017, 2022 సంవత్సరాల్లో జరిగిన అంధుల టీ20 వరల్డ్ కప్ టోర్నీలో భారత్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది.

# భారత్ ఫుట్‌బాల్ టీమ్‌కు ఘోర పరాభవం

## మలేసియాతో డ్రాగా ముగిసిన టోర్నీ

ఢిల్లీ: భారత్ ఫుట్‌బాల్ టీమ్‌కు ఘోర పరాభవాలు తప్పడం లేదు. ఈ ఏడాది ఒక్క విజయం లేకుండా ముగించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏడాది చివరి మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన కనపర్చినా, వివరకు గెలుపు మాత్రం దక్కలేదు. భారత్, మలేషియా జట్ల మధ్య జరిగిన అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) స్నేహ పూర్వక అంతర్జాతీయ మ్యాచ్‌లో 1-1 గోల్స్‌తో డ్రాగా ముగిసింది. మలేషియా తరపున పావ్లో జోష్ 19వ నిముషంలో గోల్ సాధించగా, భారత్ తరపున రాహుల్ భేకే 39వ నిముషంలో హెడర్ ద్వారా గోల్ కొట్టాడు. రెండో అర్థ భాగంలో గోల్ చేయడంలో ఇరు జట్లు విఫలమయ్యాయి. అరంభంలో భారత్ దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించింది. తొలి 15 నిముషాల పాటు బంతిఇని తమ అధీనంలోనే ఉంచుకున్న జట్టు కొన్ని సార్లు గోల్ పోస్ట్‌కు చేరువగా వెళ్లగలిగినా, ఆశించిన ఫలితం మాత్రం దక్కలేదు. అరో నిముసంలో రోషన్, చంగ్తే అందించిన పాస్‌తో ముందుకు దూసుకెళ్లిన లాలెంగ్ మనియా కొట్టిన షాట్ క్రాస్ బార్ మీదుగా దూసుకెళ్లింది. అయితే భారత్ కీపర్ గుర్‌ప్రీతన సింగ్ సంధూ చేసిన తప్పు ప్రత్యర్థికి అధిక్యాన్ని అందించింది. భారత్ బ్యాక్‌లైన్ వద్ద మలేషియాను అడ్డుకునే యత్నంలో సంధూ తన పోస్ట్ వదలి ముందుకొచ్చాడు. వెంటనే చక్కగా బంతిని అందుకున్న పావ్లో జోస్ ఖాళీ నెట్‌పైకి కొట్టడంతో మలేషియా ఖాతాలో తొలి గోల్ చేరింది. తర్వాత కొద్ది సేపటికి ఫౌల్ చేయడంతో రాహుల్ భేకే ఎల్లో కార్డుకు గురయ్యాడు. 28వ నిముషంలో రోషన్ ఇచ్చిన కార్నర్ క్రాస్‌ను అందుకోవడానికి ఎవరూ లేకపోవడంతో భారత్‌కు మంచి అవకాశం చేజారింది. ఈ దశలో కొద్దిసేపు ఇరు జట్లూ హోరాహోరీగా పోరాడాయి. చివరకు భారత్ ఫలితం సాధించింది. బ్రండన్ ఇచ్చిన కార్నర్ పాస్‌ను బాక్స్ వద్ద ఉన్న భేకే నెట్‌లోకి పంపడంతో స్కోరు సమమైంది. దీంతో ఈ ఏడాది మొత్తంగా 11 మ్యాచ్‌లు ఆడిన మన జట్టు 6 పరాజయాలు, 5 డ్రాలు సాధించింది. భారత్ ఫుట్‌బాల్ జట్టు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్పెయిన్‌కు చెందిన మనోలో మార్కెజ్‌కు తొలి విజయం ఇంకా అందని ద్రాక్షగానే ఉంది. భారత్ తమ తర్వాతి అంతర్జాతీయ మ్యాచ్‌ను 2027 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో భాగంగా వచ్చే ఏడాది మార్చిలో ఆడుతుంది.






# ఐపిఎల్ ఆటగాళ్లపై కాసుల వర్షం

## కొనుగోలుకు రూ.641 కోట్లు రెడీ

### యేటా పెరుగుతున్న పర్సు వ్యయం.. ఐపిఎల్ మెగా వేలానికి కౌంట్‌డౌన్

ఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి మెగా వేలానికి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయింది. మరో 72 గంటల్లో మెగా వేలం ప్రారంభం కానుంది. ఇందులో ఆటగాళ్ల కొనుగోలు నిమిత్తం ఫ్రాంచైజీలు కాసుల వర్షం కురిపించనున్నాయి. సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఈ నెల 24, 25 తేదీల్లో జరగనున్న మెగా వేలంలో 204 స్లాట్‌లను భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈసారి సౌదీలో ఆటగాళ్లపై భారీ కాసుల వర్షం కురిసే ఛాన్స్ ఉంది. ఈ వేలంలో మొత్తం 574 మంది ఆటగాళ్లు పాల్గొనబోతున్నారు. వీరిలో 366 మంది భారతీయులు,208 మంది విదేశీయులు ఉండగా, మరో ముగ్గురు అసోసియేట్ జట్ల ప్లేయర్లు ఉన్నారు. 330 మందిఅన్‌క్యాప్డ్ ఆటగాళ్లుగా 318 మంది భారతీయులు కాగా, 12 మంది విదేశీయులు నమోదు చేసుకున్నారు. ఇక ఈసారి వేలంలోపలు ఫ్రాంచైజీలు తమ జట్లకు కెప్టెన్ల కోసం ఎదురు చూపులు చూస్తున్నాయి. ఈసిరి వేలంలో శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. ఇదే మెగా వేలంలో ఆసక్తికరంగా మారనుంది. ఐపీఎల్‌కు సంబంధం మొత్తం 10 ఫ్రాంచైజీలు ఉండగా, వీటిలో 5 జట్టుకు కెప్టెన్లు ఉండగా, మరో ఐదు జట్లు కెప్టెన్ల కోసం ఎదురు చూస్తున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్లు లేరు. ఇర ఈ సారి మెగా వేలంలో 641 కోట్ల రూపాయలను పణంగా పెట్టనున్నారు. 2022లో జరిగిన మెగా వేలంలో ఆటగాళ్ల కొనుగోలు కోసం ఫ్రాంచైజీలు 551.7 కోట్లు ఖర్చు చేశాయి. 2014లో 262.6 కోట్ల రూపాయలను వెచ్చించి ప్లేయర్లను కొనుగోలు చేయగా, ఇప్పుడది 641 కోట్ల రూపాయలకు చేరనున్నట్లు అంచనా. ఈ మెగా వేలంలో ఒక్కో ఫ్రాంచైజీకి 120 కోట్ల రూపాయల పర్సు విలువతో ఆటగాళ్ల కొనుగోలుకు వీలుంది. ఇందులో రిటైన్ చేసుకున్న ఆటగాళ్లకు చెల్లించే సొమ్ము పోను మిగిలిన డబ్బుతో మరికొందరు ప్లేయర్లను కొనుగోలు చేయనున్నాయి. ప్రధానంగా రిటైన్ చేసుకున్న ప్లేయర్లకు పోను అన్ని ఫ్రాంచైజీల కన్నా పంజాబ్ కింగ్స్ పర్సులో ఎక్కువగా 110.5 కోట్ల రూపాయల మేర సొమ్ము ఉంది. ప్రతీ ఫ్రాంచైజీ తమ జట్టులో గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను కలిగి ఉండొచ్చు. జట్లలో కనీస ఆటగాళ్ల సంఖ్య 18 మంది ఉండగా, మొత్తం 10 జట్లుకు గాను గరిష్టంగా 250 మంది ఉండవచ్చు. ఫ్రాంచైజీలు ఇప్పటికే తమ తమ జట్లలో 46 మంది ప్లేయర్లను రిటైన్ చేసుకున్నాయి. దీంతో ఐపీఎల్ మెగా వేలం సమయంలో గరిష్టంగా మరో 204 మంది స్లాట్‌లను భరీ చేయవచ్చు. ప్రతీ జట్టు గరిష్టంగా 8 మంది విదేశీ ఆటగాళ్లను కలిగి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేలంలో విదేశీ ఆటగాళ్లకు 70 స్లాట్లు ఏర్పాటు చేశారు.


# తాకట్టు రుణం చెల్లింపుల్లోనూ ఇక ఇఎంఐ

న్యూఢిల్లీ, నవంబరు 19: అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక అవసరాలను తీర్చుకోవడం కోసం ఒక్కోసారి బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ రుణాలు చాలా సురక్షితమే అయిన ప్పటికీ ప్రస్తుతానికి వీటిని వాయిదాల్లో చెల్లించే సదుపాయం లేదు. అయితే త్వరలోనే బంగారం రుణాలను ఇఎంఐ పద్ధతిలో చెల్లించే సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ రుణ మంజూరులో అవకతవకలు వెలుగుచూస్తున్న నేపథ్యంలో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం బంగారం తాకట్టు పెట్టుకుని రుణాలు ఇచ్చే సంస్థలు కస్టమర్లకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. అంటే రుణ కాలపరిమితి పూర్తయిన తర్వాత గ్రహీత తీసుకున్న మొత్తం రుణాన్ని ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. లేదా కాలపరిమితికి ముందే రుణగ్రహీత వద్ద నిధులు అందుబాటులో ఉంటే అప్పటికీ అసలు, వడ్డీ మొత్తాన్ని తిరిగి చెల్లించి బంగారం విడిపించుకునే సౌలభ్యం ఉంది. అయితే ఈ రుణాల విషయంలో అవకతవకలు చోటు చేసుకుంటున్నట్లు ఇటీవల ఆర్‌బిఐ గుర్తించింది. బంగారం విలువను కట్టే విషయంలో లోపాలు, వేలం పాదర్శకంగా లేకపోవడం వంటివి వెలుగుచూశాయి. అంతేకాకుండా వడ్డీ కింద కొంత మొత్తం చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగించే విధానాన్ని చాలా మంది అవలంబిస్తున్నట్లు గుర్తించింది. ఈ క్రమంలోనే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు కూడా నెలవారీ వాయిదాల విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆర్‌బిఐ ఇటీవల తమ సర్క్యులర్‌లో వెల్లడించినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు 20 నాటికి దేశంలోని బ్యాంకులు దాదాపు రూ.1.4 లక్షల కోట్ల విలువైన బంగారు రుణాలను మంజూరు చేసినట్లు ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి.



# డీప్‌ఫేక్‌పై ఆర్‌బిఐ అలర్ట్

ముంబై, నవంబరు 19: డీప్ ఫేక్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేరిట డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించడం కలకలం రేపుతోంది. పెట్టుబడి సలహాలు ఇస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆర్బీఐ స్పందించింది. ఇలాంటి విడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ ఓ ప్రకటన విడుదలచేసింది. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతున్నట్లుగా ఉన్న డిప్ ఫేక్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లుకొడుతున్నాయి. ఆర్‌బిఐల కొన్ని పెట్టుబడి పథకాలు తీసుకొస్తోందని, ఫలానా పెట్టుబడి పథకంలో మదుపు చేయాలని సూచిస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఈ వ్యవహారం ఆర్బీఐ దృష్టికి రావడంతో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు సూచించారు. సదరు విడియోలతో ఆర్‌బిఐ ఆ వీడియోలతో ఆర్బీఐ అధికారులకు సంబంధం లేదని, అవన్నీ ఫేక్ అని స్పష్టం చేసింది.



ఆర్బీఐ ఎప్పుడూ పెట్టుబడులకు సంబంధించిన సలహాలు ఇవ్వబోదని చేసింది. గతంలో నేషనల్ స్టాక్ఎక్స్చేంజీ (ఎన్ఎస్ఇ) కూడా ఇదే తరహా అడ్వైజరీని జారీ చేసింది. ఎన్ఎస్ఈ ఎండీ, సీఈఓ ఆశిష్ కుమార్ కొన్ని స్టాక్స్ ఇస్తున్నట్లుగా డిప్‌ఫేక్ వీడియోలు రూపొందించడంపై ఎన్ఎస్ఈ స్పందించారు. ఇలాంటి ఫేక్, ఎఐ జనరేటెడ్ వీడియోల బారిన పడొద్దని ఇన్వెస్టర్లకు సూచించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, నవంబరు 19: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస నష్టాల నుంచి గట్టెక్కాయి. కొనుగోళ్ల ఉత్సాహంతో ఓ దశలో భారీగా రాణించిన సూచీలు, చివర్లో కొంత అమ్మకాల ఒత్తిడి కారణంగా లాభాలు పరిమితం అయ్యాయి. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మళ్లీ తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందన్న సంకేతాలు దీనికి కారణం. ఈ క్రమంలోనే ఇంట్రాడే 23,750 స్థాయిని దాటిన నిఫ్టీ, చివరికి 23,500 పాయింట్ల ఎగువన ముగిసింది. అదేవిధంగా సెన్సెక్స్ ఓ క్రమంలో దాదాపు 1100 పాయింట్లకు పైగా లాభపడి 78,451 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి 239పాయింట్ల లాభంతో 77,578.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 64.70 పాయింట్లు లాభపడి 23,518 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.42గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.90 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు మళ్లీ 2600 స్థాయిని దాటి 2633డాలర్ల వద్ద ఉంది.




# వాణిజ్యం

# సిసిఐ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తాం: మెటా

ముంబై, నవంబరు 19: వాట్సప్ గోప్యతా విధానానికి సంబంధించి ది కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నిర్ణయంతో ఏకీభవించడం లేదని మాతృసంస్థ మెటా మంగళవారం ప్రదర్శన. సీసీఐ విధించిన రూ.213 కోట్ల జరిమానా ఆమోదయోగ్యం కాదని. ఒప్పందం అప్పీలుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ గురించి మెటా స్పందించింది. మేము సీసీఐ నిర్ణయంతో విభేదిస్తున్నాం. అప్పీల్‌కు వెళ్లే ఆలోచనలో ఉన్నాం. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ కారణంగా వ్యక్తిగత గోప్యతకు ఎలాంటిభంగం వాటిల్లలేదు. దీని కారణంగా ఎవరూ వారి ఖాతాలు కోల్పోవడం లేదా డిలీట్ కావడం వంటి సంఘటనలు జరగలేదు అని మెటా ప్రతినిధి తెలిపారు. వాట్సప్ ప్రైవసీ విధానానికి సంబంధించి 2021 ఫిబ్రవరి8న తీసుకొచ్చిన అప్‌డేట్‌లో అనైతిక వ్యాపార విధానాలు అవలంభించినందుకు దాని మాతృసంస్థ మెటాకు సీసీఐ సోమవారం రూ.213 కోట్ల జరిమానా విధించింది. 2016 ఆగస్టు 25 నాటి విధానం ప్రకారం, ఈవిషయంలో తుది నిర్ణయం. అందుకు భిన్నంగా, పోటీ లేకుండా నిర్వహించే ఆచరణకు తీసుకొచ్చి, ఆన్‌లైన్ ప్రకటనల్లో మెటా గుధిపత్యం ప్రదర్శిస్తోందని సీసీఐ ప్రకటించింది. ఇలాంటి పద్ధతులు సరికాదని, తమ వివరాలను మెటాతో పంచుకోవాలా, వద్దా.. నిర్ణయించుకునే హక్కును ఎంపిక చేసుకునేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా సీసీఐ స్పష్టంచేసింది. వాట్సప్‌లో సేకరించిన డేటాను మెటా కంపెనీలతో లేదా మెటా కంపెనీల ఉత్పత్తులతో ప్రకటనల కోసం పంచుకోకుండా చూడాలని ఉంది. ఇక సీసీఐ ఇలాంటి బలమైన వైఖరిని తీసుకోవడం ఇదే మొదటిసారి కాదు. గూగుల్‌లో గూగుల్ పై కూడా ఇలాంటి పెనాల్టీనే విధించింది. గూగుల్ తన ప్లేస్టోర్ ద్వారా పోటీ వ్యతిరేక శిక్షణను అవలంబిస్తోందని, మార్కెట్ గుత్తాధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందంటూ జరిమానా విధించిన విషయం తెలిసిందే.

# రూ.2.94 లక్షల కోట్ల అదానీ పెట్టుబడులు

ముంబై, నవంబరు 19: పునరుత్పాదక ఇంధన వనరులపై అదానీ గ్రూప్ భారీ పెట్టుబడులు పెట్టనుంది. వివిధ ప్రాంతాల్లో భారీ సామర్థ్యంతో సోలార్, పవన, హైబ్రిడ్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై వచ్చే ఐదేళ్లలో 35 బిలియన్ డాలర్లు (రూ.2.94 లక్షల కోట్లు) ఇన్వెస్ట్ చేయనున్నట్టు అదానీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాగర్ అదానీ ప్రకటించారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువపాత్ర అనే అంశంపై జరిగిన సీఈవో ప్యానెల్ చర్చలో భాగంగా సాగర్ అదానీ ఈ వివరాలను ఏర్పాటు చేసింది. గుజరాత్‌లోని ఖాబ్దాలో 30,000 మెగావాట్ 5సామర్థ్యాలతో పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాలను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తుండడం. ఇంధన స్థిరత్వం, ఇంధన పరివర్తనం విషయం అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ పెట్టుబడుల్లో ఇది ఒకటి అవుతుందని సాగర్ అదానీ సూచిస్తుంది. మన దగ్గర 500 గిగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంది. తలసరి వినియోగంలో ప్రపంచ వ్యాప్తంగా చూస్తే మనం ఒకవంతు పరిమాణంలోనే ఉన్నాం. వచ్చే 78ఏళ్లలో ప్రపంచ సగటు తలసరి విద్యుత్ వినియోగానికి మరో 1,000వాట్ల సామర్థ్యం అవసరం. చైనా స్థాయికి చేరుకోవాలంటే మరో 1,500 మెగావాట్ల సామర్థ్యం అవసరం.సమాన స్థాయికి చేరుకోవాలంటే మరో 2,500-3,000 మెగావాట్ల సామర్థం అవసరం అవుతుంది అని వివరించారు.




న్యూఢిల్లీ, నవంబరు 19: భారతీయ ఎలక్ట్రిక్ టూ వీలర్ తయారీ సంస్థ ప్యూర్ అనీ (ప్యూర్ ఇ) క్లాడియన్ ఇన్సిస్‌మెంట్ ఎల్‌వెలేసి అనుబంధ సంస్థ కార్వా ఎలక్ట్రిక్ వెహికల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎల్‌వెలిసితో చేతులు కలిపింది ఈ సహ

# ఆఫ్రికా దేశాలకు ఇండియన్ బైకులు

కారంతో కంపెనీ పరిధిని విస్తరిస్తూ మింటల్ అరికన్ ప్రాంతాలకు చెరువవుతుంది. ప్యూర్ కానీ, ఆర్వా ఎలక్ట్రిక్ వెహికల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎల్వలేసి సహకారంతో ద్విచక్ర వాహనాల ఏడిపీడీ, విజయాలను చెప్పడానికి ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగానే కంపెనీ మొదటి ల్యాబ్‌లో 50,000 యూనిట్ల వాహనాలను వేగవంతం చేస్తుంది. 12 తరువాత నుంచి సంవత్సరానికి 60,000 యూనిట్లను ఎగుమతి చేయడం జరిగింది. ప్యూర్ ఈవీ పౌండర్ అండ్ సిటింగ్ డైరెక్టర్ నిశాంత్ డెంగర్ భాగస్వామ్యం కేవలం అమ్మకాలను మాత్రమే కాకుండా, ఎలక్ట్రిక్ మోలార్డ్ సైకిళ్లకు డిమాండ్ ఉన్న ప్రాంతాలకు చేరువవ్వడం కూడా. ప్యూర్ ఈవీ ఎగుమతి చేయుచున్న ఎలక్ట్రార్ బైకులలో, శాస్ట్ ఎక్స్ ఉంటాయి. వీటి ప్రారంభ ధరలు వరుసగా రూ.1,19,999 (ఎక్స్ పోరూమ్), రూ.1,49,999 (ఎక్స్ పోరూమ్), ఏస్ట్ ఎలక్ట్రిక్ బైక్ ఒక ఫుల్‌ఛార్జీతో 151. కిమీ రేంజ్ అందిస్తే లాట్రిస్ట్ ఎక్స్ 171కిమీ రెంజ్ లభిస్తుంది. డిజైన్, ఫీచర్స్‌పరంగా ఈ రెండు బైకులు ఉత్తమంగా ఉంటాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.